



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 207 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు గురువారం 3 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 207 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE THU 3 APRIL 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur

# నేను ఏది నమ్ముతానో అదే పాటిస్తాను

**తాడేపల్లిలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో జగన్ సమావేశం**

**విలువలు, విశ్వసనీయతను నమ్మే వ్యక్తిని నేను అంటూ జగన్ ప్రసంగం**

**పార్టీ కూడా అలాగే ఉండాలని ప్రతిక్షణం ఆశిస్తున్నానని వెల్లడి**

పెన్ పవర్ డెస్క్:వైసీపీ అధినేత జగన్ తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో సమావేశమయ్యారు. కూటమి ప్రభుత్వ ఆగడాలను ధైర్యంగా ఎదుర్కొన్నారంటూ వారిని ఆయన అభినందించారు. "మిమ్మల్ని చూస్తుంటే చాలా గర్వంగా ఉంది. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలని నమ్మే వ్యక్తిని. నేను అలాగే ఉంటాను, పార్టీకూడా అలాగే ఉండాలని ప్రతిక్షణం ఆశిస్తున్నాను. నేను ఏది నమ్ముతానో అదే పాటిస్తాను" అని స్పష్టం చేశారు. "ఉప ఎన్నికల్లో మీరు చూసిన తెగువకు, ధైర్యానికి హ్యాట్సాఫ్. మొత్తం 50 చోట్ల ఎన్నికలు జరిగితే, 39 స్థానాలు వైఎస్సార్‌సీపీ గెలిచింది. కార్యక ర్తలు తెగింపు చూపారు. తెలుగుదేశం పార్టీకి ఈ స్థానా ల్లో ఎక్కడా గెలిచే నంబర్లు లేవు. వారికి సంఖ్యా బలం లేనే లేదు. కానీ... భయాందోళనల మధ్య ఈ ప్రభు త్వం ఎన్నికలు నిర్వహించాలనుకుంది. పోలీసుల తో భయపెట్టి, బెదిరించారు. ఇన్ని సంవత్సరాలు ముఖ్య మంత్రిగా ఉన్నానని చెప్పుకుంటున్న చంద్రబాబుకి బుద్ధిలేదు. వాస్తవంగా ఈ ఎన్నికలను టీడీపీ వదిలే యాలి. కానీ అధికార అహంకారంతో ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలని చూశారు. నిజంగా ఇది ధర్మమే నా? న్యాయమేనా?" అని ప్రశ్నించారు. తిరుపతి మున్సిపల్ ఉప ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని, విశాఖపట్నంలో అవిశ్వాస తీర్మానం ద్వారా అక్రమాలకు పాల్పడుతున్నారని జగన్ ఆరోపించారు. రామగిరిలో



10కి తొమ్మిది ఎంపీటీసీ స్థానాలు వైసీపీ గెలుచుకున్నా ఎన్నికలు జరగకుండా అడ్డుకుంటున్నారని, పోలీసులే ఎంపీటీసీలను కిడ్నాప్ చేస్తున్నారని ఆయన అన్నారు. బీసీ నాయకుడు లింగమయ్యను చంపేశారని ఆరోపించారు. ప్రతి నియోజకవర్గంలో

వివరాలు 2లో..

## అనుచిత పోస్టింగ్‌లపై కేసులు నమోదు చేయడం లేదు




పెన్ పవర్ డెస్క్: సోషల్ మీడియాలో అనుచిత పోస్టింగ్‌లపై పోలీసులు కేసులు నమోదు చేయడం లేదని వైయస్ఆర్‌సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు కోర్టును ఆశ్రయించారు. సోషల్ మీడియాలో వైయస్ జగన్, తన కుటుంబ సభ్యులపై ఐ టీడీపీ అసభ్యంగా పోస్టులు పెట్టిందని ఆయన వేసిన రిట్ పిటిషన్‌పై

వివరాలు 2లో..

## ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన నాగబాబు...

**సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు**



- ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా నాగబాబు ఏకగ్రీవం
- నాగబాబుతో ప్రమాణ స్వీకారం చేయించిన మండలి చైర్మన్ మోషేన్ రాజు
- సతీసమేతంగా చంద్రబాబును కలిసిన నాగబాబు

వివరాలు 2లో..

## ప్రజల్ని ఏప్రిల్ ఫూల్ చేసిన చంద్రబాబు




- ప్రతినెలా పెన్షన్ల పంపిణీ పేరుతో ఆర్భాటపు ప్రచారం
- పదినెలల్లో 3 లక్షల పెన్షన్లు కట్ చేశారు
- కూటమి పాలనపై మాజీ మంత్రి ఆర్కే రోజా ఫైర్
- అన్ని వర్గాలను నమ్మించి దారుణంగా మోసం చేస్తున్న చంద్రబాబు
- హామీల అమలు చేతకానప్పుడు సీఎం పదవి నుంచి దిగిపోవాలి
- చంద్రబాబు పాలనపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత
- డైవర్ట్ చేసేందుకే వైయస్ఆర్‌సీపీ నాయకుల మీద అక్రమ కేసులు
- మాజీ మంత్రి ఆర్కే రోజా ఆగ్రహం

పెన్ పవర్ డెస్క్: నమ్మించి మోసం చేయడంలో ఆరితేరిన చంద్రబాబు రాష్ట్ర ప్రజలను ఏప్రిల్ ఫూల్ చేశారని మాజీ మంత్రి ఆర్కే రోజా మండిపడ్డారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో

వివరాలు 2లో..

## లోక్‌సభలో వక్ఫ్ బిల్లుపై వాడీవేడిగా చర్చ...

**విపక్షాలకు దీటుగా బదులిచ్చిన అమిత్ షా**



- లోక్ సభలో వక్ఫ్ సవరణ బిల్లు ప్రవేశపెట్టిన కేంద్రం
- చర్చకు అనుమతి ఇచ్చిన స్పీకర్ ఓం బిర్లా
- విపక్షాల అభ్యంతరాలు

వివరాలు 2లో..

పెన్ పవర్ డెస్క్: వక్ఫ్ చట్ట సవరణ బిల్లు-2025ను కేంద్ర ప్రభుత్వం లోక్ సభలో ప్రవేశపెట్టింది. ఈ కీలక బిల్లుపై లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా సభలో చర్చకు అనుమతించారు. విపక్ష సభ్యుల అభ్యంతరాలు... కేంద్ర హోంమంత్రి అమిత్ షా దీటైన సమాధానాలు...

## లోక్‌సభ ముందుకు వక్ఫ్ బిల్లు...

**విపక్షాలపై కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు కీలక వ్యాఖ్యలు**



- వక్ఫ్ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టిన మంత్రి కిరణ్ రిజిజు
- బిల్లులో లేని అంశాలను లేవనెత్తి ప్రజలను విపక్షాలు తప్పుదోవ పట్టించాయన్న మంత్రి
- మైనారిటీల్లో అనవసర భయాలను సృష్టిస్తున్నారని మండిపాటు

పెన్ పవర్ డెస్క్:వివాదస్పద వక్ఫ్ (సవరణ) బిల్లు ఎట్టకేలకు లోక్‌సభ ముందుకు వచ్చిం ది. విపక్షాల నిరసనల నడుమ బుధవారం మధ్యాహ్నం కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం

వివరాలు 2లో..

## మధురవాడలో ప్రేమోన్మాది ఘాతుకం... హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి

- విశాఖ స్వయంకృషి నగర్ లో ఓ తల్లీకూతురుపై ప్రేమోన్మాది నవీన్ దాడి
- తల్లి లక్ష్మి మృతి... కుమార్తె దీపిక పరిస్థితి విషమం
- దీపికను ప్రేమ పేరుతో వేధిస్తున్న నవీన్

వివరాలు 2లో..



## తప్పుడు ప్రచారాలు చేస్తే సహించను...

# రెడ్ బుక్ లోకి ఎక్కిస్తా

- సీబీఎన్ పీ4 విధానానికి రిలయన్స్ సీబీజీ ప్లాంట్లతో నాంది అన్న మంత్రి
- అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ సింగిల్ టార్గెట్‌గా వెల్లడి
- కనిగిరి ప్రాంతంలోనే 50 సీబీజీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తామన్న లోకేశ్
- త్వరలోనే కనిగిరి ట్రిపుల్ ఐటీకి శంకుస్థాపన చేస్తామని వ్యాఖ్య
- రిలయన్స్ సీబీజీ ప్లాంట్లతో 2.5 లక్షల మందికి ఉద్యోగావకాశాలన్న మంత్రి

వివరాలు 2లో..



## శ్రీవారిని దర్శించుకున్న ముఖేశ్ అంబానీ తనయుడు ఆకాశ్

- వీఐపీ విరామ సమయంలో స్వామి వారిని దర్శించుకున్న ఆకాశ్ అంబానీ
- దర్శనం అనంతరం వేదాశీర్వచనం అందించిన అర్చకులు
- గోపూజ చేసి గోమాతకు దాణా అందించిన ఆకాశ్ అంబానీ



పెన్ పవర్ డెస్క్:కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ పెద్ద కుమారుడు ఆకాశ్ అంబానీ దర్శించుకున్నారు. ఈరోజు ఉదయం వీఐపీ విరామ సమయంలో ఆయన స్వామి వారిని దర్శించుకున్నారు

వివరాలు 2లో..

## సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన ప్రారంభమైన టీటీడీ సమావేశం

- చంద్రబాబుతో సమావేశమైన టీటీడీ పెద్దలు బీఆర్ నాయుడు, శ్యామలరావు, వెంకన్న చౌదరి
- టీటీడీకి పలు సూచనలు చేయనున్న చంద్రబాబు
- వివిధ అంశాలను చంద్రబాబు దృష్టికి తీసుకెళతామన్న బీఆర్ నాయుడు

పెన్ పవర్ డెస్క్:సచివాలయంలో సీఎం చంద్రబాబు గారి అధ్యక్షతన టీటీడీ సమావేశం ప్రారం భమైంది. ఈ సమావేశానికి టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈఓ శ్యామలరావు, జేఈవో వెంకన్న చౌదరి తదితర అధికారులు హాజరయ్యారు. వేసవి దృష్ట్యా తిరుమలలో

వివరాలు 2లో..



## కొన్ని పార్టీల నాయకత్వం ఐదుగురి చేతుల్లోనే ఉంటుంది

- వక్ఫ్ సవరణ బిల్లుపై సభలో చర్చ సందర్భంగా అమిత్ షా వర్సెస్ అఖిలేశ్ యాదవ్
- ప్రపంచంలోని అతిపెద్ద పార్టీ అధ్యక్షుడిని ఎన్నుకోలేకపోతోందని అఖిలేశ్ ఎద్దేవా
- కుటుంబ పార్టీల నుంచి ఎన్నుకోవడం సులభమే అన్న అమిత్ షా
- 13 కోట్ల మంది సభ్యుల నుంచి అధ్యక్షుడి ఎన్నికకు సమయం పడుతుందని వ్యాఖ్య




పెన్ పవర్ డెస్క్:కొన్ని పార్టీల నాయకత్వం కేవలం ఐదుగురి చేతుల్లోనే ఉంటుందని, వారి నుండే అధ్యక్షుడు వస్తారని, కానీ బీజేపీలో ఒక ప్రక్రియ ఉంటుందని, 12 నుంచి 13 కోట్ల పార్టీ సభ్యుల నుంచి ఒకరిని ఎంపిక చేసుకోవాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అన్నారు.

వివరాలు 2లో..

## క్షీణించిన లాలూ ప్రసాద్ యాదవ్ ఆరోగ్యం

- హై బ్లడ్ షుగర్ తో బాధపడుతున్న లాలూ
- ఉదయం ఆరోగ్యం విషమించినట్టు వార్తలు
- పాట్నాలోనే ఓ ఆసుపత్రిలో చేరిన వైనం

పెన్ పవర్ డెస్క్:ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ ఆరోగ్య పరిస్థితి ఈ ఉదయం క్షీణించడంతో వైద్య పరీక్షలు, చికిత్స కోసం హుటాహుటిన ఢిల్లీకి తరలించాలని భావించారు. అయితే ఆయన ఆరోగ్య పరిస్థితి మరింత దిగజారడంతో ఆయనను పాట్నాలోని పరాస్ ఆసుపత్రిలో చేరారు. లాలూ ప్రసాద్ యాదవ్ గత కొంతకాలంగా హై బ్లడ్ షుగర్ తో బాధపడుతున్నారు. పాట్నాలో సాధారణ వైద్య పరీక్షలు, చికిత్స చేయించారు. అయినప్పటికీ లాలూ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడలేదు. ఇవాళ ఆయన చేతికి బ్యాండేజీ ఉండటం కనిపించింది. 2022లో ఆయన సింగపూర్‌లో కిడ్నీ మార్పిడి చేయించుకున్నారు.

వివరాలు 2లో..



# తప్పుడు ప్రచారాలు చేస్తే సహించను... రెడ్ బుక్ లోకి ఎక్కిస్తా

**పెన్ పవర్ డెస్క్:**సీఎం చంద్రబాబునాయుడు చెప్పిన పీ4 విధానానికి రిలయన్స్ సీబీజీ ప్లాంట్స్ నాంది కాబోతున్నాయని, పేదరికం లేకుండా చేయడంలో ఇదొక ముఖ్యమైన అడుగు కాబోతోందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పిసిపల్లి మండలం దివాకరపురంలో రిలయన్స్ సంస్థ ఆధ్వర్యాన ఏర్పాటు చేయనున్న కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంటుకు మంత్రి లోకేశ్ బుధవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ ప్రసంగించారు.

**నైపర్ గడ్డితో గ్యాస్**

ఎటువంటి నీటివసతి లేని మెట్టప్రాంతంలోని రైతులకు ఈ ప్లాంట్స్ ద్వారా పెద్ద ఎత్తున మేలు జరుగుతుంది. నైపర్ గడ్డితో గ్యాస్ తయారు చెయ్యబోతున్నారు. ప్రభుత్వ భూములకు 15 వేలు, రైతుల భూములకు రూ. 31 వేలు కౌలు కూడా ఇవ్వబోతున్నారు. రైతులే గడ్డి పెంచి ఇస్తే టన్నుకు నిర్ణీత ధర చెల్లిస్తారు. రిలయన్స్ సంస్థ ఏర్పాటు చేసే సీబీజీ ప్లాంట్లన్నీ పూర్తిస్థాయిలో పనిచేస్తే ఏటా 110 లక్షల మెట్రిక్ టన్నుల ఆర్గానిక్ ఎరువు కూడా తయారు అవుతుంది. ఈ ప్లాంట్ల ద్వారా గ్రామీణ యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు రాబోతున్నాయి. నేను ప్రకాశం జిల్లా వచ్చిన ప్రతీ సారి మీరు చూపించే ప్రేమ, ఆప్యాయత నేను మర్చిపోలేను. ప్రకాశం జిల్లాలో పేదరికం లేకుండా చెయ్యడమే మా లక్ష్యం. రానున్న అయిదేళ్లలో ఆ లక్ష్యాన్ని సాధించి తీరుతాం.

**సీబీజీ హబ్ గా మారనున్న కనిగిరి**

ఏపీలో కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్స్ పెట్టడానికి రిలయన్స్ ముందుకు వచ్చింది. ఈ రంగంలో 65 వేల కోట్ల పెట్టుబడి పెట్టబోతోంది. దీని ద్వారా 500 ప్లాంట్లు పెట్టడానికి రిలయన్స్ ముందుకు వచ్చింది. తద్వారా 2.5 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు రాబోతున్నాయి. ప్రకాశం, అనంతపురం, చిత్తూరు, కడపలో 5 లక్షల ఎకరాల బీడు భూమిని వినియోగంలోకి తీసుకురాబోతున్నాం. నేను యువగళం ప్రకాశం జిల్లాకు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నాను. రిలయన్స్ మొదటి సీబీజీ ప్లాంట్ ను కనిగిరిలో ప్రారంభించాను. ప్రకాశం జిల్లాలో ఐదు వేల ఎకరాలు బీడు భూములు ఇచ్చాం. కనిగిరిలో 497 ఎకరాలు కేటాయించాం. కనిగిరి ప్లాంట్ రిలయన్స్ సీబీజీ ప్లాంట్ హబ్ గా మారబోతుంది. ఇక్కడే ఐదు ప్లాంట్స్ రాబోతున్నాయి.

**ప్రకాశం జిల్లా నా గుండెల్లో ఉంటుంది**

ఉమ్మడి ప్రకాశం జిల్లా అంటే నాకు మొదట గుర్తొచ్చేది పౌరుషం, ప్రేమ. ఇక్కడి ప్రజలకు పౌరుషం ఎక్కువే, ప్రేమ ఎక్కువే. ప్రకాశం జిల్లా ప్రజలకు టీడీపీ అన్నా, చంద్రబాబు అన్నా ఎనలేని ప్రేమ. 2019లో ఎదురుగాలి ఉన్నా టీడీపీని నాలుగు సీట్లలో గెలిపించారు. 2024 లో 10 సీట్లలో టీడీపీ అభ్యర్థులకు ఘన విజయాన్ని చేకూర్చారు. యువగళం పాదయాత్ర చేసినప్పుడు ఇక్కడ ప్రజల కష్టాలు చూశాను. ప్రకాశం జిల్లాలో యువగళం ఒక ప్రభంజనంగా మారింది. నేను ఆ రోజే చెప్పా, మీరు చూపించిన ప్రేమకు రెండింతలు తిరిగి ఇస్తానని. ప్రకాశం జిల్లా నా గుండెల్లో ఉంటుంది అని. 2014లో రాష్ట్ర విభజన జరిగింది. కట్టు బట్టలతో మనం ప్రయాణం ప్రారంభించాం. అందరి ఆమోదంతో అమరావతిని రాజధానిగా ప్రకటించాం. ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ ఎజెండాగా పనిచేశాం. అనంతపురంను ఆటోమొబైల్ హబ్ చేశాం. చిత్తూరు, కడపలో ఎలక్ట్రానిక్స్ తయారీ కంపెనీలు తీసుకొచ్చాం. కర్నూలుకు రెన్యూవబుల్ ఎనర్జీ కంపెనీలు తీసుకొచ్చాం. ప్రకాశం జిల్లాకు అతి పెద్ద పేపర్ మిల్ తీసుకొస్తే ఆ కంపెనీని గత ప్రభుత్వం రానివ్వలేదు. ఉభయగోదావరి జిల్లాలను ఆక్వా రంగంలో నంబర్-1 గా నిలబెట్టాం. ఉత్తరాంధ్రను ఐటీ, ఫార్మా హబ్ గా తయారు చేశాం.

**గత అయిదేళ్ల పాలనంతా విధ్వంసమే!**

2019 నుంచి 2024 వరకూ ఎం జరిగిందో మీరంతా చూశారు. రాష్ట్రంలో విధ్వంస పాలన నడిచింది. కొత్త కంపెనీలు తీసుకురాకపోగా ఉన్న కంపెనీలను తరిమేశారు. లులూ, అమర్ రాజా, హెచ్ఎస్బీసీ, జాకీ లాంటి అనేక కంపెనీలను బెదిరించి బయటకు పంపేశారు. నేను ఆ రోజే ఛాలెంజ్ చేశా... మీరు తెచ్చిన ఒక్క కంపెనీ పేరు చెప్పండి అని. ఇప్పటి వరకూ ఆ సైడ్ నుంచి సౌండ్ లేదు. దేశంలో ఏ పార్టీ చేయని సాహసం మేం చేశాం. ఎన్నికల ముందు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం అని చెప్పిన దమ్మున్న పార్టీ టీడీపీ. ఆ హామీ ఇచ్చే నేను అనేక మందితో మాట్లాడాను. అందరూ నీ ధైర్యం ఏంటి అని అడిగారు.

నా ధైర్యం ఒక్కటే... నా బ్రాండ్ ఒక్కటే దటీజ్ సీబీఎన్ అని చెప్పా. 2024లో సైకో పాలనకు బైబై చెప్పి రాష్ట్ర ప్రజలు ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నారు. గెలిచిన మొదటి రోజు నుంచే ఉద్యోగాల వేట మొదలుపెట్టాం. యువగళం పాదయాత్ర నాలో మార్పు తెచ్చింది. జీడీ నెల్లూరు నియోజకవర్గంలో పాదయాత్ర సమయంలో ఒక కుగ్రామంలో ఒక తల్లి రోడ్డుపై బోండాలు వేస్తోంది. ఆకలివేస్తోంది, బోండాలు పెట్టమని అడిగా. ఆమెను ఏం కావాలని అడిగాను. మద్యానికి బానిసై నా భర్త చనిపోయాడు, 30ఏళ్లుగా టిఫిన్ కొట్టుపెట్టుకుని జీవనం సాగిస్తున్నా. ఇద్దరు బిడ్డలను చదివిస్తున్నా, వారికి ఉద్యోగాలు కావాలని కోరింది. మరుసటిరోజే సీఎం చంద్రబాబుకు ఫోన్ చేసి మ్యానిఫెస్టోలో మొదటిహామీగా 20 లక్షల ఉద్యోగాలు పెట్టాలని కోరాను.




## మోడీ రిటైర్మెంట్ చర్చ-రచ్చ

ప్రధాని మోడీ ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయ సందర్శన దేశ రాజకీయాల్లో చర్చనీయాశంగా మారింది. బీజేపీ రాజ్యాంగం ప్రకారం 2025 సెప్టెంబర్లో మోడీ ప్రధాని పదవి నుంచి దిగిపోవచ్చని.. ఈ విషయం చెప్పేందుకు ఆయన ఆర్ఎస్ఎస్ పెద్దలను కలిశారని శివసేన ఎంపీ సంజయ్ రౌత్ చేసిన వ్యాఖ్యలు పొలిటికల్ సర్కిల్స్?లో కొత్త చర్చకు తెరలేపాయి. అంతేకాకుండా ఆర్ఎస్ఎస్ మోడీ వారసుడిని ఎంపిక చేసే పనిలో నిమగ్నమైందన్న రౌత్ కామెంట్స్? బీజేపీ వర్గా?ల్లోనూ హాట్ టాపిక్?గా మారాయి. నిజంగానే మోడీ ప్రత్యమ్నాయానికి ఆర్ఎస్ఎస్ కసరత్తు మొదలుపెట్టింది..? అదే నిజం అయితే ఎవరికీ అవకాశం దక్కుతుంది..? అన్న చర్చలు ఊపందుకున్నాయి. ప్రధాని నరేంద్ర మోడీ రిటైర్ అవుతున్నారని ఉద్ధవ్ బాల్ థాకరే నేతృత్వంలోని శివసేన పార్టీ నేత సంజయ్ రౌత్ అన్నారు. “మోదీ సెప్టెంబర్ నెలలో రిటైర్ అవుతున్నారు. అందుకే ఆయన ఈ 10-11 ఏళ్లలో ఎన్నడూ లేనిది కొత్తగా ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లారు. అక్కడే తన రిటైర్మెంట్ ప్లానింగ్ కోసం అప్లికేషన్ పెట్టుకున్నారు. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌ను కలిసి టాటా బైబై చెప్పడానికే మోదీ అక్కడికి వెళ్లారు” అని సంజయ్ అభిప్రాయపడ్డారు. అంతేకాదు... దేశ నాయకత్వంలో, బీజేపి నాయకత్వంలోనూ ఆర్ఎస్ఎస్ కూడా మార్పును కోరుకుంటోంది అని మరో బాంబు పేల్చారు ప్రధానిగా మోదీ సమయం అయిపోయిందని సంజయ్ రౌత్ అన్నారు. ఆర్ఎస్ఎస్ కూడా కేంద్రంలో, బీజేపిలో నాయకత్వ మార్పును కోరుకోవడమే అందుకు కారణంగా ఆయన చెప్పారు. మోదీ ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం పర్యటన గురించి సోమవారం ముంబైలో మీడియాతో మాట్లాడుతూ సంజయ్ రౌత్ ఈ వ్యాఖ్యలు చేశారు. అప్పుడు వాజ్‌పేయ్... ఇప్పుడు మోదీ ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం నాగపూర్ పర్యటనకు వచ్చారు. ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకులు కేశవ్ బలిరాం హెగ్డేవార్ జ్ఞాపకార్థం నిర్మించిన హెగ్డేవార్ స్మృతి మందిర్‌కు వెళ్లి ఆయన విగ్రహానికి నివాళి అర్పించారు. అనంతరం ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లి ఆ సంస్థ అధినేత మోహన్ భగవత్‌ను కలిసి కాసేపు ముచ్చటించారు. ఇలా ప్రధాని స్థాయిలో ఉన్న వారు ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం సందర్శించడం ఇది రెండోసారి. 2000 సంవత్సరంలో అప్పటి ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి కూడా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తరువాత ఇక్కడికి వచ్చారు. ఇప్పుడు మోదీ కూడా రావడాన్ని ఆయన రిటైర్మెంట్ ప్లాన్స్‌కు ముడిపెడుతూ సంజయ్ రౌత్ ఈ వ్యాఖ్యలు చేశారు. సంజయ్ రౌత్ చేసిన ఈ వ్యాఖ్యలపై ప్రధాని మోదీతో పాటు బీజేపి అధినాయకత్వం ఎలా స్పందిస్తుందనేదే ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది. ఆర్ఎస్ఎస్, బీజేపి స్నేహం ఆర్ఎస్ఎస్ బీజేపీకి అనుబంధ సంస్థగా పనిచేస్తోన్న సంగతి తెలిసిందే. బీజేపిలో పెద్ద పెద్ద నాయకులుగా ఎదిగిన వారిలో చాలామంది నాయకులు ఒకప్పుడు ఆర్ఎస్ఎస్‌లో చేరి అక్కడ అంచెలంచెలుగా ఎదిగిన వారే. ముఖ్యంగా మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపి గెలుపులో ఆర్ఎస్ఎస్ పాత్ర ఎంతో కీలక పాత్ర పోషించిందని బీజేపి నాయకులే అంగీకరించారు. అంతేకాదు... బీజేపి నాయకత్వంపై ఆర్ఎస్ఎస్ ప్రభావం ఉంటుంది అనే విమర్శలు కూడా ఉన్నాయి. తాజాగా సంజయ్ రౌత్ వ్యాఖ్యలు కూడా అందులోంచి వచ్చినవే అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.మోడీ తర్వాత ప్రధాని రేసులో యూపీ సీఎం యోగి ఆదిత్య నాథ్ ముందు వరుసలో ఉన్నట్లు కమలం పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఈ క్రమంలో ప్రధాని పదవి.. తన రాజకీయ భవిస్యత్?పై సీఎం యోగి ఆదిత్య నాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టేందుకు పార్టీ హై కమాండ్ నుంచి అనుకూల సంకేతాలు ఉన్నాయా అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. రాజకీయాలు నాకు పూర్తి కాల ఉద్యోగం కాదని.. నేను ఒక యోగినని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. “ప్రస్తుతం నేను ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిని. పార్టీ హైకమాండ్ నన్ను ఉత్తరప్రదేశ్ ప్రజల కోసం ఇక్కడ ఉంచింది. రాజకీయాలు నాకు పూర్తి ఉద్యోగం కాదు. ప్రస్తుతం నేను ఇక్కడ పనిచేస్తున్నా. దీనికి కూడా ఒక కాలపరిమితి ఉంటుంది. కానీ వాస్తవానికి నేను ఒక యోగిని” అని పేర్కొన్నారు. అలాగే బీజేపీ హై కమాండ్?తో తనకు విభేదాలు ఉన్నట్లు జరుగుతోన్న ప్రచారంపైన యోగి క్లారిటీ ఇచ్చారు. బీజేపీ పెద్దలతో తనకు ఎలాంటి విభేదాలు లేవని.. అదంతా ఫేక్ ప్రచారమని కొట్టిపారేశారు. పార్టీ అధిష్టానమే నాకు సీఎం పదవి ఇచ్చింది. అలాంటప్పుడు కేంద్ర నాయకులతో నాకు విభేదాలు ఉంటే నేను ఇక్కడ సీఎం పదవిలో ఎలా ఉంటానని ప్రశ్నించారు. ప్రధాని మోడీ పీఎం హోదాలో తొలిసారి 2025, మార్చి 30న మహారాష్ట్ర నాగ్?పూర్?లోని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు కేశవ్ బలిరామ్ హెడ్గేవార్‌కు ఆయన నివాళు లర్పించారు. ఆర్ఎస్ఎస్ భారతదేశ సాంస్కృతిక, సైద్ధాంతిక వారసత్వాన్ని సూచించే మహా వృక్షమని అభివర్ణించారు. అలాగే.. నాగ్?పూర్?లో దివంగత ఖీూ చీఫ్ మాధవరావు సదాశివరావు గోల్వాల్కర్ అలియాస్ గురూజీ జ్ఞాపకార్థం స్థాపించిన మాధవ్ నేత్రాలయ ప్రీమియం సెంటర్?కు ప్రధాని మోడీ శంకుస్థాపన చేశారు.

## ప్రజల్ని ఏప్రిల్ ఫూల్ చేసిన చంద్రబాబు

- మొదటి పేజీ తరువాయి

ఏ ముఖ్యమంత్రయినా ఒక పథకాన్ని ఒక్కసారే ప్రారంభిస్తారు, కానీ మన రాష్ట్రంలో చంద్రబాబు ప్రతినెలా పెన్షన్ల ప్రారంభం అంటూ ప్రచార యావతో వెంపర్లాడుతున్నారని ధ్వజమెత్తారు. నిజంగా పండుటాకుల పట్ల అంత ప్రేమ ఉంటే, కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ పదినెలల్లోనే దుర్మార్గంగా మూడు లక్షల పెన్షన్లను ఎందుకు తొలగించారో చంద్రబాబు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

## సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన ప్రారంభమైన టీటీడీ సమావేశం

- మొదటి పేజీ తరువాయి

తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చంద్రబాబు పలు సూచనలు చేయనున్నారు. తిరుమలలో పెండింగ్ అంశాలపై చర్చించనున్నారు. సీఎం చంద్రబాబు టీటీడీ పూర్తిస్థాయి ప్రక్షాళన, అభివృద్ధి తో పాటు.... తిరుమల పవిత్రత పెంపుదలపై సమీక్ష నిర్వహించనున్నారు. ఈ మేరకు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు.

ఏఐ టెక్నాలజీ తో శ్రీవారి దర్శనం, వసతి తదితర సదుపాయాల కల్పన, అన్యమత ఉద్యోగులను ప్రభుత్వశాఖలకు బదిలీ చేయడం... దేశ, విదేశాల్లో శ్రీవారి ఆలయాలు నిర్మాణం... గత ప్రభుత్వ హయాంలో ఇష్టానుసారం జరిగిన నిధులు కేటాయింపులు... ఏళ్ల తరబడి పాతుకుపోయిన అధికారులు బదిలీలు తదితర కీలక అంశాలను తాము ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళతామని బీఆర్ నాయుడు వివరించారు.

## మధురవాడలో ప్రేమోన్మాది ఘాతుకం... హోంమంత్రి అనిత దిగ్భ్రాంతి

**పెన్ పవర్ డెస్క్:**విశాఖపట్నం మధురవాడలో ఈ మధ్యాహ్నం ప్రేమోన్మాది ఘాతుకానికి పాల్పడ్డాడు. ఇక్కడి స్వయంకృషి నగర్ లో ప్రేమోన్మాది ఓ తల్లీకూతురుపై కత్తి దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో ఒక మహిళ మృతి చెందగా, ఆమె కుమార్తె తీవ్రంగా గాయపడింది. మధురవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ సంఘటన స్థానికంగా కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, నవీన్ అనే యువకుడు డిగ్రీ చదువుతున్న దీపిక అనే యువతి ఇంటికి వెళ్లి ఆమెపై కత్తితో దాడి చేశాడు. అడ్డుకోబోయిన దీపిక తల్లి లక్ష్మి (43)ని కూడా నవీన్ కత్తితో పొడవడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. తీవ్రంగా గాయపడిన దీపికను స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆమె పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు నవీన్ కోసం గాలిస్తున్నారు. ప్రేమ పేరుతో నవీన్ గత కొంతకాలంగా దీపికను వేధిస్తున్నాడని సమాచారం. దాడి జరిగిన వెంటనే నవీన్ పరారయ్యాడు. పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు.

మధురవాడలో జరిగిన ఈ ప్రేమోన్మాది దాడి ఘటనపై హోంమంత్రి అనిత తీవ్రంగా స్పందించారు. విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చితో ఫోన్లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. యువతి తల్లి మృతిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితురాలు దీపికకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ప్రేమోన్మాదిని త్వరగా పట్టుకుని కఠినంగా శిక్షించాలని ఆదేశించారు.

## ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన నాగబాబు...

**పెన్ పవర్ డెస్క్:**ఇటీవల ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబు ఏకగ్రీవంగా ఎన్నికైన సంగతి తెలిసిందే. ఇవాళ నాగబాబు ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేశారు. ఏపీ శాసనమండలి చైర్మన్ మోషేన్ రాజు... నాగబాబుతో ప్రమాణ స్వీకారం చేయించారు. మండలి చైర్మన్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు, జనసేన నేతలు హాజరయ్యారు. శాసనం ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం, విధేయత చూపుతానని... భారతదేశ సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను కాపాడతానని... అంటూ నాగబాబు ప్రమాణం చేశారు.

అనంతరం నాగబాబు సతీసమేతంగా ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. నాగబాబు, పద్మజ దంపతులు సీఎం కార్యాలయానికి వెళ్లి చంద్రబాబుకు శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా చంద్రబాబు... నాగబాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు. నాగబాబుకు శాలువా కప్పి, వెంకటేశ్వరస్వామి ప్రతిమను బహూకరించారు.

## క్షీణించిన లాలూ ప్రసాద్ యాదవ్ ఆరోగ్యం

- మొదటి పేజీ తరువాయి

ఆయన కుమార్తె రోహిణి ఆచార్య కిడ్నీని దానం చేశారు. 2024 సెప్టెంబరులో ముంబైలో యాంజియోప్లాస్టీ చేయించుకున్నారు. 2014లో ముంబైలోని ఒక ఆసుపత్రిలో ఆయనకు ఓపెన్-హార్ట్ సర్జరీ జరిగింది.గత నెలలో లాలూ ప్రసాద్ యాదవ్ వక్ఫ్ సవరణ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించారు. మార్చి 26న ఆయన గార్డెనిబాగ్ వద్ద బిల్లుకు వ్యతిరేకంగా జరిగిన నిరసనలో పాల్గొన్నారు. ఆ తరువాత ఆయన బహిరంగంగా కనిపించలేదు. ఇదిలా ఉండగా, ఆర్జేడీ కార్యకర్తలు, అభిమానులు ఆయన త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నారు. 2025లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో లాలూ ప్రసాద్ యాదవ్ ఆరోగ్య పరిస్థితులు ఆర్జేడీ ఎన్నికల వ్యూహాలను ప్రభావితం చేసే అవకాశం ఉంది.మాజీ రైల్వే మంత్రిగా, బీహార్ ముఖ్యమంత్రిగా పనిచేసిన లాలూ ప్రసాద్ యాదవ్ బీహార్‌లో పలు కులాలు, వర్గాలపై మంచి పట్టు ఉన్న రాజకీయ నేతలలో ఒకరు. ఆయన పార్టీకి మార్గనిర్దేశం చేస్తూ ఉంటారు. ఆయన అనుమతి లేకుండా పార్టీ నాయకులు ఎటువంటి నిర్ణయం తీసుకోరు. లాలూ ప్రసాద్ యాదవ్ ఇప్పటికే మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ పేరును ఎన్నికల ముందు పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించారు.

## లోక్‌సభలో వక్ఫ్ బిల్లుపై వాడీవేడిగా చర్చ...

- మొదటి పేజీ తరువాయి

లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా రూలింగ్స్ తో చర్చ వాడీవేడిగా సాగుతోంది. చర్చ సందర్భంగా రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీకి చెందిన ఎన్.కె. ప్రేమచందన్ ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను లేవనెత్తుతూ, ఇక్కడ (లోక్ సభలో) ఒరిజినల్ బిల్లుపై చర్చించడం లేదని ఆక్షేపించారు. జాయింట్ పార్లమెంటరీ కమిటీకి బిల్లులో కొత్త నిబంధనలను చేర్చే అధికారం ఉందా? అని ప్రశ్నించారు.రూల్ 81ని సస్పెండ్ చేయకపోతే లోక్‌సభకు కూడా కొత్త నిబంధనలను చేర్చే అధికారం లేదని ఆయన వాదించారు. జాయింట్ పార్లమెంటరీ కమిటీ సవరణలను సిఫార్సు చేయగలదు కానీ నేరుగా కొత్త నిబంధనలను చేర్చలేదని ప్రేమచందన్ స్పష్టం చేశారు.దీనికి సమాధానంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా జోక్యం చేసుకుంటూ, ప్రతిపక్షాల డిమాండ్ మేరకే బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపామని గుర్తు చేశారు. కమిటీ తన అభిప్రాయాలను తెలియజేసిందని, వాటిని క్యాబినెట్ సమీక్షించి ఆమోదించిందని చెప్పారు.ప్రతిపక్షాల అభ్యర్థన మేరకు ఏర్పాటు చేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీకి అభిప్రాయాలు చెప్పే అధికారం లేకపోతే దాని ఉనికి అర్థరహితం అవుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మాదిరిగా కమిటీలు రబ్బర్ స్టాంపులు కాదని, మార్పులను అంగీకరించకపోతే కమిటీకి అర్థం లేదని షా వ్యాఖ్యానించారు. అనంతరం స్పీకర్ ఓం బిర్లా వక్ఫ్ సవరణ బిల్లు 2025పై మాట్లాడుతూ... ఎం.ఎన్. కౌల్ మరియు ఎస్.ఎల్. షక్ధర్ రచించిన ‘పార్లమెంటు యొక్క ఆచరణ మరియు విధానం’ అనే ప్రామాణిక గ్రంథాన్ని ఉటంకించారు. కమిటీకి విస్తృత అధికారాలు ఉంటాయని, అది బిల్లును సవరించడమే కాకుండా పునర్నిర్మించగలదని స్పష్టం చేశారు. కమిటీ బిల్లు యొక్క సారాంశం మారకుండా దాని శీర్షికను మార్చవచ్చు లేదా సంక్షిప్త పేరును కూడా ఇవ్వవచ్చు అని స్పీకర్ తెలిపారు. గతంలో ఇతర కమిటీలు కూడా ఇలాంటి సవరణలు చేశాయని ఆయన గుర్తు చేశారు.గత సంవత్సరం పార్లమెంటులో ప్రతిపక్షాల ఆందోళనల మధ్య ప్రవేశపెట్టిన ఈ బిల్లును పరిశీలన కోసం బీజేపీ ఎంపీ జగదాంబికా పాల్ నేతృత్వంలోని జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపారు. ఫిబ్రవరి 13న కమిటీ తన నివేదికను సమర్పించగా, ఫిబ్రవరి 19న క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అయితే, తమ ప్రతిపాదిత సవరణలను తిరస్కరించారని, తమ అసమ్మతి గళాలను నివేదిక నుండి తొలగించారని ప్రతిపక్ష ఎంపీలు ఆరోపించారు.నివేదికల ప్రకారం, కమిటీ ఎన్డీఏ ఎంపీలు ప్రతిపాదించిన 14 మార్పులను అంగీకరించింది, అయితే ప్రతిపక్ష సభ్యులు సూచించిన 44 సవరణలను తిరస్కరించింది. చట్టానికి పేరు మార్చడం, ముస్లిమేతరులను వక్ఫ్ బోర్డుకు ముఖ్య కార్యనిర్వహణాధికారిగా నియమించడానికి అనుమతించడం, రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం ఇద్దరు ముస్లిమేతర సభ్యులను రాష్ట్ర వక్ఫ్ బోర్డుకు నియమించే నిబంధన చేయడం, వివాదాస్పద ఆస్తి వక్ఫ్‌కు చెందినదా... లేదా ప్రభుత్వానికి చెందినదా అని నిర్ణయించే అధికారాన్ని జిల్లా కలెక్టర్‌కు ఇవ్వడం, “వక్ఫ్ బై యూజర్” అనే భావనను తొలగించడం, చట్టం ప్రారంభమైన ఆరు నెలల్లోపు ప్రతి వక్ఫ్ ఆస్తిని కేంద్ర డేటాబేస్‌లో నమోదు చేయడం, ట్రిబ్యునల్ నిర్ణయం అంతిమం అనే నిబంధనను తొలగించడం వంటి ముఖ్యమైన మార్పులు ఇందులో ఉన్నాయి.వక్ఫ్ నిర్వచనానికి నవీకరణలు చేయడం, నమోదు ప్రక్రియను క్రమబద్ధీకరించడం, వక్ఫ్ రికార్డుల నిర్వహణను మెరుగుపరచడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం వంటివి కూడా సవరణ బిల్లులో ఉన్నాయి. వక్ఫ్ చట్టం-1995, నిర్వహణ లోపాలు, అవినీతి మరియు వక్ఫ్ ఆస్తుల ఆక్రమణ వంటి సమస్యలపై విమర్శలు ఎదుర్కొంటోంది. వక్ఫ్ అంటే ‘దాతృత్వం’ అని అర్థం. ఇది ముస్లింలు మతపరమైన, ధార్మిక లేదా ప్రైవేట్ ప్రయోజనాల కోసం విరాళంగా ఇచ్చిన వ్యక్తిగత ఆస్తి. ఒకసారి వక్ఫ్‌గా ప్రకటించిన తర్వాత, ఆస్తి యొక్క యాజమాన్యం దేవునికి చెందినదిగా పరిగణించబడుతుంది మరియు దాని స్వభావాన్ని మార్చలేము.భారతదేశంలో వక్ఫ్ ఆస్తుల పాలన వివిధ చట్టపరమైన పాలనల ద్వారా అభివృద్ధి చెందింది. ఇది 1995 నాటి వక్ఫ్ చట్టంతో ముగిసింది. ప్రస్తుతం వక్ఫ్ బోర్డులు 9.4 లక్షల ఎకరాల్లో విస్తరించి ఉన్న 8.7 లక్షల ఆస్తులను నియంత్రిస్తున్నాయి. వీటి విలువ సుమారు రూ. 1.2 లక్షల కోట్లు ఉంటుందని అంచనా. ప్రపంచంలోనే భారతదేశంలోనే అతిపెద్ద వక్ఫ్ హోల్డింగ్ ఉంది. సాయుధ దళాలు మరియు భారతీయ రైల్వేల తర్వాత ఈ వక్ఫ్ బోర్డులే దేశంలోనే అతిపెద్ద భూయజమానులుగా ఉన్నాయి.

## నేను ఏది నమ్ముతానో అదే పాటిస్తాను

- మొదటి పేజీ తరువాయి

చంద్రబాబు ఇలాంటి దారుణాలకు పాల్పడుతున్నారని జగన్ విమర్శించారు.కుప్పంలో 16 ఎంపీటీసీ స్థానాలకు గాను 16 స్థానాలు వైసీపీ గెలుచుకుందని, అయితే ఆరుగురిని ప్రలోభాలకు గురిచేసి తీసుకెళ్లారని, మిగి లిన 9 మందిని ఎన్నికల కేంద్రానికి వెళ్లనీయకుండా అడ్డుకున్నారని జగన్ ఆరోపించారు. కోరం లేకున్నా గెలిచినట్లు ప్రకటించుకున్నారని ఆయన విమర్శించారు.రాబోయే రోజుల్లో వైసీపీ అఖండ మెజార్టీతో గెలుస్తుందని, కార్యకర్తల కోసం కచ్చితంగా పార్టీ నిలబడుతుందని జగన్ అన్నారు. కోవిడ్ కారణంగా కార్యకర్తలకు తాను చేయాల్సింది చేయలేక పోయానని, జగన్ 2.0లో కార్యకర్తల కోసం గట్టిగా నిలబడతానని హామీ ఇచ్చారు.

## శ్రీవారిని దర్శించుకున్న ముఖేశ్ అంబానీ తనయుడు ఆకాశ్

- మొదటి పేజీ తరువాయి

.ఉదయం ఆలయానికి చేరుకున్న ఆకాశ్‌కు అధికారులు స్వాగతం పలికారు. దర్శనం అనంతరం రంగనాయకుల మండపంలో అర్చకులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆకాశ్ అంబానీ తిరుమలలోని ఎస్వీ గోశాలను సందర్శించారు. గోపూజ చేసి గోమాతకు దాణా అందించారు.

## లోక్‌సభ ముందుకు వక్ఫ్ బిల్లు...

- మొదటి పేజీ తరువాయి

మంత్రి రిజిజు మాట్లాడుతూ... మంత్రి మండలి ఆమోదం తర్వాతే బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టినట్టు తెలిపారు. బిల్లుపై విపక్షాలు అనవసరంగా వదంతులు ప్రచారం చేశాయని ఆరోపించారు. బిల్లులో లేని అంశాలను లేవనెత్తి ప్రజలను తప్పుదోవ పట్టించాయని మంత్రి విమర్శించారు.

మైనారిటీల్లో అనవసర భయాలను సృష్టిస్తున్నారని, 1954లో మొదటిసారి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చిందన్నారు. సవరణ బిల్లుతో ముస్లింలకు ఎలాంటి నష్టం ఉండబోదని కిరణ్ రిజిజు తెలిపారు. యూపీఏ అధికారంలో ఉంటే ఢిల్లీలోని కీలక స్థలాలు వక్ఫ్ సొంతం అయ్యేవని పేర్కొన్నారు. విలువైన భూములను కాంగ్రెస్ వక్ఫ్‌కు కట్టబెట్టిందని ఆరోపించారు. మసీదుల నిర్వహణపై ఈ చట్టం ఎలాంటి ప్రతికూల ప్రభావం చూపబోదని స్పష్టం చేశారు. వక్ఫ్ చట్ట సవరణలపై ప్రజల అనుమానాలను నివృత్తి చేస్తామన్నారు.

## అనుచిత పోస్టింగ్‌లపై కేసులు నమోదు చేయడం లేదు

- మొదటి పేజీ తరువాయి

ఏపీ హైకోర్టు బుధవారం విచారణ జరిపింది. తాను ఇచ్చిన ఫిర్యాదుపై ఇన్ పర్సన్‌గా హైకోర్టులో అంబటి రాంబాబు తన వాదనలను వినిపించారు. తాను ఇచ్చిన ఫిర్యాదులపై పోలీసులు కేసు నమోదు చేయలేదని పిటిషన్‌లో అంబటి రాంబాబు పేర్కొన్నారు. %-%పట్టాభిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో 5 ఫిర్యాదులు ఇచ్చాను. ఐదో ఫిర్యాదుపై పోలీసులు కేసులు నమోదు చేయలేదు. పోలీసులు ఎందుకు కేసు నమోదు చేయడం లేదు%-% అంటూ అంబటి ప్రశ్నించారు. ఐదో ఫిర్యాదుపై కూడా కేసు నమోదు చేసేలా ఆదేశాలివ్వాలని కోర్టును ఆయన కోరారు. దీనిపై కౌంటర్ దాఖలు చేస్తామని పోలీసుల తరఫు లాయర్ తెలిపారు. తదుపరి విచారణ రెండు వారాలకు కోర్టు వాయిదా వేసింది.

## కొన్ని పార్టీల నాయకత్వం ఐదుగురి చేతుల్లోనే ఉంటుంది

- మొదటి పేజీ తరువాయి

వక్ఫ్ సవరణ బిల్లుపై లోక్‌సభలో జరుగుతోన్న చర్చలో భాగంగా సమాజ్‌వాది పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్, అమిత్ షా మధ్య వాగ్వాదం జరిగింది.ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీ అని చెప్పుకునే బీజేపీ తన అధ్యక్షుడిని ఎన్నుకోలేకపోతోందని అఖిలేష్ యాదవ్ ఎద్దేవా చేశారు.

అమిత్ షా స్పందిస్తూ, అఖిలేష్ నవ్వుతూ ఒక విషయం వెల్లడించారని, తాను కూడా నవ్వుతూనే సమాధానం చెబుతానని, కొన్ని పార్టీల నాయకత్వం ఐదుగురి చేతుల్లోనే ఉంటుందని, వారి నుంచి అధ్యక్షుడు వస్తారని కౌంటర్ ఇచ్చారు.ఐదుగురి నుంచే అధ్యక్షుడిని తీసుకుంటారు కాబట్టి మీకు సమయం పట్టదని చురక అంటించారు. మరో పాతికేళ్లు మీరే అధ్యక్షుడిగా కొనసాగుతారని అన్నారు. అందులో మార్పు ఉండదని పేర్కొన్నారు. కోట్లాది మంది నుంచి తాము అధ్యక్షుడిని ఎంపిక చేసుకోవాలి కాబట్టి తమకు సమయం పడుతుందని చెప్పారు.

పెన్ పవర్ ప్రకాశం

## పరిశీలనలో ఒంగోలులో ఇ.ఎస్.ఐ. హాస్పిటల్ ఏర్పాటు ప్రతిపాదన

# మాగుంట ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 02**

ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో కర్మాగారాలలో పనిచేస్తున్న పెక్కు ఉద్యోగ కార్మికుల కొరకు అన్ని వసతులతో ఇ.ఎస్.ఐ. వైద్యశాలను ఒంగోలులో ఏర్పాటుచేయుటకు ప్రభుత్వ ప్రణాళిక గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నను లేవనెత్తారు. మాగుంట అడిగిన ప్రశ్నకు కేంద్ర కార్మిక ఉపాధి శాఖ సహాయ మంత్రి, సుశ్రీ శోభ కరండ్లాజే సమాదానమిస్తూ.. ఒంగోలు జిల్లా కేంద్రంలో 30 పడకల ఇ.ఎస్.ఐ. వైద్యశాల ఏర్పాటు చేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలను ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పోరేషన్ కు పంపినదని తెలిపారు. నిబంధనల ప్రకారం, ప్రతిపాదించిన ప్రదేశంలో 30 పడకలు, 100 పడకల ఇ.ఎస్.ఐ. వైద్యశాల ఏర్పాటుకు - 25 కి మీ వ్యాసార్థంలో వరుసగా కనీసం 20,000 , 50,000 ప్రస్తుత భీమా చేయబడిన జనాభా.. ఐదు సంవత్సరాల తర్వాత భవిష్యత్ భీమా జనాభా కలిగివుండాలని తెలిపారు. ప్రస్తుతం 25 కి.మీ. వ్యాసార్థంలో భీమా చేయబడిన ఒంగోలు జనాభా 27,263 వుందని, ఐదు సంవత్సరాల తర్వాత భవిష్యత్ భీమా జనాభా 38,234 ఉంటుందని కేంద్ర మంత్రి తెలియజేశారు.

# సిబిఎన్ పి4 విధానానికి

# రిలయన్స్ సిబిజి ప్లాంట్లతో నాంది!

**పేదరికం లేని ప్రకాశం జిల్లా మా లక్ష్యం...సాధించి తీరుతాం**

**అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పనే మా సింగిల్ టార్గెట్**

**కనిగిరి ప్రాంతంలోనే 50 సిబిజి ప్లాంట్లు ఏర్పాటు చేస్తాం**

**త్వరలోనే కనిగిరి ట్రిపుల్ ఐటికి శంకుస్థాపన చేస్తా**

**రిలయన్స్ సిబిజి ప్లాంట్లతో**

**2.5లక్షల మందికి ఉద్యోగావకాశాలు**

**తప్పుడు ప్రచారాలు చేస్తే సహించను...**

**రెడ్ బుక్ లోకి ఎక్కిస్తా**

**కనిగిరిలో రిలయన్స్ సిబిజి ప్లాంట్ కు**

**మంత్రి లోకేష్ భూమిపూజ**























**పీసీపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 2**

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పిన పి4 విధానానికి రిలయన్స్ సిబిజి ప్లాంట్స్ నాంది కాబోతున్నాయి, పేదరికం లేకుండా చేయడంలో ఇదొక ముఖ్యమైన అడుగు కాబోతోందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పీసీపల్లి మండలం దివాకరపురంలో రిలయన్స్ సంస్థ ఆధ్వర్యాన ఏర్పాటుచేయనున్న కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంటుకు మంత్రి లోకేష్ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ ఎటువంటి నీటివసతి లేని మెట్టప్రాంతంలోని రైతులకు ఈ ప్లాంట్స్ ద్వారా పెద్ద ఎత్తున మేలు జరుగుతుంది. నైపర్ గడ్డి తో గ్యాస్ తయారు చెయ్యబోతున్నారు. ప్రభుత్వ భూములకు 15 వేలు, రైతుల భూములకు 31 వేలు కౌలు కూడా ఇవ్వబోతున్నారు. రైతులే గడ్డి పెంచి ఇస్తే టన్నుకు నిర్ణీత ధర చెల్లిస్తారు. రిలయన్స్ సంస్థ ఏర్పాటుచేసే సిబిజి ప్లాంట్లన్నీ పూర్తిస్థాయిలో పనిచేస్తే ఏటా 110 లక్షల మెట్రిక్ టన్నుల ఆర్గానిక్ ఎరువు కూడా తయారు అవుతుంది. ఈ ప్లాంట్ల ద్వారా గ్రామీణ యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు రాబోతున్నాయి. నేను ప్రకాశం జిల్లా వచ్చిన ప్రతీ సారి మీరు చూపించే ప్రేమ, ఆప్యాయత నేను మర్చిపోలేను. ప్రకాశం జిల్లాలో పేదరికం లేకుండా చెయ్యడమే మా లక్ష్యం. రానున్న అయిదేళ్లలో ఆ లక్ష్యాన్ని సాధించి తీరుతాం.

**సిబిజి హబ్ గా మారనున్న కనిగిరి!**

ఆంధ్రప్రదేశ్ లో కంప్రెస్డ్ బయో గ్యాస్ ప్లాంట్స్ పెట్టడానికి రిలయన్స్ ముందుకు వచ్చింది. ఈ రంగంలో 65 వేల కోట్ల పెట్టుబడి పెట్టబోతోంది. దీని ద్వారా 500 ప్లాంట్లు పెట్టడానికి రిలయన్స్ ముందుకు వచ్చింది. దీని ద్వారా 2.5 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు రాబోతున్నాయి. ప్రకాశం, అనంతపురం, చిత్తూరు, కడప లో 5 లక్షల ఎకరాల భీడు భూమిని వినియోగంలోకి తీసుకురాబోతున్నాం. నేను యువగళం ప్రకాశం జిల్లాకు ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నాను. రిలయన్స్ మొదటి సిబిజి ప్లాంట్ ను కనిగిరిలో ప్రారంభించాను. ప్రకాశం జిల్లా లో ఐదు వేల ఎకరాలు బీడు భూములు ఇచ్చాం. కనిగిరి లో 497 ఎకరాలు కేటాయించాం. కనిగిరి ప్లాంట్ రిలయన్స్ సిబిజి ప్లాంట్ హబ్ గా మారబోతుంది. ఇక్కడే ఐదు ప్లాంట్స్ రాబోతున్నాయి.

**ప్రకాశం జిల్లా నా గుండెల్లో ఉంటుంది**

ఉమ్మడి ప్రకాశం జిల్లా అంటే నాకు మొదట గుర్తొచ్చేది పౌరుషం, ప్రేమ. ఇక్కడి ప్రజలకు పౌరుషం ఎక్కువే, ప్రేమ ఎక్కువే. ప్రకాశం జిల్లా ప్రజలకు టిడిపి అన్నా, చంద్రబాబు అన్నా ఎనలేని ప్రేమ. 2019లో ఎదురుగాలి ఉన్నా టిడిపిని నాలుగు సీట్లలో గెలిపించారు. 2024 లో 10సీట్లలో టిడిపి అభ్యర్థులకు ఘనవిజయాన్ని చేకూర్చారు. యువగళం పాదయాత్ర చేసినప్పుడు ఇక్కడ ప్రజల కష్టాలు చూసాను. ప్రకాశం జిల్లాలో యువగళం ఒక ప్రభంజనంగా మారింది. నేను ఆ రోజే చెప్పా, మీరు చూపించిన ప్రేమకు రెండింతలు తిరిగి ఇస్తానని, ప్రకాశం జిల్లా నా గుండెల్లో ఉంటుంది అని. 2014 లో రాష్ట్ర విభజన జరిగింది. కట్టు బట్టలతో మనం ప్రయాణం ప్రారంభించాం. అందరి ఆమోదంతో అమరావతిని రాజధానిగా ప్రకటించాం. ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ ఎజెండాగా పనిచేసాం. అనంతపురం ను ఆటోమొబైల్ హబ్ చేసాం, చిత్తూరు, కడప లో ఎలక్ట్రానిక్స్ తయారీ కంపెనీలు తీసుకొచ్చాం. కర్నూలు కు రెన్యూవబుల్ ఎనర్జీ కంపెనీలు తీసుకొచ్చాం. ప్రకాశం జిల్లా కు అతిపెద్ద పేపర్ మిల్ తీసుకొస్తే ఆ కంపెనీని గత ప్రభుత్వం రానివ్వలేదు. ఉభయగోదావరి జిల్లాలను ఆక్వా రంగంలో నంబర్ 1 గా నిలబెట్టాం. ఉత్తరాంధ్ర ను ఐటి, ఫార్మా హబ్ గా తయారు చేసాం.

**గత అయిదేళ్ల పాలనంతా విధ్వంసమే!**

2019 నుండి 2024 వరకూ ఎం జరిగిందో మీరంతా చూసారు. రాష్ట్రంలో విధ్వంస పాలన నడిచింది. కొత్త కంపెనీలు తీసుకురాకపోగా ఉన్న కంపెనీలను తరిమేసారు. లులూ, అమర్ రాజా, హెచ్ఎస్బిసి, జాకీ లాంటి అనేక కంపెనీలను బెదిరించి బయటకు పంపేసారు. నేను ఆ రోజే ఛాలెంజ్ చేసా మీరు తెచ్చిన ఒక్క కంపెనీ పేరు చెప్పండి అని ఇప్పటి వరకూ ఆ సైడ్ నుండి సౌండ్ లేదు. దేశం లో ఏ పార్టీ చేయని సాహసం మేం చేసాం. ఎన్నికల ముందు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం అని చెప్పిన దమ్మున్న పార్టీ టిడిపి. ఆ హామీ ఇచ్చే నేను అనేక మందితో మాట్లాడాను. అందరూ నీ ధైర్యం ఏంటి అని అడిగారు. నా ధైర్యం ఒక్కటే .. నా బ్రాండ్ ఒక్కటే దటీజ్ సిబిఎన్ అని చెప్పా. 2024లో సైకో పాలనకు బైబై చెప్పి రాష్ట్ర ప్రజలు ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటుచేసుకున్నారు. గెలిచిన మొదటి రోజు నుండే ఉద్యోగాల వేట మొదలుపెట్టాం. యువగళం పాదయాత్ర నాలో మార్పు తెచ్చింది. జిడి నెల్లూరు నియోజకవర్గంలో పాదయాత్ర సమయంలో ఒక కుగ్రామంలో ఒక తల్లి రోడ్డుపై బోండాలు వేస్తోంది. ఆకలివేస్తోంది, బోండాలు పెట్టమని అడిగా. ఆమెను ఏం కావాలని అడిగాను. మద్యానికి బానిసై నా భర్త చనిపోయాడు, 30ఏళ్లుగా టిఫిన్ కొట్టుపెట్టుకుని జీవనం సాగిస్తున్నా. ఇద్దరు బిడ్డలను చదివిస్తున్నా, వారికి ఉద్యోగాలు కావాలని కోరింది. మరుసటిరోజే సిఎం చంద్రబాబుకు ఫోన్ చేసి మ్యానిఫెస్టోలో మొదటిహామీగా 20లక్షల ఉద్యోగాలు పెట్టాలని కోరాను.

**సిబిఎన్ బ్రాండే మా ధైర్యం!**

మొన్నే ఢిల్లీ లో ఒక ఇంటర్వ్యూ కి వెళ్ళా. అక్కడ యాంకర్ ఒక ప్రశ్న అడిగారు. తెలంగాణకు హైదరాబాద్ ఉంది, తమిళనాడు కి చెన్నై ఉంది, కర్ణాటక కు బెంగుళూరు ఉంది. ఆంధ్రప్రదేశ్ కు ఏమి ఉంది అని అడిగారు. నేను ఆయనకు ఆంధ్రప్రదేశ్ కు చంద్రబాబు ఉన్నారని చెప్పా. ఇప్పటికే 8 లక్షల కోట్ల పెట్టుబడులు, వాటి ద్వారా 5 లక్షల ఉద్యోగాలు కల్పించడానికి ఒప్పందాలు చేసుకున్నాం. రిలయన్స్, ఎన్టిపిసి, ఆర్సీలార్ మిట్టల్, బిపిసిఎల్, టాటా పవర్, టిసిఎస్, ఎల్జీ ఎలక్ట్రానిక్స్. ఇలా అనేక కంపెనీలు రాష్ట్రానికి క్యూకట్టాయి. నా లక్ష్యం ఒక్కటే కుటుంబంలో ఒక్క ఉద్యోగం వస్తే ఆ కుటుంబం పరిస్థితులు మారిపోతాయి. పేదరికం లేకుండా చెయ్యాలి అంటే ఉద్యోగాలు కల్పించాలి. 5 ఏళ్లలో రాష్ట్రంలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే నా సింగిల్ టార్గెట్.

**రిలయన్స్ తో బాబుకు ప్రత్యేకమైన అనుబంధం**

రిలయన్స్ ఫౌండర్ ఛైర్మెన్ ధీరూభాయ్ అంబానీ తో చంద్రబాబు కి మంచి అనుబంధం ఉంది. జాం నగర్లో ఉన్న రిలయన్స్ రిఫైనరీ చూడటానికి వెళ్ళినప్పుడు చంద్రబాబు టెలికాం రంగంలో విప్లవం రాబోతుంది అని ధీరూభాయ్ అంబానీ తో చెప్పారు. చంద్రబాబుపై నమ్మకంతో ఆ రోజుల్లోనే ధీరూభాయ్ అంబానీ టెలికాం రంగంలో పెట్టుబడులు పెట్టారు. ఆ తరువాత ఆ అనుబంధం రిలయన్స్ ఛైర్మెన్ ముకేష్ అంబానీ తో కూడా కొనసాగుతుంది. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తరువాత నేను ముకేష్ అంబానీ ని, అనంత్ అంబానీ ని, రిలయన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పిఎంఎస్ ప్రసాద్ ని కలిసి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించాను. ఏపీ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కాదు..స్పీడ్ ఆఫ్ డూయింగ్ లో ముందుందని చెప్పాను. 21 రోజుల్లో ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ (ఐస్ ) తీసుకొస్తానని హామీ ఇచ్చాను, కానీ 30 రోజులు పట్టింది. అడిగిన వెంటనే ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టడానికి అంగీకరించిన ముకేష్ అంబానీ, అనంత్ అంబానీ, రిలయన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పిఎంఎస్ ప్రసాద్ కు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

**కనిగిరి ట్రిపుల్ ఐటికి త్వరలోనే శంకుస్థాపన**

ప్రకాశం జిల్లాలో ఎప్పుడు వచ్చినా నా పాదయాత్ర గుర్తొస్తుంది, నాపై చూపిన ప్రేమ, అభిమానం ఎప్పుడూ మర్చిపోను. కనిగిరిలో ట్రిపుల్ ఐటికి త్వరలోనే శంకుస్థాపన చేస్తా. కనిగిరి రైల్వే ప్రాజెక్టుకు ఏప్రిల్ లో అవసరమైన నిధులిస్తాం, ఆగస్టులో సిఎంను రప్పించి రైల్వేప్రాజెక్టు పనులు ప్రారంభిస్తాం. మిగిలిపోయిన వెలుగొండ పనులు పూర్తిచేసి చివరి ఎకరాకు సైతం సాగునీరు అందిస్తాం, తాగునీటి శాఖ మంత్రి, నా సోదరుడు పవనన్న. కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించి ఆగిపోయిన జల్ జీవన్ మిషన్ పనులను ప్రారంభించారు, రాబోయే రోజుల్లో ప్రతిగడపకు తాగునీరు అందిస్తాం. వైకాపా నాయకుల దుష్ప్రచారం చూస్తుంటే జాలివేస్తోంది, వారు చేయరు, చేసేవాళ్లను చేయనీయరు. బయోగ్యాస్ ప్లాంటుపై అపోహలు సృష్టిస్తున్నారు. అనవసరంగా అడ్డుపడితే ఎర్రబుక్ లోకి ఎక్కుతారు. నేను మంచి పనిచేయడానికి వచ్చా. అధికారంలోకి వచ్చిన 10నెలల్లోనే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుతో ప్రకాశం జిల్లాకు వచ్చా. తప్పుడు ప్రచారం చేస్తే ఎవరినీ వదిలిపెట్టను. ఆనాడు బిసి గర్జన పేరుతో మేం ప్రకాశం జిల్లాలో కార్యక్రమం పెడితే ఉదయభాను యాంకర్ గా వచ్చారు. ఆనాడు బిసి సోదరులపై దాడులను నిలదీశాం. ఉదయభానును ట్రోల్ చేశారు. బిసి నేతలపై దొంగ కేసులు పెట్టారు, నాపై కూడా 23కేసులు పెట్టారు. తగ్గేదే లేదని చెప్పాను. 94శాతం సీట్లతో మీరు మమ్మల్ని గెలిపించారు, మీకు అండగా నిలుస్తాం.

**కనిగిరి నియోజకవర్గంలోనే 50ప్లాంట్లు**

పాదయాత్ర సమయంలో సాయంత్రం సరదాగా కూర్చుని మాట్లాడుకునేవాళ్లం. మన ప్రాంతంలో ఏం మార్పుతేవాలనే విషయమై చర్చించేవాళ్లం. మా ప్రాంతంలో వలసలకు చెక్ పెట్టాలని ఉగ్రనరసింహారెడ్డి చెప్పారు. అది గుర్తుపెట్టుకొని నేను, గొట్టిపాటి మొదటి సిబిజి ప్లాంట్ కనిగిరిలో ఏర్పాటుచేయాలని నిర్ణయించాం. రిలయన్స్ ఆధ్వర్యాన మొదటి వంద సిబిజి ప్లాంట్లు ప్రకాశం జిల్లాకు తేవాలని నిర్ణయించాం. ఈ ప్రాంత రైతులు 50వేల ఎకరాలు కౌలుకు ఇస్తారని ఉగ్ర చెప్పారు. చెప్పిన ప్రకారం భూములిస్తే ఇక్కడే 50ప్లాంట్లు ఏర్పాటు చేస్తాం. గత పదిరోజులుగా ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి అవిశ్రాంతంగా పనిచేశారు. కనిగిరి ప్రజలకోసం ఆయన కష్టపడ్డారు. ఇక్కడ ప్రజలు ఇతర ప్రాంతాలకు వలసవెళ్లకుండా ఇక్కడే ఉద్యోగాలు కల్పించాలని ఆయన కృషిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, ఆనం రాంనారాయణ రెడ్డి, డోలా బాల వీరాంజనేయ స్వామి, చీఫ్ సెక్రటరీ విజయానంద్, ప్రకాశంజిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ట్రాన్స్ కో ఎండి కీర్తి చేకూరి, ఎమ్మెల్యేలు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, కందుల నారాయణరెడ్డి, బిఎన్ విజయకుమార్, ఇంటూరి నాగేశ్వరరావు, ఎంఎం కొండయ్య, ఏలూరి సాంబశివరావు, కాకర్ల సురేష్, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, 20సూత్రాల కార్యక్రమం అమలు ఛైర్మన్ లంకా దినకర్, అగ్రికల్చర్ మిషన్ వైస్ ఛైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, యర్రగొండపాలెం ఇన్ ఛార్జి ఎరిక్షన్ బాబు, దర్శి ఇన్ ఛార్జి గొట్టిపాటి లక్ష్మి, రిలయన్స్ ఇండస్ట్రీస్ డైరక్టర్ పిఎంఎస్ ప్రసాద్, ఆర్ఐఎల్ మెంటర్ పీవీఎల్ మాధవరావు, రిలయన్స్ బయో ఎనర్జీ సీఈఓ హరీంద్ర కే త్రిపాఠి, నెడ్ క్యాప్ విసి అండ్ ఎండి కమలాకర్ బాబు, సర్పంచ్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# అడగకుండానే మంత్రి లోకేష్ కనిగిరికి వరమిచ్చారు

**ప్రకాశం జిల్లా చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజు ఇది -వైసీపీ పాలనలో పరిశ్రమలను పొరుగు రాష్ట్రాలకు తరిమివేశారు**

**10 నెలల్లోనే ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం -దివాకరపల్లి సభలో ప్రజాప్రతినిధుల ప్రసంగం**






























**పీసీపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 2**

ప్రకాశం జిల్లా చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజని దివాకరపల్లి సభలో పలువురు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. సీబీజీ ప్లాంట్ కు భూమి పూజ అనంతరం ఏర్పాటుచేసిన సభలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో పరిశ్రమల సాధనలో కృషిచేసిన మంత్రి నారా లోకేష్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, సీఎస్ విజయానంద్ గారికి, రిలయన్స్ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నా. ప్రకాశం జిల్లా చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజు. రిలయల్స్ తన మొదటి సీబీజీ ప్లాంట్ ను ప్రకాశం జిల్లాలో స్థాపించడం పట్ల సంతోషంగా ఉంది. ఇందుకు మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చొరవ మరువలేనిది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వల్లే ఇది సాధ్యమైంది. 20 లక్షల ఉద్యోగాల కల్పనను కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. గత వైసీపీ ప్రభుత్వం ఉన్న పరిశ్రమలను పొరుగు రాష్ట్రాలకు తరిమివేసింది. నేడు అనేకమంది పారిశ్రామికవేత్తలు ఏపీవైపు చూస్తున్నారంటే అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషే కారణం. ఇప్పటికే 5 లక్షలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించేలా కూటమి ప్రభుత్వం ముందడుగు వేసింది. సూపర్ సిక్స్ హామీలను నెరవేరుస్తున్నాం. రెండొందల పెన్షన్ ను రూ.2వేలు చేశాం. జగన్ రెడ్డి వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదేళ్లు పట్టింది. నేడు పెన్షన్ రూ.4వేలు చేయడం జరిగింది. త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్ రానుంది. ఎస్సీ వర్గీకరణ పూర్తిచేసి ఈ నెలలోనే నోటిఫికేషన్ ఇవ్వనున్నాం. దీపం-2 పథకం ద్వారా మహిళలకు అండగా నిలుస్తున్నాం. విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం అందజేస్తాం. ప్రకాశం జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషిచేస్తోంది. పేదల సేవలో ముఖ్యమంత్రి ఉన్నారు. ఇంటి నిర్మాణానికి నిధులు ఇస్తున్నాం. గత ప్రభుత్వంలో మంజూరైన ఇళ్లకు కూడా సాయం పెంచడం జరిగింది.

**విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ..** కూటమి ప్రభుత్వం వచ్చిన 9 నెలల్లోనే దేశంలో ఏ రాష్ట్రంలో ఇవ్వని పెన్షన్ లను ఇస్తున్నాం. ఒక్క పెన్షన్ లకే ఏడాదికి రూ.30వేల కోట్లు ఖర్చుపెడుతున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ఇచ్చిన హామీల ప్రకారం ప్రతి ఇంటికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించాం. ఉచిత ఇసుకను అందిస్తున్నాం. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ మే నెలలో అందిస్తాం. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు మంత్రి నారా లోకేష్ కృషిచేస్తున్నాం. మారుమూల ప్రాంతమైన కనిగిరికి రిలయన్స్ సీబీజీ ప్లాంట్ తీసుకువచ్చారు. డీఎస్సీ ద్వారా 16వేల ఉద్యోగాలు కల్పించడం జరుగుతోంది. గుజరాత్ తర్వాత ఏపీలోనే రిలయన్స్ అత్యధికంగా లక్ష కోట్ల పెట్టుబడి పెడుతోంది. తద్వార గ్రామీణ ప్రాంతాల్లో యువతకు ఉపాధి లభిస్తుంది. నిరుపయోగ భూమిని ఉపయోగంలోకి తీసుకురావడం జరుగుతుంది.

**కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ..** కనిగిరి ప్రాంతంలో సీబీజీ ప్లాంట్ ను పెట్టాలని రిలయన్స్ సంస్థను మంత్రి లోకేష్ కోరారు. అడక్కుండానే మాకు వరం ఇచ్చారు. లోకేష్ కాబోయే ముఖ్యమంత్రి. ఇలాంటి సంబరం చేసుకుంటామని ఊహించలేదు. యువగళం పాదయాత్రలో ప్రజలు విశేష ఆదరణ చూపారు. దానిని గుర్తుపెట్టుకుని సీబీజీ ప్లాంట్ ను మా ప్రాంతానికి తీసుకువచ్చినందుకు ధన్యవాదాలు. రిలయన్స్ వారికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు. ఈ వెనుకబడిన ప్రాంతాన్ని గుర్తుపెట్టుకోవాలని కోరుతున్నా.

**రిలయన్స్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ పీఎంఎస్ ప్రసాద్ మాట్లాడుతూ..** ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయినందుకు సంతోషంగా ఉంది. ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేయడం గౌరవంగా భావిస్తున్నాం. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో ఏపీ అభివృద్ధి పథంలో ముందుకెళ్తోంది. ఏపీ ఉజ్వల భవిష్యత్ కోసం మంత్రి నారా లోకేష్ కృషిచేస్తున్నారు. గ్యాస్ ఉత్పత్తి కోసం కాకినాడలో ఇటీవల రిలయన్స్ సంస్థ రూ.40వేల కోట్ల పెట్టుబడి పెట్టడం జరిగింది. దేశ ఇంధన భద్రత కోసం సీబీజీ ప్లాంట్ల నిర్మాణం మరో ముందడుగు. ఏపీ వ్యాప్తంగా 500 సీబీజీ ప్లాంట్లను నెలకొల్పుతాం.

**రిలయన్స్ బయోఎనర్జీ సీఈవో హరీంద్ర కే.త్రిపాఠి మాట్లాడుతూ...** ఇది మనందరం గర్వించాల్సిన విషయం. బయో ఫ్యూయల్ ఎకానమీలో ఇదొక మైలురాయిగా నిలుస్తుంది. గత పదేళ్లలో బయో ఫ్యూయల్ మార్కెట్ శరవేగంగా వృద్ధి చెందుతోంది. ఇప్పుడు 25 లక్షల కోట్లకు చేరుకుంది. గుజరాత్ తర్వాత ఏపీలోనే రిలయన్స్ అత్యధికంగా లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టడం పెట్టడం జరుగుతోంది. ఏపీలో పారిశ్రామిక అనుకూల వాతవారణం ఉంది. వచ్చే 2 ఏళ్లలో ఈ ప్రాంత రూపురేఖలు మారనున్నాయి.





# ఘనంగా ముగిసిన స్పందన విద్యాసంస్థల స్పోర్ట్స్ ఫెస్ట్





**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 2**

రాచర్ల మండల కేంద్రంలోని స్పందన విద్యాసంస్థలలో మార్చి 26వ తేదీ నాడు గిద్దలూరు రూరల్ సి.ఐ. రామకోటయ్య చేతులమీదుగా ఘనంగా ప్రారంభమైన స్పోర్ట్స్ ఫెస్ట్ ఏప్రిల్ 2వ బుధవారం నాడు రాచర్ల మండల విద్యాశాఖాధికారి శివ కోటేశ్వరరావు సమక్షంలో చిన్నారుల ఆనందోత్సాహాల మధ్య ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన యం.ఇ.ఓ. శివకోటేశ్వర రావు మాట్లాడుతూ స్పందన విద్యాసంస్థలలో వారం రోజులుగా జరుగుతున్న స్పోర్ట్స్ ఫెస్ట్ కార్యక్రమాలు పిల్లలో అంతర్లీనంగా దాగిఉన్న ప్రతిభను వెలికితీశాయని తెలిపారు. ఆద్యంతం ఉత్సాహంగా సాగిన ఈ ఆటల పోటీలలో గెలుపొందిన క్రీడాకారులను అభినందించారు. స్పోర్ట్స్ ఫెస్ట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన పాఠశాల యాజమాన్యాన్ని కొనియాడారు. పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ పేర్ల సుధీర్ కుమర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఎదురయ్యే గెలుపోటములను సమానంగా స్వీకరించుటకు ఎంతగానో ఉపయోగపడే క్రీడాపోటీలు స్పందన విద్యాసంస్థలలో నిర్వహించడం గర్వకారణమని చెప్పారు. వారం రోజులపాటు క్రీడా స్ఫూర్తితో ఆటల పోటీలలో పాల్గొని బహుమతులు గెలుచుకున్న విద్యార్థినీ విద్యార్థులందరినీ అభినందించారు . పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్పోర్ట్స్ ఫెస్ట్ నిర్వహించిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా సబ్-జూనియర్, జూనియర్ , సీనియర్ కేటగిరీలలో వివిధ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన 459 మంది క్రీడాకారులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన డయాస్ మీద మెడల్స్ , షీల్డులు అందజేశారు . అత్యధిక ప్రైజులు పొందిన నలుగురు విద్యార్థులకు చాంపియన్ అవార్డు ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్పందన విద్యాసంస్థల ప్రిన్సిపల్ పేర్ల సుస్మిత రెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రావూరి కిరణ్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ

### కృతజ్ఞతలు తెలిపిన ఆర్.సి.సి క్రికెట్ కమిటీ



**చంద్రశేఖరపురం,పెన్ పవర్ ఏప్రిల్ 2**

చంద్రశేఖరపురం మండలం శీలంవారిపల్లి గ్రామంలో ఆర్.సి.సి క్రికెట్ టోర్నమెంట్ సందర్భంగా రావూరి రత్నం జ్ఞాపకార్థం వారి కుమారుడు రావూరి కిరణ్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు, క్రీడా అభిమానులకు, గ్రామస్తులకు ఉచిత మజ్జిగ కేంద్రమును ఏర్పాటు చేసి పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆర్.సి.సి క్రికెట్ కమిటీ నిర్వాహకులు మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం, వేడి గాలులు ఎక్కువగా వీయడంతో క్రీడాకారులు, క్రీడాభిమానులు, గ్రామస్తులు వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు సామాజిక బాధ్యతగా, మానవసేవే మాధవసేవగా భావించి ఉచిత మజ్జిగ ద్వారా దాహార్తిని తీర్చడం ఎంతో మంచి పుణ్యకార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు ఈ సందర్భంగా ఉచిత మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన రావూరి కిరణ్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ సి సి కమిటీ సభ్యులు ముడియాల గోపి, పాశం సురేష్, షేక్ సత్తార్, చెరుకుపల్లి రాధాకృష్ణారెడ్డి, చెరుకూరి జలాల్, కదిరి గోపి, గంజరపల్లి గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాప్టో నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సిఎస్పురం ఏపీటీఎఫ్ నాయకులు






**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 2**

30% మధ్యంతర భృతి చెల్లించాలని, సి పి ఎస్ ను వెంటనే రద్దు చేయాలని కోరుతూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఒంగోలు లో జరిగిన నిరసన కార్యక్రమం లో సి యస్ పురం మండల నాయకులు పాల్గొని విజయవంతం చేసి నట్లు జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ తెలిపారు. ఈ సందర్భంగా 2003 డిఎస్సీ వారికి వెంటనే పాత పెన్షన్ వర్తింప చేయాలని , 176 నెలల డి ఏ బకాయిలు, సరెండర్ లీవు బిల్లులు చెల్లించాలని, 5 సంవత్సరాల పాటు వేచి చూస్తున్న కారుణ్య నియామకాలు చేపట్టాలని, 12 వ పి ఆర్ సి ప్రక్రియ ను వెంటనే ప్రారంభించి వేగంగా పూర్తి చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో సి యస్ పురం నాయకులు జె ఎస్ ఆనంద్ బాబు, బత్తుల రవీంద్ర, డి సుబ్బరాయుడు, పి మాలకొండయ్య, షేక్ హమ్మద్, నన్నసాని గాంధీ, ఖాజా రహంతుల్లా, యన్ గంగాధర్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయిలో గిద్దలూరు విద్యార్థుల ప్రతిభ

### విద్యార్థుల్లో సృజనాత్మకతను, శాస్త్రీయ దృక్పథాన్ని వెలికి తీసే ప్రక్రియే" యురేకా సైన్స్ ఎక్స్పో"....

### జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి స్వరూప రెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 2**

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబడిన యురేకా సైన్స్ ఎక్స్పోలో గిద్దలూరు కు చెందిన విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు. జిల్లాస్థాయిలో సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగంలో స్ప్రింగ్ బోర్డు అకాడమి విద్యార్థులు కె. మేఘన , ఎం. హర్షిత , కె. కీర్తి ప్రథమ స్థానాన్ని సాధించారు. అరుణోదయ పాఠశాలకు చెందిన టి. హిమబిందు, సయ్యద్ ఆర్సియా ద్వితీయ స్థానాన్ని సాధించారు. 'పర్యావరణము- సుస్థిరాభివృద్ధి ' అనే విభాగంలో స్ప్రింగ్ బోర్డు అకాడమి కి చెందిన అస్మ తభసుమ్ ప్రథమ స్థానాన్ని పొందారు. మూఢనమ్మకాలు- శాస్త్రీయ దృక్పథం అనే విభాగంలో సూర్య విద్యానికేతన్ కు చెందిన జె. సాయి మనోజ్ యాదవ్ ప్రథమ స్థానాన్ని సాధించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి స్వరూప రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగంలోని 51 ఏ (హెచ్) ఆర్టికల్ ప్రకారం ప్రతి పౌరుడు సైంటిఫిక్ టెంపర్ ను, మానవ వాదాన్ని, సంస్కరణాభిలాషను , ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఇది మనందరికీ శిరోధార్యం అన్నారు. రాజ్యాంగపు విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన పైన ఉందన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు మండ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ కూల్ డ్రింక్స్ మానేద్దాం... సహజపానియాలు తాగుదాం. అని పిలుపునిచ్చారు. కూల్ డ్రింక్స్ లో పోషక విలువలు ఉండవని, వీటిలోని క్యాలరీలు స్థూలకాయానికి దారితీస్తాయన్నారు. సహజ పానీయాలు తాగడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. నిమ్మరసం, కొబ్బరినీళ్లు, షర్బతు, రాగి గంజి, పుచ్చకాయ, సపోటా, బొప్పాయి మొదలైన పండ్ల రసాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయన్నారు. జన విజ్ఞాన వేదిక గిద్దలూరు డివిజన్ అధ్యక్షులు డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సైన్స్ అంటే రసాయనాలు, పరిశోధనలే కాదు. సువిశాలమైన సమాజము. మన చుట్టూ ఉన్న అనేక సమస్యలకు సైన్స్ తోనే పరిష్కారము లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విజేతలకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. ప్రైవేట్ పాఠశాలల మాజీ అధ్యక్షులు కె.రామిరెడ్డి, సూర్య విద్యా నికేతన్ కరస్పాండెంట్ డి.జి. బ్రహ్మానంద రెడ్డి, అరుణోదయ స్కూల్ కరస్పాండెంట్ జింకా చంద్రశేఖర్, స్ప్రింగ్ బోర్డ్ అకాడమి డైరెక్టర్ పి.మని చైతన్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# హార్ట్ సర్జరీ పేషంట్ కొరకు రక్త దానం చేసిన దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ సభ్యులు కాలే మనోజ్

**హైదరాబాదులోని కామినేని హాస్పిటల్లో నరసింహులు అనే పేషెంట్ కు ఏ ప్లస్ గ్రూపు రక్తం కావాలంటూ తెలియజేసిన పేషెంట్ బంధువులు.**

**స్పందించిన దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు లొక్కు శరత్ బాబు.**

**హైదరాబాదులో ఉన్న దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ సభ్యులు కాలే మనోజ్ ద్వారా బ్లడ్ డొనేట్ చేయించిన శరత్ బాబు.**

**ధన్యవాదాలు తెలిపిన నరసింహులు అతని కుటుంబ సభ్యులు.**



**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 2**

గుండె ఆపరేషన్ కు అవసరమైన రక్తాన్ని డొనేట్ చేయించి పేషెంట్ ప్రాణాలు కాపాడిన దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు లుక్కు శరత్ బాబును రక్త దానం చేసిన కాలే మనోజ్ ను పేషంట్ నరసింహులు అతని కుటుంబ సభ్యులు అభినందిస్తూ, ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాదులోని కామినేని ఆస్పత్రిలో పేషెంట్గా చేరిన నరసింహులు అనే వ్యక్తికి గుండె ఆపరేషన్ చేయవలసి ఉన్నదని అందువల్ల ఏ ప్లస్ గ్రూపు రక్తం అవసరమని అక్కడి డాక్టర్లు నరసింహులు బంధువులకు తెలియజేశారు .అయితే నరసింహులు బంధువులలో ఎవరికి కూడా ఏ ప్లస్ రక్తం లేకపోవడంతో నరసింహులు బంధువులు దాతల సహాయం కోరుతూ వాట్సప్ గ్రూపుల ద్వారా విజ్ఞప్తి చేశారు. అందుకు స్పందించిన కొమరోలు మండలం దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు లొక్కు శరత్ బాబు వెంటనే హైదరాబాదులో ఉన్న దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ సభ్యులు కాలే మనోజ్ కు సమాచారం అందించారు .ఆ మేరకు మనోజ్ కామినేని ఆసుపత్రికి వెళ్లి నరసింహులు ఆపరేషన్ కొరకు తన ఏ ప్లస్ గ్రూప్ రక్తాన్ని డొనేట్ చేశారు. దీనితో కాలే మనోజ్ ను దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు శరత్ బాబును నరసింహులు అతని కుటుంబ సభ్యులు బంధువులు అభినందిస్తూ, ధన్యవాదాలు తెలిపారు. అత్యవసర పరిస్థితులలో ఈ రోగికైన రక్తం అవసరమని తెలియజేస్తే తమ దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ద్వారా రక్తాన్ని డొనేట్ చేయుటకు ప్రయత్నిస్తామని, అంతేగాక దాతలు కూడా మానవత్వంతో తమ రక్తాన్ని డొనేట్గా చేసి రోగుల ప్రాణాలు కాపాడాలని శరత్ బాబు విజ్ఞప్తి చేశారు.

# మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని సారధ్యంలో దివాకరపురంకు తరలిన కోడిగుడ్లపాడు తెలుగు తమ్ముళ్లు



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్ ఏప్రిల్ 2**

కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ సారధ్యంలో పామూరు మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు తెలుగు తమ్ముళ్లు భారీ సంఖ్యలో దివాకరపురం తరలి వెళ్లారు. కరువు పీడిత, వలస బతుకులకు నిలయమైన కనిగిరి నియోజకవర్గంలో ఎడారిలో ఒయాసిస్ లా కీలకమైన పారిశ్రామిక అభివృద్ధికి అభివృద్ధి ప్రధాత కనిగిరి శాసనసభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కృషితో పునాది వేసేందుకు బుధవారం రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బాబు, రిలయన్స్ అధినేతలు బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య బ్రదర్స్, టిడిపి సీనియర్ నాయకులు అద్దంకి బాలనాగయ్య, తిరుపాలు, దారపనేని రాజేంద్రప్రసాద్, నరసింహనాయుడు, మానం రంజిత్ బ్రదర్స్, తిరివీధి చిన్న చెన్నయ్య, జంగిటి నాగయ్య, నూతంగి ఆదినారాయణ, బండారు వెంకయ్య, ఆలూరి రామయ్య, ఇర్ల చిర్రయ్య బ్రదర్స్, తాళ్లూరి పాములయ్య బ్రదర్స్, యేసు పోగు నాగయ్య బ్రదర్స్, తాళ్లూరి కన్నయ్య సన్స్, పెద్దన్న, చెనికల శ్రీనివాసులు, నాగేశ్వరరావు, పుల్లయ్య, చలకుర్తి నాగయ్య, ఇండ్ల చెరువు లక్ష్మయ్య, తదితర తూర్పు కోడిగుడ్లపాడు తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు.

# పాస్టర్ ప్రవీణ్ మృతికి నిరసనగా బేస్తవారిపేటలో ర్యాలీ

### ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేసిన పాస్టర్ల సంఘం సభ్యులు



**బెస్తవారిపేట,పెన్ పవర్ ఏప్రిల్ 3:**

రాజమండ్రిలో పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతికి నిరసనగా బేస్తవారిపేట పట్టణ మరియు మండలంలోని పాస్టర్లు, క్రైస్తవుల ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. స్థానిక సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ చర్చి నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు శాంతియూత ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీ ప్రారంభంలో ప్రవీణ్ కుటుంబానికి ఓదార్పు కలగాలని పాస్టర్ మహేష్ బాబు దేవుని ప్రార్థించారు.ఈ కార్యక్రమసువార్తికులు వేశపోగు భరణి మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ మృతిపై ఎన్నో అనుమానాలు ఉన్నాయని ప్రభుత్వం నిస్పక్షపాతంగా దర్యాప్తు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు, అనంతరం ఈ ప్రాంతంలో క్రైస్తవులపై ఈతరహా అమానుష దాడులు, హత్యలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ కు వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలోఫాదర్ గుర్రం జాన్ రంగయ్య ,తోటకూరి పీటర్,వేశపోగుబాలు,గంటెపోగు జోసెఫ్ నంది శామ్యూల్ ,బేస్తవారిపేట మండలంలోని క్రైస్తవ సోదర సోదరీమణులు మొదలైన వారు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# రూడ్ సెట్ లో టైలరింగ్ నందు ఉచిత శిక్షణ

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 02**

ఒంగోలు రూడ్ సెట్ సంస్థ లో ఏప్రిల్ 11వ తేదీ నుంచి 30 రోజుల పాటు ఉమెన్స్ టైలరింగ్ నందు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు డైరెక్టర్ పి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఈ శిక్షణకు ఉమ్మడి ప్రకాశం జిల్లా గ్రామీణ ప్రాంతాలకు చెంది ఉండి ఆధార్ కార్డ్, రేషన్ కార్డు కలిగి ఉన్న వారు అర్హులని తెలిపారు. శిక్షణ కాలం లో భోజనం, వసతి ఉచితంగా కల్పించబడునని తెలిపారు. మరిన్ని వివరాలకు మరియు నమోదు కొరకు ఈ నంబర్ ను 8309915577 సంప్రదించాలన్నారు.

# 83 బిజీ టు పత్తి ప్యాకెట్ల విత్తనముల అమ్మకాలు నిలుపుదల



**అర్ధవీడు, పెన్ పవర్, ఏప్రిల్ 2**

మండలంలోని పాపనేనిపల్లి గ్రామంలోని ఇమ్రాన్ ట్రేడర్స్ విత్తనాములు షాపును మండల వ్యవసాయ అధికారి ఎస్కే మహమ్మద్ మరియు సహాయ వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్ ఆకస్మికంగా బుధవారం తనఖీ చేయడం జరిగినది. అందులో భాగంగా 83 ప్యాకెట్ల బిజీ టు పత్తి విత్తనంలను షాప్ లో గమనించి వాటికి సంబంధించిన వివరములు స్టాక్ రిజిస్టర్లు గాని బిల్ బుక్ లో గాని నమోదు చేయ నందు వల్ల రూ 71, 700లు విలువ గల 83 ప్యాకెట్ల విత్తనములను అమ్మకాలను నిలుపుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు రైతులకు కొన్ని సూచనలు చేయడం జరిగింది. విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు బిల్లు కచ్చితంగా తీసుకోవాలని ఎవరైనా డీలర్లు ఇవ్వని పక్షంలో మండల వ్యవసాయ అధికారికి గాని లేదా సహాయ వ్యవసాయ సంచాలకుల వారికి తెలియజేసి అట్లయితే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# డాక్టర్ గీతకు శుభాకాంక్షలు తెలిపిన మువ్వల



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 2**

స్థానిక ప్రముఖ మహిళా డాక్టర్ స్వర్ణ గీతకు బిజెపి సీనియర్ నాయకులు, పొదిలి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ మువ్వల పార్థసారథి శుభాకాంక్షలు తెలియజేశారు డాక్టర్ స్వర్ణ గీత రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యురాలిగా నియమితులయ్యారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం నాడు మువ్వల పార్థసారథి స్థానిక గీతా నర్సింగ్ హోమ్ లోని స్వర్ణ గీతను కలసి ప్రత్యేకంగా అభినందించారు భవిష్యత్తులో స్వర్ణ గీత మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు

# ఎస్సీ, ఎస్టీ భూములలో పెదలాటిరిఫి పెత్తందారులు అక్రమంగా రోడ్డు వేయడాన్ని నివారించండి.

## సబ్ కలెక్టర్ కు సీపీఎం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేసిన గిరిజనులు

**గుడ్లూరు, పెన్ పవర్, ఏప్రిల్ 02 :**
మండలంలోని చినలాటరిఫి పంచాయతీలోని పెదలాటిరిఫి ఎస్సీ, ఎస్టీ భూములలో పెత్తందారులు అక్రమంగా రోడ్డు వేయడాన్ని, నిరసిస్తూ, కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ కు సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో గిరిజనులు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దళిత మహిళలు మాట్లాడుతూ 2008లో ప్రభుత్వం సర్వే నెంబర్ 287లో, ఎస్సీ ఎస్టీలకు, 20 మందికి, ఒక్కొక్కరికి 90 సెంట్లు చొప్పున భూమి పంపిణీ చేశారని, అందులో పంటల పండించుకొని జీవించుచున్నామన్నారు. ప్రస్తుతం ఈ భూముల మీద కన్ను వేసిన కొందరు గ్రామపెత్తందార్లు సోమినేని రవి, మువ్వా మల్లికార్జున, మువ్వా శోభన్ బాబు, ఉప్పుటూరి నారాయణ, అర్ధరాత్రి ఆ భూములలో అక్రమంగా రోడ్డు వేసారని, సబ్ కలెక్టర్ కు విన్నవించుకున్నామని అన్నారు. మా భూములలో మీరెందుకు రోడ్డు వేస్తున్నారని అడిగినందుకు, మాపై దౌర్జన్యం చేసి, భయభ్రాంతులకు గురిచేసి, మీకు దిక్కున చోట చెప్పుకోండని బెదిరించారని వారు తెలిపారు. ఇక గత్యంతరం సబ్ కలెక్టర్ కు విన్నవించుకుంటున్నామని, మాకు న్యాయం చేయమని మహిళలు వేడుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం గుడ్లూరు ఏరియా కమిటీ కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గుడ్లూరు మండలంలో పట్టాలు పేదల చేతుల్లో, భూములు దళితుల చేతుల్లో ఉన్నాయని, వీటిపై రెవెన్యూ అధికారులకు ఎన్నిసార్లు అర్జీలు ఇచ్చిన ఫలితం మాత్రం





కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్క గుడ్లూరు మండలంలోని ఎస్సీ, ఎస్టీ భూములు అన్యాక్రాంతం అయ్యాయని, 75 సంవత్సరాల స్వతంత్ర భారతంలో గిరిజనులు దళితులకు దక్కిన న్యాయం ఏమిటంటే, పేదోళ్ల భూములు పెద్దోళ్ళకి ఇవ్వటమేనా అని ఆయన ప్రశ్నించారు. చినలాటరిపి పంచాయతీలో, దళిత గిరిజన భూములు బెదిరించి, ఆక్రమించుకున్న ఘటనలు ఉన్నాయని, ప్రభుత్వం వెంటనే అన్యాక్రాంతమైన భూములను స్వాధీనపరచుకొని, పేదలకు పంపిణీ చేయాలని సిపిఎం ఏరియా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళితుల భూముల్లో అక్రమంగా రోడ్డు వేసిన, పెత్తందారులపై చర్య తీసుకోవాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరిక చేశారు. ఈ సందర్భంగా వినతి పత్రం ఇచ్చిన అనంతరం, సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ మాట్లాడుతూ, ఆ భూముల జోలికి వారురారని, మీ భూములను మీరు సాగు చేసుకోవచ్చని దళిత మహిళలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పచ్చ రాజేశ్వరి, మల్లికార్జున, కన్నె మాలకొండయ్య, కన్య వెంకటరమణమ్మ, తలపల చెంచమ్మ, పొట్లూరి రమణమ్మ, కే.మాలకొండమ్మ, తలపల శీను, పుల్లమ్మ, కొండమ్మ, ఆత్మకూరు అంకమ్మ, విజయమ్మ, నారాయణమ్మ, లక్ష్మీ నరసమ్మ, సిసింద్రీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాంగణ ఎంపికలో శ్రీ హర్షిణి విద్యార్థులు ఎంపిక



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 02**
శ్రీహర్షిణి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో బుధవారం నాడు దివిస్ కంపెనీ వారి ప్రాంగణ ఎంపికలు జరిగాయి. ఈ ఎంపికలలో 3.16 లక్షల ప్యాకేజీ తో మొత్తం 12 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన కార్యక్రమంలో కళాశాల చైర్మన్ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కేవలం డిగ్రీ మాత్రమే కాకుండా డిగ్రీతో పాటు క్యాంపస్ ప్లేస్మెంట్స్ ను కూడా నిర్వహిస్తున్న ఏకైక విద్యాసంస్థ శ్రీ హర్షిణి అని తెలియజేశారు. దీనికి కారణం కళాశాల స్థాపించిన మొదటి సంవత్సరం నుండి కేవలం డిగ్రీ మాత్రమే కాకుండా డిగ్రీ చేరిన విద్యార్థికి కాంపిటేటివ్ ఎగ్జామ్స్ దృష్టిలో ఉంచుకొని, క్యాంపస్ ప్లేస్మెంట్స్ కు కావలసిన అర్థమెటిక్, రీజనింగ్, సాఫ్ట్ స్కిల్స్ మొదటి సంవత్సరం నుండి డిగ్రీ విద్యార్థులకు ఉచితంగా నేర్పించడం జరుగుతుందని తెలియజేశారు. ఎంపిక కాబడిన విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గోరంట్ల కవిత, ప్రిన్సిపల్ దాది ఆంజనేయులు, పీజీ కో-ఆర్డినేటర్ శ్రీనివాస రెడ్డి, ఏవో ర్యాంకర్ శ్రీనివాసరావు, క్యాంపస్ ఇంచార్జ్ ధీరీష్ పవిత్ర క్యాంపస్ ఇన్చార్జి ప్రతాప్, శంకర్, ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# తాగునీటి సమస్య తీర్చిన సర్పంచ్



**పుల్లలచెరువు పెన్ పవర్ ఏప్రిల్ 2**
పుల్లల చెరువు మండలం చాపల మడుగు పంచాయితీ సీ కొత్తపల్లి గ్రామంలో నీటి సమస్య అధికంగా ఉండటంతో యర్రగొండపాలెం నియోజకవర్గం ఎమ్మెల్యే తాటి పర్తి చంద్రశేఖర్ ఆదేశాల మేరకు చాపల మడుగు సర్పంచ్ సత్తి రెడ్డి తన సొంత నిధులతో డీప్ బోర్ వేయించి తాగునీటి సమస్యను పరిష్కరించారు. తమకు తాగునీటి సదుపాయం కల్పించాలని ఇటీవల సీ కొత్తపల్లి గ్రామస్థులు ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ దృష్టికి తీసుకెళ్లగా, ఈ విష యాన్ని దృష్టిలో పెట్టుకుని సీ కొత్తపల్లి గ్రామంలో తాగునీటి సదుపాయం కల్పించేందుకు చాపల మడుగు సర్పంచ్ సత్తిరెడ్డితో మాట్లాడి బోరు వేయించారు. దీంతో గ్రామస్థుల ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కి, చాపల మడుగు సర్పంచ్ సత్తిరెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే, సర్పంచ్ సత్తి రెడ్డి చేసిన ఉపకారం ఎన్నడూ మరువలేనిదని వారు అన్నారు. కార్యక్రమంలో గ్రామ వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాజుపాలెం లోని కేజీబీవీలో ఆరవ తరగతి, ఇంటర్ ఫస్టియర్ లో ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవాలి

***విద్యార్థినులు దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా చేసుకోవాలి.***

***ఈనెల 11వ తేదీల్లోగా దరఖాస్తులు చేసుకోవాలి.***

***రాజుపాలెం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ఎస్ఓ రోజ్ సులోచన.***



**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 2**
కొమరోలు మండలం రాజుపాలెం లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఆరవ తరగతి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం లో ప్రవేశం కొరకు విద్యార్థినిలు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ రోజ్ సులోచన తెలిపారు. ఆసక్తి గల విద్యార్థినులు ఈనెల 11వ తేదీలోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ఆమె చెప్పారు. డ్రాప్ ఔట్స్ ,అనాధలు, సింగిల్ పేరెంట్స్ ఎస్సీ ఎస్టీ బీసీ బీపీఎల్ విద్యార్థినులకు ప్రవేశం కల్పించడంలో మొదటి ప్రాధాన్యత ఇస్తామని ఆమె చెప్పారు. ఆరవ తరగతి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం కోర్సుల ప్రవేశం అనంతరం 7,8,9తరగతుల లో మిగిలిపోయిన సీట్లను భర్తీ చేస్తామని, ఆసక్తిగల విద్యార్థినిలు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని, లేదా బాలికలు తమ వివరాలను తమ విద్యాలయానికి వచ్చి అందజేసినచో వాటి ఆధారంగా తామే ఆన్లైన్లో అప్లై చేయిస్తామని ఆమె తెలిపారు ఇందుకు గాను స్టూడెంట్ ఆధార జిరాక్స్, తల్లిదండ్రుల ఆధార జిరాక్స్, స్టూడెంట్ పాస్పోర్ట్ సైజు ఫోటో, రేషన్ కార్డు జిరాక్స్ కాపీలను అందజేయవలసి ఉంటుందని ఆమె తెలిపారు.

# రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రమాణస్వీకారం చేసిన జనిగర్ల నాగరాజు

## నాగరాజుకు అభినందనలు తెలిపిన పలువురు ప్రముఖులు.

## ఎమ్మెల్యే ఐ.ఎన్.ఆర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన నాగరాజు.





**గుడ్లూరు, పెన్ పవర్, ఏప్రిల్ 02:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ గా గుడ్లూరు మండలం అమ్మవారిపాలెం గ్రామానికి చెందిన జనిగర్ల నాగరాజు బుధవారం ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఆంధ్రప్రదేశ్ యాదవ సంక్షేమ మరియు అభివృద్ధి సంస్థ చైర్మన్ మరియు డైరెక్టర్స్ ప్రమాణ స్వీకార మహోత్సవం తుమ్మలపల్లి కళాక్షేత్రం, విజయవాడ నందు జరిగినది. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఛైర్మన్ మరియు డైరెక్టర్ల చేత రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి, టీడీపీ సీనియర్ నాయకులు అచ్చెన్నాయుడు ప్రమాణస్వీకారం చేయించారు. ప్రమాణ స్వీకారం అనంతరం యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ జనిగర్ల నాగరాజు మాట్లాడుతూ నా విజయంలో, నా ఎదుగుదలలో నన్ను వెన్నంటి తట్టి, నాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ మరియు ముఖ్యంగా కందుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఈ సంధర్భంగా పలువురు సీనియర్ నాయకులు నాగరాజుకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖ మాత్యులు కింజరపు అచ్చంనాయుడు, ఆంధ్రప్రదేశ్ గృహ నిర్మాణ శాఖ మంత్రి గొలుసు పార్ధసారథి, ఆంధ్రప్రదేశ్ బీసీ వెల్ఫేర్ మంత్రి సవితమ్మ, ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి, కేంద్ర మాజీ మంత్రివర్యులు పనబాక లక్ష్మీ, టీటీడీ బోర్డు డైరెక్టర్ జంగా కృష్ణమూర్తి, మాజీ పార్లమెంటు సభ్యులు, ఆంధ్రప్రదేశ్ ఆర్టీసీ చైర్మన్ కొనకల్ల నారాయణ మరియు కందుకూరు నియోజకవర్గం నుండి కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు రూరల్ మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, వలేటివారిపాలెం మండల అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహ మరియు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ని వీక్షించిన.. కదిరి పార్థసారథి



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 2**
శీలంవారిపల్లె గ్రామంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా జరుగుతున్న 22వ ఆర్.సి.సి క్రికెట్ టోర్నమెంట్ ని బుధవారం కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ%ఇ% కరస్పాండెంట్ కదిరి పార్థసారథి వీక్షించారు. ఈ సందర్భంగా కదిరి పార్థసారథి మాట్లాడుతూ క్రీడలలో గెలుపు ఓటములు సహజమని క్రీడలు ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని దూరప్రాంత క్రీడాకారులకు వసతులు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కె వి యన్ ఎల్ ప్లస్ కళాశాల ఛైర్మెన్ ఇరగని చలపతి రావు,మాజీ ఎంపీటీసీ మునగల నారాయణ రెడ్డి,నున్నా నారాయణ,ఓబులేసు ఆర్.సి.సి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలి

**- ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బి.ఆర్ గౌస్**



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 02**
గత కొన్ని నెలలుగా కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఈ రాష్ట్రంలో ఉన్న ముస్లిం ప్రజలు తీవ్రంగా నిరసనలు వ్యక్తం చేస్తున్నప్పటికీ వాటిని పరిగణనలోకి తీసుకోకుండా, ఈరోజు పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లుకు మద్దతు ఇవ్వాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయం తీసుకోవడం పట్ల ముస్లింల మనోభావాలు ఘోరంగా దెబ్బతిన్నాయని, ఈ చర్యకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ లోని ముస్లిం సమాజానికి క్షమాపణ చెప్పాలని ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ బి.ఆర్ గౌస్ డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ముస్లింల పక్షపాతిగా ఉంటానని ముస్లింలకు న్యాయం చేస్తానని కల్లబొల్లి కబుర్లు చెప్పి ఇప్పుడు ముస్లింల హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో వక్ఫ్ సవరణ బిల్లును ప్రవేశ పెడుతుంటే కనీస సవరణలు కూడా కోరకుండా బిల్లుకు బేషరతుగా తెలుగుదేశం పార్టీ మద్దతు ఇవ్వడం పట్ల గౌస్ మండిపడ్డారు. ఈ విధానాలను కొనసాగిస్తూ పోతే ,గత ప్రభుత్వ హయాంలో బిజెపి ప్రవేశపెట్టిన ప్రతి బిల్లుకు మద్దతునిచ్చిన వైఎస్ఆర్సిపి కి పట్టిన గతే మరల టిడిపికి పడుతుందని గౌస్ హెచ్చరించారు. ముస్లింలకు రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను హరించడానికే వక్ఫ్ సవరణ బిల్లు అని, ముస్లింల మనోభావాలు దెబ్బతీయడమే మోడీ అజెండా అని, మైనారిటీల ప్రయోజనాలను దెబ్బతీసే బిల్లుకు టీడీపీ, జనసేన మద్దతు తెలపడం దారుణం అని గౌస్ అన్నారు. ఈ చర్యతో తెలుగుదేశం పార్టీ సెక్యులర్ ముసుగు తొలిగింది అని గౌస్ అన్నారు.

# 12 వ వేతన సవరణ కమిషన్ ను నియమించాలి

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 02**
30 శాతం ఐఆర్ ప్రకటించి 12వ వేతన సవరణ కమిషన్ ను తక్షణమే నియమించాలని ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ సభ్యులు చెన్నుపాటి మంజుల ప్రభుత్వాన్ని కోరారు. ఫ్యాప్టో ప్రకాశం జిల్లా ఆధ్వర్యంలో బుధవారం ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి జిల్లా ఫ్యాప్టో చైర్మన్ కే.ఎర్రయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చెన్నుపాటి మంజుల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి వేతన సవరణ జరుగుతుందని తెలిపారు. ఇప్పటికీ 11 సార్లు వేతన సవరణ జరిగిందని, 11వ వేతన సవరణ ముగిసి 21 నెలల అయినప్పటికీ 12వ వేత వేతన సవరణ కమిషన్ వేయకపోవడం ఉద్యోగులలో నిరాశ నెలకొల్పబడినది అన్నారు. సిపిఎస్,జిపిఎస్ లను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని వర్తింపు చేయాలని కోరారు, 2003 డీఎస్సీ వారికి కేంద్ర ప్రభుత్వ మెమో 57 ద్వారా పాత పెన్షన్ విధానాన్ని వర్తింప చేయాలని, 11వ పిఆర్సి బకాయిలను ,డిఏ , సరెండర్ లీవ్,రిటైర్మెంట్ బెనిఫిట్స్ను తక్షణమే చెల్లించాలి ఆమె డిమాండ్ చేశారు. 70 సంవత్సరాల వయస్సు దాటిన పెన్షనర్సకు 10 శాతం ,75 సంవత్సరాలు దాటిన వారికి 15% అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్లు అమలు చేయాలని, పంచాయతీ రాజ్ యాజమాన్యంలో కారుణ్య నియామకాలు తక్షణమే చేపట్టాలని, ప్రభుత్వ పంచాయతీరాజ్ ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీసు రూల్స్ కు సంబంధించిన 72 ,73 ,74 జీవోలను అమలు చేయాలని ఆమె కోరారు. 117 జీవోను రద్దుపరిచి ఆంగ్ల మాధ్యం తో పాటు తెలుగు మాధ్యమాన్ని కూడా అమలు చేయాలని ,ఉపాధ్యాయుల పదోన్నతుల సీనియర్ జాబితాలో ఉన్న తప్పు తడకలు సవరించి మెరిట్ కం రోస్టర్ ప్రకారము రీ ఆర్గనైజ్ చేయాలని , బదిలీలకు సంబంధించి బాలికల ఉన్న పాఠశాలలో మహిళా ఉపాధ్యాయులు మాత్రమే నియమించాలని, 50 సంవత్సరాలు అనే



నిబంధన తొలగించి ఉన్న వారిని కూడా బదిలీ చేయాలని కోరారు. మెడికల్ రియంబర్స్మెంట్ బిల్స్ ను సత్వరమే పరిష్కరించాలని, జిడ్పిపిఎఫ్ లోన్స్ ,క్లోజర్స్ విషయంలో సిఎఫ్ఎంఎస్ పంపుట్లో ఉన్న జాప్యాన్ని తొలగించాలని కోరారు. ఎస్ఎస్సీ స్పాట్ నుంచి 60 సంవత్సరాల వయసు దాటిన వారికి ఆర్డర్స్ పంపారని అలాంటి వారిని సంబంధిత హెడ్మాస్టర్ రిలీవ్ చేయరాదని తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమానికి ఫ్యాప్టో సెక్రటరీ జనరల్ ఎస్ఎండి రఫీ ,ఫ్యాప్టో ప్రకాశం జిల్లా నాయకులు వి .మాధవరావు ,డి. జయ రావు, వై .వెంకట్రావు , ఎస్.కె .అబ్దుల్ హై .వి. జనార్దన్ రెడ్డి ,బి. వెంకట్రావు , రాష్ట్ర సంఘ బాధ్యులు కే .శ్రీనివాసరావు ,చల్లా శ్రీనివాసులు, పి. వెంకట్రావు, జీవీకే కీర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్సిసి వార్షికోత్సవం దొనకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో





**దొనకొండ ఏప్రిల్ 2 పెన్ పవర్**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఈరోజు స్పోర్ట్స్ మరియు ఎన్సిసి వార్షికోత్సవం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఎన్ సాంబశివరావు గారు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు మరియు కెనరా బ్యాంక్ మేనేజర్ వెంకటేశ్వర గారు బిసి హాస్టల్ వార్డెన్ సురేష్ గారు అతిథులుగా పాల్గొన్నారు ముఖ్యంగా పాఠశాలలో సంవత్సర కాలంలో నీ క్రీడాకారులు పాల్గొన్న క్రీడాల గురించి మరియు వారు సాధించిన పథకాల గురించి పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కె నర్సింహారావు వివరించారు ఈ సంవత్సరం దొనకొండ పాఠశాల నుంచి 47 క్రీడాంశాలలో బాల బాలికలు పాల్గొన్నట్లుగా మరియు ఐదుగురు విద్యార్థులు జాతీయస్థాయిలో జరిగిన పోటీల్లో పాల్గొన్నట్లుగా తెలియజేశారు అంతేకాకుండా ఈ సంవత్సరం దొనకొండ పాఠశాలకు స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సలెన్సీ అవార్డును పాఠశాల విద్యాశాఖ ఎంపిక చేయటం జరిగింది జిల్లాలోని క్రీడారంగంలో ద్వితీయ స్థానం సాధించినట్లు తెలియజేశారు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నరసింహారావును జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక అవ్వడం జరిగింది పాఠశాల నుంచి విద్యార్థులు రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో పాల్గొనటం పాఠశాలకు మంచి పేరు రావడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారు తెలియజేశారు. పాఠశాలల్లో ఎన్సిసి యూనిట్ ప్రారంభించి మొదటి బ్యాచ్ ఏ సర్టిఫికెట్ కోర్సు పూర్తి చేసుకున్నట్లుగా ఎన్సిసి కేర్ టేకర్ నరసింహారావు తెలియజేశారు ఇప్పుడు పాఠశాలలో సంవత్సరానికి 100 క్యారెట్స్ ట్రైనింగ్ తీసుకోవచ్చని తెలిపారు ఎన్సిసి ఉన్నత విద్యకి ఉద్యోగానికి విద్యార్థి క్రమశిక్షణకు ఉపయోగమని మండల విద్యాశాఖ అధికారి తెలియజేశారు ప్రాముఖ్యత గురించి వివరించారు వ్యాయామ ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల క్రీడా మరియు ఎన్సిసి ప్రగతిలో సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా అభినందనలు తెలిపారు మరియు వారికి శ్యాలువాలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు ఇలా క్రీడ వార్షికోత్సవం నిర్వహించడం ఎంతో నీతినీయమని గ్రామస్తులు కొనియాడారు.

## చిమిడితిపాడులో చిత్తారి మాలకొండయ్య పెద్దకర్మ కు హాజరైన టీడీపీ ప్రముఖులు, నాయకులు



**గుడ్లూరు, పెన్ పవర్, ఏప్రిల్ 02:**

మండలంలోని చిమిడితిపాడు గ్రామ మాజీ సర్పంచ్, జిల్లా టీడీపీ బీసీ సెల్ మాజీ నాయకులు చిత్తారి మల్లికార్జున తండ్రి చిత్తారి మాలకొండయ్య పెద్దకర్మ కు టీడీపీకి చెందిన పలువురు ప్రముఖులు, నాయకులు హాజరై మాలకొండయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో కొంత సమయం ముచ్చటించి, వారికి ధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టెలికాం బోర్డ్ అడ్వైజరీ కమిటీ సభ్యులు గుర్రం మాల్యాద్రి, చుండూరి ప్రసాద్ మరియు మండల కేంద్రంతో పాటు మండల పరిధిలో ఉన్న అన్నీ గ్రామాల మండల నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు, స్థానిక గ్రామస్తులతో పాటు పలు గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## విశ్వబ్రాహ్మణ సంక్షేమానికి ప్రభుత్వం గట్టి కృషి చేయాలి

**జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు శ్రీనివాసాచారి**



**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 2**

విశ్వబ్రాహ్మణ సంక్షేమానికి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసాచారి కోరారు బుధవారం నాడు పట్టణంలోని వుడ్ కాంప్లెక్స్ ఏరియాలో కార్పెంటర్లకు వృత్తి పట్ల అవగాహన కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీనివాస చారి మాట్లాడుతూ కార్పెంటర్లు తమ వృత్తి పట్ల నిబద్ధత తో వ్యవహరించాలన్నారు కార్పెంటర్లు వుడ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసుకొని రాయితీతో కూడిన విద్యుత్ సౌకర్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు ప్రభుత్వం విశ్వబ్రాహ్మణ కార్పెంటర్ల కు వృత్తిపరంగా చేయూతనందిం చి ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు 50 సంవత్సరాలు నిండిన బీసీ కులాల చేతి వృత్తిదారులందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలాగే విశ్వబ్రాహ్మణులు తమ వృత్తిని నిర్వహించుకునేందుకు విశ్వబ్రాహ్మణ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి సబ్సిడీతో కూడిన రుణాలను అందించాలని శ్రీనివాసాచారి కోరారు కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా కార్యదర్శి పి సుధాకర్, జిల్లా యూత్ అధ్యక్షులు టి జనార్ధన చారి, రాష్ట్ర నాయకులు పి బ్రహ్మానందం, పట్టణ కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్ శేఖర చారి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ న్యాయవాదిగా షేక్ షబ్బీర్

**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 2**



పొదిలి జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ప్రభుత్వ న్యాయవాదిగా షేక్ షబ్బీర్ నియమితుల య్యారు ఈ మేరకు జిల్లా కలెక్టర్ తమీం అన్సరియా నుండి ఆయన బుధవారం నాడు నియామకపు ఉత్తర్వులు అందుకున్నారు పట్టణంలో షబ్బీర్ దాదాపు 25 ఏళ్లుగా న్యాయవాదిగా స్థానిక జూనియర్ సివిల్ కోర్టులో సేవలు అందిస్తున్నారు ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు జిల్లాలో అందరికీ సుపరిచితులైన షేక్ షబ్బీర్ ప్రభుత్వ న్యాయవాదిగా నియామకం కావడం పట్ల పలువురు న్యాయవాదులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, పుర ప్రముఖులు, ప్రజలు అభినందనలు తెలిపారు షబ్బీర్ ప్రభుత్వ న్యాయవాదిగా స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో మూడు సంవత్సరాల పాటు సేవలు అందించనున్నారు ఈ సందర్భంగా ప్రభుత్వ న్యాయవాదిగా నియమితులైన షబ్బీర్ మాట్లాడుతూ తన వృత్తి ధర్మాన్ని ఎటువంటి లోపాలు లేకుండా నిర్వర్తిస్తానని చెప్పారు ప్రభుత్వ న్యాయవాదిగా నియమితులయ్యేందుకు సహకరించిన మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, పొదిలి మండల, పట్టణ టిడిపి నాయకులకు షబ్బీర్ తన కృతజ్ఞతలు తెలియజేశారు.

# గ్రామాలలో శాంతి భద్రత పరిరక్షణ కై అప్రమత్తంగా ఉండాలి

**గ్రామాలలో జరుగుతున్న ఆస్తి తగాదాలు, చిన్న చిన్న ఘర్షణలు మత కలహాలు, అసాంఘిక కార్యకలాపాలు తదితర వాటిపై దృష్టి సారించాలి. -ఖచ్చితమైన సమాచారంతో తనకు సకాలంలో తెలియజేయాలి. గ్రామ సచివాలయ మహిళా పోలీసుల సమీక్ష సమావేశం లో కొమరోలు ఎస్సై నాగరాజు.**




**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 2**

గ్రామాలలో జరుగుతున్న ఆస్తి తగాదాలు, చిన్నచిన్న ఘర్షణలు , మతకలహాలు, అసాంఘిక కార్యకలాపాలు తదితరు వాటిపై అనునిత్యం దృష్టి సారిస్తూ ఖచ్చితంగా సమాచారం సేకరించాలని కొమరోలు ఎస్సై జె. నాగరాజు గ్రామ సచివాలయాల మహిళా పోలీసులను ఆదేశించారు. బుధవారం కొమరోలు పోలీస్ స్టేషన్ లో గ్రామ సచివాలయాల మహిళా పోలీసులతో సమీక్ష సమావేశం నిర్వహించారు .ఆ సందర్భంగా ఎస్సై నాగరాజు మాట్లాడుతూ గ్రామాలు ప్రశాంత వాతావరణంలో ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్ ఆశయమని అన్నారు. గ్రామాలలో తరచుగా ఆస్తి తగాదాలు, కుటుంబ తగాదాలు, జరుగుతుంటాయని, వాటితో పాటు ప్రజలు చిన్న చిన్న విషయాలను కూడా పెద్దవిగా చేసుకుని ఘర్షణలకు, తగాదాలకు పాల్పడుతూ ఉంటారని తెలిపారు. అలాంటి వాటి గురించి కష్టమైన సమాచారం సేకరించి సకాలంలో తమకు తెలియజేయాలని కోరారు. గ్రామాలలో ఆన్లైన్ బెట్టింగ్లు, ఆన్లైన్ గేమ్లు ,పేకాట, కోడి పందాలు ,తదితర జూదాలు, మహిళలపై వేధింపులు ,నాటు సారా తయారీ, విక్రయాలు, అసాంఘిక కార్యకలాపాలు తదితర వాటి ముందస్తు సమాచారం సేకరించి తెలియజేయాలని, తద్వారా ప్రారంభంలోనే అలాంటి వాటిని సమూలంగా నివారించే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రజలతో ముఖ్యంగా మహిళలు, యువతులతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ ,వారి జీవన విధానంపై దృష్టి సారిస్తూ ఉండాలన్నారు. బాల్య వివాహాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గ్రామాలలో శాంతి భద్రతలను పరిరక్షిస్తూ, ప్రజలు తగాదాలు ఘర్షణలకు దూరంగా ఉంటూ అభద్రతాభావానికి గురి కాకుండా సుఖమయ జీవితం గడపాలనే ఆశయంతో ప్రభుత్వం గ్రామ సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రతి గ్రామ సచివాలయానికి ఒక మహిళా పోలీసులు నియమించిందని, అందువల్ల మహిళా పోలీసులు తమ విధులను నిర్లక్ష్యం చేయకుండా, చిత్తశుద్ధితో అంకితభావంతో విధులను నిర్వర్తిస్తూ ప్రభుత్వ లక్ష్యాన్ని, ప్రకాశం జిల్లా ఎస్పీ ఆర్ దామోదర్ ఆశయాన్ని నెరవేర్చాలని ఎస్సై నాగరాజు మహిళా పోలీసులను కోరారు. ఆ కార్యక్రమంలో చింతలపల్లి, కొమరోలు 2,కొమరోలు 3,సూరవారిపల్లి ,రాజుపాలెం, అల్లినగరం, ఎడమ కళ్ళు, బ్రాహ్మణపల్లె ,తంబళ్లపల్లె గ్రామ సచివాలయాల మహిళా పోలీసులు విద్యా భవాని ,శిరీష, శివలక్ష్మి, చంద్రకళ ,కాసింబి, సౌమ్య, శ్రీలత, అనూష, ఖైరున్ బి , తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో ప్రేమోన్మాది దాడిలో మహిళ మృతి దురదృష్టకరం

***ఘటన జరిగిన 3 గంటల్లోనే నిందితుల అరెస్టు, మహిళల రక్షణ పట్ల మా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనం – మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి***

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 02**



విశాఖలో ప్రేమోన్మాది దాడిలో మహిళ మృతి, యువతి గాయపడిన ఘటన దురదృష్టకరమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఈ మేరకు బుధవారం నాడు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ..ఘటన జరిగిన 3 గంటల్లోనే నిందితులను అరెస్టు చేశాం. మహిళల రక్షణ పట్ల మా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనం. ఘటన జరిగిన వెంటనే విశాఖ జిల్లా ఇన్చార్జి మంత్రిగా నేను, హోంమంత్రి సీపీతో మాట్లాడి చర్యలకు ఆదేశించాం. ఈ ఘటనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. దాడిలో గాయపడిన యువతికి కార్పొరేట్ హాస్పటల్లో మెరుగైన వైద్యం అందిస్తున్నాం. వైసిపి పాలనలో మహిళలపై దాడులు దౌర్జన్యాలు, అఘాయిత్యాలు నిత్య కృత్యం. గత ఐదేళ్లలో మహిళలపై దాడులు, దౌర్జన్యాలు జరగని రోజు ఏదైనా ఉందా ? లేని దిశ చట్టంతో మహిళలను మోసం చేసింది మీరు కాదా జగన్ ? జగన్ కి చేతనైతే ప్రభుత్వానికి సలహాలు ఇవ్వాలి తప్ప విమర్శలు చేయడం సరికాదని, మహిళల రక్షణ, భద్రత విషయంలో కూటమి ప్రభుత్వం రాజీపడే ప్రసక్తే లేదని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్పష్టం చేశారు.

## సీఎం చంద్రబాబు పర్యటన విజయవంతం పై ధన్యవాదాలు - ఎమ్మెల్యే ఏలూరి



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 02**

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదల సేవలో కార్యక్రమంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ లో భాగంగా చిన్నగంజాం మండలం పెద్దగంజాం పంచాయతీ పరిధిలోని కొత్త గొల్లపాలెంలో సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన విజయవంతం పట్ల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తూ పేదల సేవలో భాగంగా పెన్షన్ల పంపిణీ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రత్యేక శ్రద్ధ చూపి పర్చూరు నియోజకవర్గంపై వరాల జల్లు కురిపించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కుటుంబ పెద్దగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా తొలిసారి పర్చూరు నియోజకవర్గంలో అధినేత చంద్రన్న పర్యటనను క్రమశిక్షణతో విజయవంతం చేసిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.అలాగే పి4 కార్యక్రమంలో భాగంగా అధినేత పిలుపుతో కదలి వచ్చిన బంగారు కుటుంబం, మార్గదర్శులకు ,పర్యటనను ఎక్కడా కూడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతం చేసిన జిల్లా అధికారులు, పోలీస్ శాఖకు ఎమ్మెల్యే ఏలూరి ధన్యవాదాలు తెలిపారు.




## 4న మండల సర్వసభ్య సమావేశం

**పొన్నలూరు పెన్ పవర్ ఏప్రిల్ 2**

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 4వ తేదీన మండల సర్వే సభ్యసమావేశం నిర్వహించడం జరుగుతుంది అని ఎంపీడీఓ బి సుజాత ఒక ప్రకటనలో తెలిపారు. కావున మండలంలోని అధికారులు తమ తమ గ్రామాలలోని పూర్తి సమాచారం తో రావాలని కోరారు.మండలంలోని అధికారులు ఎంపీటీసీ లు జడ్పిటిసి ఆయా గ్రామాల సర్పంచ్ లు హాజరు కావాలని కోరారు.

## ట్రాక్టర్ బోల్తా ఒకరు మృతి


**పొన్నలూరు పెన్ పవర్ ఏప్రిల్ 2**

మండలంలోని ముత్తరాసుపాలెం గ్రామం నుండి ముప్పాళ్ళ పోవు రోడ్డులో ట్రాక్టర్ బోల్తా పడటం జరిగిందని ఎస్సై కె అనూక్ తెలిపారు. వివరాలు ప్రకారం ట్రాక్టర్ బోల్తా పడటంతో ముత్తరాసుపాలెం గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ లేతవడ్ల రామకృష్ణ అతని తోటి సర్వేపల్లి వెంకట్రావు అను ఇద్దరకు బాగా గాయాలైనట్లు వారితో ఉన్న అదే గ్రామానికి చెందిన సర్వేపల్లి వెంకట్రావు తండ్రి వెంకయ్య అను అతనికి బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే చనిపోయినట్లు అంతట మృతుడి యొక్క కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు ఇచ్చారని తెలిపారు. పొన్నలూరు పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ బి. మాలకొండయ్య ఘటనాస్థలాన్ని సందర్శించి అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు మిగిలిన ఇద్దరిని కూడా కందుకూరు గవర్నమెంట్ హాస్పిటల్ కు చికిత్స నిమిత్తం పంపించినట్లు తెలిపారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపినారు.

## భైరవకోనలో జిల్లా ఎస్పీ దామోదర్ ప్రత్యేక పూజలు




**చంద్రశేఖరపురం, పెన్ పవర్, ఏప్రిల్ 2**

చంద్రశేఖరపురం మండలంలోని ప్రముఖ పర్యాటక శైవ క్షేత్రమైన భైరవకోనలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు బుధవారం ఆయన భైరవకోనను సందర్శించారు ఈ సందర్భంగా ముందుగా జలపాతాన్ని వీక్షించారు అనంతరం త్రిముఖ దుర్గా దేవి అమ్మవారిని కాలభైరవ స్వామిని శివలింగాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ పూజారులు వారికి ప్రత్యేక స్వాగతం పలికి పూజలతో పాటు అభిషేకాలు చేయించారు అనంతరం స్వామివారి శేష వస్త్రాన్ని కప్పి తీర్థప్రసాదాలు అందజేశారు. పూజ కార్యక్రమంలో కనిగిరి డిఎస్పి సాయి ఈశ్వర్, పామూరు సిఐ భీమా నాయక్ సిఎస్పురం ఎస్సై సుమన్ ,

## కష్టపడిన వారికి పార్టీలో గుర్తింపు





**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 2**

పార్టీలో కష్టపడిన వారికి గుర్తింపు ఉంటుందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. బుధవారం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ని మంగళగిరి పార్టీ కార్యాలయంలో కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీనివాసరావు లు మర్యాదపూర్వకంగా కలిశారు.

## అవగాహనతోనే ఆటిజం దూరం




**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 2**

అవగాహనతోనే ఆటిజం దూరం అవుతుందని ఐ ఈ ఆర్ పి కూనం ఉదయలక్ష్మీ అన్నారు. స్థానిక యిస్కాలవారివీధి ప్రాథమిక పాఠశాల నందు గల భవితా కేంద్రంలో ప్రపంచ ఆటిజం అవగాహన దినోత్సవం సందర్భంగా హెచ్ఎం ఆర్. వేదవతి అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఐఈఆర్ పీ ఉదయలక్ష్మీ మాట్లాడుతూ జన్యుపరమైన కారణాలతో ఆటిజం వ్యాధి వస్తుందని, ఇలాంటి పిల్లల మానసిక ఎదుగుదల సరిగ్గా జరగక సాధారణ జీవితం గడపడం కష్టమవుతుందన్నారు. మహిళలు గర్భిణిగా ఉన్నప్పుడు తీవ్ర ఉద్వేగాలకు లోనుకావడంతో పాటు ఇన్ఫెక్షన్లకు గురవుతారని తెలిపారు. మెదడు ఎదుగుదలకు తోడ్పడే జన్యువులు అందులో ప్రవించే సెరటోనిక్, డోపమిన్ వంటి రసాయనాలు తగినంత విడుదల కాకపోవడం, నెలలు నిండకుండా శిశువు పుట్టడం వల్ల కూడా ఆటిజానికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోకపోవడం, తల్లిదండ్రులు పిల్లలతో గడపకపోవడం కూడా ఆటిజం సమస్యకు కారణం కావచ్చని వైద్య నిపుణులు చెప్తున్నారు. ప్రతి ఒక్కరూ ఆటిజం లక్షణాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్టీ కోటేశ్వరరావు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, ప్రత్యేకావసరాలు గల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రవీణ్ పగడాల మృతికి న్యాయ విచారణ జరిపించాలి

కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 2:

డాక్టర్ ప్రవీణ్ పగడాల మృతికి న్యాయ విచారణ జరిపించాలని కందుకూరు నియోజకవర్గం లోని క్రైస్తవుల అన్ని చర్చిల పాస్టర్స్ ల ఆధ్వర్యంలో బుధవారం శాంతియుత నిరసన ర్యాలీని పట్టణంలోని ఎస్వీఎస్ కళ్యాణమండపం నుండి ఎన్టీఆర్ సర్కిల్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా ఆర్డీవో కార్యాలయం వరకు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రైస్తవుల పై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామని డాక్టర్ ప్రవీణ్ పగడాల మృతికి గల కారణాలను పోలీసులు బహిర్గతం చేయాలని వారు పేర్కొన్నారు. డాక్టర్ ప్రవీణ్ పగడాల మృతి పలు అనుమానాలకు దారితీస్తుందని అనుమానాలను నివృత్తి చేయాల్సిన పోలీసు అధికారులు మౌనం వహించటం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గ పాస్టర్స్ లు పాల్గొన్నారు.





# దివాకరపల్లి వద్ద రిలయన్స్ సీబీజీ ప్లాంట్ కు నారా లోకేష్ శంకుస్థాపన

### రిలయన్స్ ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేసిన మంత్రి లోకేష్

### రాష్ట్రంలో రూ.65వేల కోట్ల పెట్టుబడి పెట్టనున్న రిలయన్స్, 2.50 లక్షల మందికి ఉపాధి

### వెనుకబడిన ప్రకాశం జిల్లాలో పారిశ్రామిక వెలుగులకు శ్రీకారం























**పీసీపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 2**

రాష్ట్రంలో వెనుకబడిన ప్రకాశం జిల్లాలో పారిశ్రామిక వెలుగులకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పీసీపల్లి మండలం దివాకరపల్లి గ్రామ సమీపంలో రిలయన్స్ న్యూ ఎనర్జీ సంస్థ ఏర్పాటుచేయనున్న ఇంటిగ్రేటెడ్ కంప్రెస్డ్ బయోగ్యాస్(సీబీజీ) ప్లాంట్ కు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ పీఎంఎస్ ప్రసాద్, రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఏపీ, టీఎస్ మెంటర్ పీవీఎల్ మాధవరావు, రిలయన్స్ బయోఎనర్జీ సీఈవో హరీంద్ర కే.త్రిపాఠితో కలిసి భూమిపూజ చేశారు. దివాకరపల్లి వద్ద 475 ఎకరాల్లో, రూ.139 కోట్ల పెట్టుబడితో, 100 టన్నుల సామర్థ్యంతో రిలయన్స్ సంస్థ సీబీజీ ప్లాంట్ ను ఏర్పాటుచేస్తోంది. రిలయన్స్ రాష్ట్రవ్యాప్తంగా నెలకొల్పనున్న 500 సీబీజీ ప్లాంట్లలో భాగంగా తొలిప్లాంటుకు బుధవారం మంత్రి నారా లోకేష్ శంకుస్థాపన చేశారు. రిలయన్స్ సంస్థ రాష్ట్రంలో రూ.65వేల కోట్ల పెట్టుబడితో ఈ ప్లాంట్లను స్థాపించనుంది. తద్వారా 2.50 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. రిలయన్స్ దేశంలో 4 సీబీజీ హబ్ లను ఏర్పాటుచేయనుండగా అందులో ఒకటి ప్రకాశం జిల్లాలో ఏర్పాటుచేస్తోంది. ముందుగా ప్లాంట్ ఆవరణలోకి చేరుకున్న మంత్రి నారా లోకేష్ కు కూటమి ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ప్రతి ఒక్కరికి అభివాదం చేసుకుంటూ మంత్రి నారా లోకేష్ ముందుకు సాగారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాలవీరాంజనేయస్వామి, సీఎస్ కె.విజయానంద్, కలెక్టర్ శ్రీమతి ఏ.తమీమ్ అన్సారియా, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ఎమ్.అశోక్ రెడ్డి, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య యాదవ్, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, దర్శి ఇంఛార్జ్ గొట్టిపాటి లక్ష్మి, దర్శి మాజీ ఎమ్మెల్యే ఎన్. పాపారావు, మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, టూరిజం డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజి, స్టేట్ అగ్రికల్చర్ మిషన్ వైస్ ఛైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం విద్యార్థుల్లో స్ఫూర్తి నింపిన ప్రదీప్ పవర్ స్పీచ్

### ఎమ్మెల్సీ కంచర్ల, దినకర్ ప్రశంసలు - విద్యార్థుల్లో ఉత్తేజం

### ఆహ్లాదకరంగా మారిన ప్రకాశం ప్రాంగణం





**కందుకూరు, పెన్ పవర్ ఏప్రిల్ 2**

ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు ప్రేరణ కలిగించేందుకు అన్లీషింగ్ ది బెస్ట్ ఇన్ యూ పేరుతో మోటివేషనల్ స్పీకర్లు కేవీ ప్రదీప్, జేసీ సరస్వతి ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, 20 పాయింట్ల కమిటీ చైర్మన్ లంకా దినకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రేరణాత్మక వక్త ప్రదీప్ ప్రసంగం విద్యార్థుల్లో నూతన ఉత్తేజాన్ని రగిలించి, వారిలో కొత్త ఆలోచనలకు నాంది పలికిందని ఎమ్మెల్సీ, కుప్పం ఇన్చార్జి మరియు ప్రభుత్వ విప్ డా. కంచర్ల శ్రీకాంత్ ప్రశంసించారు.విద్యార్థుల భవితకు దిక్సూచిగా నిలిచే ఇలాంటి కార్యక్రమాలు అత్యంత ఆవశ్యకమని లంకా దినకర్ ఉద్ఘాటించారు. ఈ స్ఫూర్తిదాయక కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కళాశాల ప్రతినిధి డా. కంచర్ల రామయ్య, సాంకేతిక సంచాలకుడు డా. కంచర్ల విజయ్ శ్రీనివాస్‌లను ఆయన హృదయపూర్వకంగా అభినందించారు. ప్రదీప్ దంపతుల ప్రసంగం విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీసి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా దిశానిర్దేశం చేసింది. వారి స్ఫూర్తిదాయకమైన కథనాలు, జీవితానుభవాలు విద్యార్థుల్లో నూతన ఉత్తేజాన్ని నింపాయి. ఈ ప్రసంగం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడుతుంది అని కళాశాల టెక్నికల్ డైరెక్టర్ కంచర్ల విజయ్ శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమం ముగింపులో లంకా దినకర్, ప్రదీప్ దంపతులను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ప్రిన్సిపాల్ డాక్టర్ సి.హెచ్. రవికుమార్, వైస్ ప్రిన్సిపాల్ వి.హరిబాబు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డాక్టర్ స్వర్ణ గీతను కలసిన ఆర్ఎంపి వైద్యుల సంఘం నాయకులు

**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 2**

స్థానిక ప్రముఖ మహిళా డాక్టర్ స్వర్ణ గీతను బుధవారం నాడు ఆర్ఎంపి వైద్యుల సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు డాక్టర్ గీత రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యురాలిగా నియమితులయ్యారు ఈ సందర్భాన్ని పునస్కరించుకొని ఆర్ఎంపీ వైద్యుల సంఘం నాయకులు బుధవారం నాడు ఆమెను శాలువా, పుష్పగుచ్ఛం తో సత్కరించారు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, సమర్ధురాలిగా పేరు తెచ్చుకున్న డాక్టర్ గీత వైద్య సేవలు మరింత విస్తృతంగా అందించ గలరని ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు భవిష్యత్తులో డాక్టర్ గీత మరిన్ని ఉన్నత పదవులు సాధించాల నీ వారు ఆకాంక్షించారు డాక్టర్ గీతను కలసిన వారిలో ఆర్ఎంపి వైద్యుల సంఘం నాయకులు డాక్టర్ సయ్యద్ ఇమాంస, భాస్కర్, లక్ష్మీనారాయణ, కాశయ్య, హనుమంతరావు, ఆనంద్ తదితరులు ఉన్నారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# చంద్రశేఖరపురం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ ఏ.ఆర్.దామోదర్

## పోలీస్ సిబ్బంది వృత్తి నైపుణ్యాన్ని సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకొని ప్రజలకు మెరుగైన సేవలందించాలి ఎస్పీ ఏ. ఆర్.దామోదర్









**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 2**

ప్రకాశంజిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ బుధవారం సిఎస్పురం పోలీస్ స్టేషన్ ను సందర్శించి ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిధిలోని పరిసరాలను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేశారు పెండింగ్లో ఉన్నటువంటి కేసులు గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు పెండింగ్ కేసులు ఏవైనా ఉన్నట్లయితే వీలైనంత త్వరలో వాటిని పరిష్కరించేవిధంగా పనిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. మహిళలు పిల్లలపై జరిగే ఆకృత్యాలకు సంబంధించి వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు గ్రామాల్లో ఎలాంటి ఘర్షణలు తలెత్తకుండా చూడాలని ట్రాఫిక్ అంతరాయం లేకుండా తగు చర్యలు చేపట్టాలని ఎస్ఐ ఆర్ సుమన్ కు సూచించారు. పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న సిబ్బంది వివరాలు, వారి విధులు వంటి వాటిపై ఆరాతీసి పలు సూచనలు తెలియజేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను క్వార్టర్స్ ను పరిశీలించారు అనవసర విషయాల్లో జోక్యం చేసుకోవద్దు అని పోలీసులకు



సూచించారు ఉద్యోగ భద్రత లక్ష్యంగా పనిచేయాలని ప్రజలకు సేవ చేయడమే తమ లక్ష్యమని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. ప్రమాదాల నివారణకు ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలన్నారు గ్రామాలలో సిసిటీవీ లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. శక్తి యాప్ , సైబర్ క్రైమ్, డయల్ 112 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఫిర్యాదుదారులు ఇచ్చే అర్జీని స్వీకరించి సత్వర న్యాయం జరిగే విధముగా పనిచేయాలని తెలియజేశారు. అనంతరం పలు సమస్యలు పై గ్రామ ప్రజలతో చర్చించారు ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కొందరు గత ఎన్నికల్లో తాము లేకపోయినా కూడా అనవసరంగా లేని వారిపై కేసులు బనాయించారని గ్రామానికి చెందిన బొబ్బూరి రమేష్ మన్నేపల్లి శ్రీనివాసులు ఎస్పీ దృష్టికి తీసుకొచ్చారు దీనిపై విచారణ చేసి లోక్ అదాలత్ లో పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఎలాంటి ఘర్షణలకు పోకుండా శాంతియుతంగా అందరూ కలిసిమెలిసి ఉండే విధంగా ఉండాలని ఎస్పి వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి డిఎస్పి సాయి యశ్వంత్ ఈశ్వర్ పామూరు సిఐ భీమా నాయక్ ఎస్ఐ ఆర్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ ఒకటే న్యాయం ఒకటే చట్టం

**బిజెపి నాయకులు అప్పిశెట్టి**

**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 2**



భారతదేశంలో నివసిస్తున్న మనమందరం భారతీయుల మే ఇందులో మని షికొక రూలు మతానికి ఒక్కరూ అంటూ ఉండదు. అందరికీ ఒకటే న్యాయం ఒకటే చట్టం ఉండాలని బి జెపి నాయకులు అప్పి శెట్టి ఉదయశంకర్ పేర్కొన్నారు. భారతదేశంలోనే భూమిని అంతా కబళించాలని అదేవిధంగా భారతీయ హిందువులను భగ్నం చేయించే ప్రధాన ఉద్దేశంలో ఉన్న చట్టమే వక్ఫ్ చట్టం అని, వక్ఫ్ ట్రిబునల్. 2014 వ సంవత్సరం వరకు కూడా ఎన్నో భూములను కాంగ్రెస్ ప్రభుత్వం వక్ఫ్ బోర్డుకు దారాదత్వం చేసిందనేది కఠోర వాస్తవంఅన్నారు. స్వాతంత్ర్య నికి పూర్వం వక్ఫ్ బోర్డుకు ఉన్న భూములు వివరాలతో ప్రస్తుతం వక్ఫ్ పరిధిలో ఉన్న భూముల వివరాలు పోల్చితే అసలు సంగతి తెలుస్తుందన్నారు. వక్ఫ్ భూముల నుంచి వచ్చే ఆదాయాన్ని కేవలం 200 కోట్లుగా చూపిస్తున్నారని. ఇంతకు 50 రేట్లు ఆదాయాన్ని పొందుతూ మిగతాది నల్లధనంగా మార్చుకుంటూ హిందువులని అస్థిరపరిచేందుకు ఉపయోగిస్తున్నారన్నారు. భారతీయ హిందువుల సంపదను, భూములను కాపాడి హిందువుల పక్షాన అలుపులేని పోరాటల యోధుడు మన ప్రధాని నరేంద్ర మోడీయని అప్పిశెట్టి పేర్కొన్నారు.

# ప్రభుత్వం ఉత్తర్వులు ప్రకారం 5% రిజర్వేషన్ అమలపరచాలి : రాష్ట్ర అధ్యక్షుడు షేక్. కాలేషా

**వేటపాలెం, పెన్ పవర్ ఏప్రిల్ 2**



వేటపాలెం మండల ప్రజా పరిషత్ అధికారి వారి కార్యాలయంలో సూపరింటెండెంట్ ఎం వి ఎస్. శర్మ ని కలిసి వేటపాలెం మండలంలోని అర్హులైన దివ్యాంగులకు బీ.సీ. కార్పొరేషన్ ద్వారా అందించే రుణాలలో ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం 5% రిజర్వేషన్ అమలుపరచాలని కోరిన నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్. కాలేషా వివరాలలోకి వెళితే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అర్హులైన దివ్యాంగులకు బి.సి. కార్పొరేషన్ ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులకు జీ.వో. ఎం.ఎస్. నెంబర్. 43 ప్రకారం 5% రిజర్వేషన్ అమలుపరచాలని కోరుకుంటున్నాము. అలాగే దరఖాస్తు చేసుకున్న అర్హులైన దివ్యాంగులకు వేటపాలెం మండలంలోని కొన్ని బ్యాంకులలో రుణాలు పొందాలంటే చాలా కష్టంగా మారింది దివ్యాంగులు మీరు ఏ విధంగా రుణాలు చెల్లిస్తారని దివ్యాంగుల ఆత్మ గౌరవాన్ని కించపరిచే విధంగా మాట్లాడుతున్నారు. ఇది మంచిది కాదు జాతీయ దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం విచారించి తమరే చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాను. అలాగే వేటపాలెం మండలంలోని అర్హులైన దివ్యాంగులు దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను పూర్తిగా పరిశీలించి వారికి రుణాలు ఇచ్చే క్రమంలో బ్యాంకుల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులను కూడా తమ విచారించి పరిష్కరించాలని కోరుకుంటున్నాము. ఇప్పటికే బాపట్ల జిల్లా కలెక్టర్ సూచనల మేరకు జిల్లా బీ.సీ. కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దివ్యాంగులకు 5% రిజర్వేషన్ జఅమలుపరచాలని తమరికి ఆదేశాలు ఇచ్చి ఉన్నారు. ఆదేశాలను పటిష్టంగా అమలుపరచాలని కోరుకుంటున్నాము. అలాగే తమరి దృష్టికి మరొక విషయం తీసుకువస్తున్నాము వేటపాలెం మండలంలోని తమ పరిధిలో ఉన్న పంచాయితీలు మరియు గ్రామ వార్డు సచివాలయాలలో దివ్యాంగులకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పిస్తూ వారి కోసం కార్యాలయాలలో ర్యాంపులు, వీల్ చైర్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటూ జాతీయ దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ను అమలు పరచాలని కోరుకుంటున్నాము పై విషయాలకు సంబంధించిన అన్ని పత్రములు దీనితోపాటు జత పరచటం జరిగినదని తెలిపాము. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా అధ్యక్షులు ఇరుపనీ. వెంకటేశ్వర్లు,సోమిశెట్టి రమేష్, సాలెహ, కొండలు, కృపారావు తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

# నేడు కొత్తడొంక ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 02**

సౌత్ బైపాస్ రోడ్డు,కొత్తడొంక, 220 కె వి సబ్ స్టేషన్ తదితర ప్రాంతాలలో గురువారం ఉదయం 10 గం నుండి సాయంత్రం 4 గం వరకు విద్యుత్ మరమ్మత్తుల కారణం వలన విద్యుత్తు సరఫరా అంతరాయం కలదని ఒంగోలు టౌన్ డి ఈ ఈ కె వి పాండురంగ రావు తెలియజేసినారు. కావున విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

# టీడీపీ శ్రేణులతో సమావేశమైన ఎమ్మెల్యే








**చీరాల,పెన్ పవర్,ఏప్రిల్ 02**

చీరాల క్యాంపు కార్యాలయం నందు బుధవారం ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య టౌన్ క్లస్టర్ కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు,కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేయాలన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తగిన సహకారం అందిస్తున్నాడని ఎమ్మెల్యే కొండయ్య తెలియజేశారు.

# సర్వేపల్లి తెలుగుదేశం పార్టీలో చేరికలు

**బ్యూరో రిపోర్టర్ పెన్ పవర్ నెల్లూరు- ఏప్రిల్ 2**

ముత్తుకూరు మండలం నేలటూరు గ్రామానికి చెందిన చెందిన 20 కుటుంబాలు బుధవారం సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతరం ఎమ్మెల్యే సోమిరెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరిన వారికి టీడీపీ కండువాలు కప్పి ఆత్మీయ ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీలో చేరిన వారిలో బి.బాలకృష్ణ, శ్రీకాంత్, పి.ప్రసాద్, సీహెచ్ సురేష్, ఎన్. శ్రీకాంత్, బి.దినకర్, ఎస్.శ్రీనివాసులు, పి.శివశంకర్, డి.రామయ్య తదితరులు పాల్గొన్నారు.




# సమస్యలు వెలికితీస్తూనే బాధితులకు అండగా నిలవడం అభినందనీయం

## ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట సేవా ప్రస్థానం స్ఫూర్తిదాయకం

## ఉగాది సేవా పురస్కారం అందుకున్న ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట సభ్యులకు అభినందనలు

## కాపు సంఘం ఆధ్వర్యంలో సభ్యులకు సత్కారం

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 2 :**





చిలకలూరిపేట: ప్రజల సమస్యలను వెలికితీస్తూనే, అభాగ్యులను ఆదరించటం, వారికి చేయూతనందించటం అభినందనీయమని కాపు సంఘం నాయకులు అంకిరెడ్డి రమేష్ అన్నారు. ఉగాది సందర్భంగా ఇటీవల ఏపీడబ్ల్యూజేయు అనుబంధ ప్రెస్ క్లబ్ చిలకలూరిపేట చేసిన సేవలకు జిల్లా కలెక్టర్ పి అనిల్ బాబు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ,నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు చేతుల మీదుగా సేవ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం సంఘ కార్యాలయంలో ఏపీడబ్ల్యూజే యు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ,ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, అడపా అశోక్ కుమార్, క్లబ్ కార్యదర్శి షేక్ దరియా వలి లను ఘనంగా సన్మానించారు. క్షేత్రస్థాయిలో పర్యటించే జర్నలిస్టులకు ప్రజా సమస్యలపై అవగాహన ఉంటుందని, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారిధి లా పనిచేస్తూనే, మరోవైపు జర్నలిస్టులే సేవా కార్యక్రమాల్లో నిమగ్నం అవ్వటం శుభపరిణామం అని కొనియాడారు. నాటి కరోనా విపత్కర పరిస్థితుల నుంచి ప్రజలకు సేవలు అందిస్తూ విజయవాడ వరద బాధితులకు మేమున్నామని ఆపన్న హస్తం అందించిన జర్నలిస్టు మిత్రుల సేవలు స్ఫూర్తిదాయకమని తెలిపారు. యువ జర్నలిస్టులు సేవా దృక్పథం కలిగి ఉండి స్ఫూర్తిదాయకంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వరి కూటి నాగేశ్వరరావు, సురం రవి. బైరా సతీష్, రాష్ట్ర బీసీ సంఘం నేత మాదాసు పృథ్వీ సాయి, చక్రి, తేజ, షేక్ అబ్దుల్ ఖాదర్, బాలాజీ సింగ్, శ్రీకాంత్ , షేక్ సాధిక్ ,కే సాంబశివరావు, అంకిరెడ్డి మిత్రమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విజయ హాస్పిటల్ నందు నూతన ఓపిడి సేవలు

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 2:**

లక్ష్మీకాంతమ్మ హాస్పిటల్ ప్రాంగణంలో వైద్య సేవలను పాత తరం విలువల స్ఫూర్తితో తక్కువ ఖర్చుతో బాపట్ల నియోజకవర్గ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామని విజయ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ మీనా పేర్కొన్నారు. బుధవారం అధునాతనమైన డయాగ్నస్టిక్ సెంటర్ ను రెవరెండ్,డాక్టర్. వి. కృపాకర్ రావు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు వ్యాధి నిర్ధారణ కోసం గుంటూరు విజయవాడ నగరాలకు పరీక్షలకు పంపించడం అవసరం లేకుండా అధునాతనమైన డయాగ్నస్టిక్ సెంటర్ ను ఏర్పాటు చేశారని ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్స్ : డాక్టర్ యాని మేరీ ప్రశాంతి, అజంతుల్లా, జ్యోతి, మునిరాజ్, మధు సాల్మన్, వినోద్ కుమార్, మానవతా సేవ సంఘ సభ్యులు పాల్గొన్నారు.



పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

## మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌ల

# అద్దె బకాయిలు చెల్లించాలి

### అద్దె బకాయి దారులకు ఇప్పటికే చాలా అవకాశాలు ఇచ్చాం

### బకాయిలు వెంటనే చెల్లించనిచో లీగల్ నోటీసులు ఇచ్చి







**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 2 :**

అద్దెలు చెల్లించకుండా బకా యిలు పేరుకుపోయిన మున్సిపల్ దుకాణా దారులు రెండు మూడు రోజులోపు పూర్తి అద్దె బకాయిలు చెల్లించనిచో దుకాణాలకు తాళాలు వేయడం జరుగుతుందనిషాపుల వారికి తెలియజేశారు,అధికారులు తెలిపిన సమాచారం మేరకు పట్టణంలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌ల అద్దెలకు ఉంటున్న కొంతమంది వ్యాపారులు అద్దెలు చెల్లించక పోవటంతో దాదాపు రూ.80 లక్షల రూపాయల వరకు బకాయిలు పేరుకుపోయాయి. దీంతో బుధవారం నాడు మున్సిపల్ కమిషనర్ పీ. శ్రీ హరిబాబు, రెవిన్యూ ఆఫీసర్ పి సుబ్బారావు, రెవెన్యూ ఇనస్పెక్టర్ అబ్దుల్ ఖాదర్, సిబ్బంది లు, స్థానిక చంద్ర మౌళి కూరగాయల మార్కెట్ ప్రాంతం,గాంధీ పార్కు చుట్టూత ఉన్న దుకా ణాదారులను కలసి అద్దెలు చెల్లించాలని కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు మాట్లాడుతూ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ లలో అద్దెకు ఉంటున్న అద్దె దారులు దీర్ఘ కాలంగా మున్సిపాలిటీకి అద్దెలు చెల్లించకుండా వ్యాపారులు చేసుకోవడం మంచి



పద్ధతి కాదని అన్నారు, దీర్ఘ కాలంగా మొండి బకాయిల ఉన్న అద్దె బకాయి దారులకు సెప్టెంబర్ నేల నుంచే బకాయిలు చెల్లించమని , సచివాలయ రెవిన్యూ సెక్రటరీ లు, రెవిన్యూ అధికారులు, రెవెన్యూ సిబ్బంది అద్దెలు చెల్లించి పురపాలక అభివృద్ధికి సహకరించాలని, ఒక్కొక షాపుకు 20 నుంచి 30 సార్లు తిరిగిన ఆర్థిక సంవత్సరం చివరి తేదీ అంటే మార్చి 31 వ తేదీ నాటికి కూడా అద్దెలు చెల్లించని కారణంగా ,దుకాణదారులను కలసి రెండు మూడు రోజుల్లో అద్దెలు చెల్లించాలని, సోమవారం నుండి అద్దె బకాయిలు చెల్లించని వారికి లీగల్ నోటీసులు ఇచ్చి షాపు రూములకు తాళలు వేయడం వేస్తామని తెలిపారు, ఇప్పటికే చాలా అవకాశాలు ఇచ్చామని ఇకపైన సమయం ఇచ్చే అవకాశం ఉండబోదని సోమవారం నాటికి అద్దె బకాయిలు చెల్లించని వారికి లీగల్ నోటీసులు అందజేస్తామని, కావున అలాగే బకాయిలు ఉన్న దుకాణాల వారు వెంటనే బకాయిలు చెల్లించి మున్సిపాలిటీకి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువతకు ఆదర్శం మైలవరపు కృష్ణతేజ

### కృష్ణతేజకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు మండలనేని చరణ్‌తేజ



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 2 :**

చిలకలూరిపేట: మీరు మీ కోసం జీవిస్తే మీరు మీలోనే నిలచిపోతావు. మీరు జనం కోసం జీవిస్తే మీరు జనంలో నిలచిపోతావు అన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ స్ఫూర్తిని అనుసరిస్తూ. ప్రజల కోసం పాటు పడుతున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఓఎస్డీ మైలవరపు కృష్ణతేజ ప్రజల కష్టసుఖాలలో అండగా నిలుస్తూ, నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో, ఆనందంగా, సంతోషంగా ఉండాలని జనసేన పార్టీ నాయకులు మండలనేని చరణ్‌తేజ ఆకాంక్షించారు. బుదవారం మైలవరపు కృష్ణతేజ తన జన్మదినాన్ని జరుపుకుంటున్న సందర్భంగా చరణ్‌తేజ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చరణ్‌తేజ మాట్లాడుతూ మానవత్వమే నా పదం,,,సేవాతత్పరతే నా పథం అంటూ కేరళ రాష్ట్రంలో వేల మంది జీవితాల్లో వెలుగులు నింపిన యువ ఐఏఎస్ అధికారి ప్రస్థానం నేటి యువతకు మార్గదర్శకం కావాలన్నారు. భావితరం భవిష్యత్తు కోసం, వారిలో మార్పు కోసం కృష్ణతేజ అనుక్షణం శ్రమిస్తారని, నేటి యువతకు ఆయన చేస్తున్న పలు సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమన్నారు.

## యువత జీవితంలో క్రీడలు అత్యంత ప్రాముఖ్యం



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 2:**

యువకులు క్రీడలను తమ జీవితంలో ప్రాముఖ్యమైన అంశంగా పెట్టుకుని వాటిలో అధికంగా రాణించాలని కర్లపాలెం మండల వైసీపీ కన్వీనర్ యల్లావుల ఏడుకొండలు తెలిపారు. మండల పరిధిలోని నర్రావారిపాలెం గా గ్రామంలో కోన ప్రీమియర్ లీగ్ పదవ క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన బుధవారం ప్రారంభించారు. మొదటి బహుమతిని కోన నిఖిల్, రెండవ బహుమతిని మార్పు బెనర్జీ, మూడో బహుమతిని యల్లావుల శ్రీనివాసరావు అందజేశారు. వ్యక్తిగత బహుమతులను నర్రా వెంకట సుబ్బారావు, మరక మాధవ గోపి, మరక రాజు, నర్ర గోపి అందిస్తున్నారు మొదటి మ్యాచ్ ఎంవి రాజుపాలెం - పెద్ద పులుగువారిపాలెం జట్ల మధ్య జరిగింది. అనంతరం వైసిపి నాయకులు మార్పు బెనర్జీ మాట్లాడుతూ ఎటువంటి వివాదాలు లేకుండా మంచి క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి క్రీడాకారులు అభినందనలు పొందాలన్నారు. మొదటి మ్యాచ్లో టాస్ గెలిచి ఎంవి రాజుపాలెం టీం ఫీలింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన పెదపులుగువారిపాలెం జట్టు నిర్నిత 10 ఓవర్లకు 117 పరుగులు సాధించింది. వీటిలో ఓపినర్ బ్యాట్స్మెన్ నంగు వాసుదేవరెడ్డి 52 పరుగులు, పులుగు తిరుపతిరెడ్డి 36 పరుగులు సాధించారు. అనంతరం బ్యాటింగ్ చేసిన ఎంవి రాజుపాలెం 80 పరుగులు సాధించింది. పెద పులుగు వారి పాలెం జట్టు 37 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ వాసుదేవరెడ్డి అందుకున్నారు. గ్రామ పెద్ద అక్కల శ్రీనివాస్ రెడ్డి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో దబ్బుకూటి పృధ్వీరాజ్, యల్లావుల వేణు, అక్కల వెంకయ్య స్వామి రెడ్డి నంగు రామకృష్ణారెడ్డి, నర్ర మణికంఠ,మరక బద్రి, అక్కల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పనులతో

# సమాజ సమగ్ర అభివృద్ధికి పునాదులు

### - బాపట్ల జిల్లా డ్వామా పిడి విజయలక్ష్మి

### - 895 పనులకు 12,22,72,641 కోట్ల రూపాయలు ఖర్చు




**పెన్ పవర్ , ఏప్రిల్ 2, అద్దంకి**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులతో సమాజంలోని సమగ్ర అభివృద్ధికి పునాదులు ఏర్పడుతున్నాయని బాపట్ల జిల్లా డ్వామా పీడీ కె.వి విజయలక్ష్మి పేర్కొన్నారు. నియోజకవర్గంలోని నియోజకవర్గం సంతమాగులూరు మండలం లోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన ఉపాధి హామీపై సామాజిక తనిఖీ ప్రజావేదికలో జిల్లా డ్వామా పిడి విజయలక్ష్మి పాల్గొన్నారు. 2023- 24 సంవత్సరంలో జరిగిన పనులపై గ్రామాల్లో ప్రత్యేక బృందాలు జరిపిన సామాజిక తనిఖీ అనంతరం బుధవారం ఉపాధి హామీ కార్యాలయం వద్ద ప్రజావేదిక నిర్వహించారు. మండలంలోని 20 గ్రామపంచాయతీలలో మొత్తం ఎనిమిది వందల తొంబై ఐదు పనులు చేపట్టగా దానికి గాను 12 కోట్ల 22 లక్షల 72,641 లు ఖర్చు చేసినట్లు ఆమె తెలిపారు. పూర్తి చేసిన పనులు 36 పంచాయతీరాజ్ ద్వారా నిర్వహించగా ఒకటి గ్రామీణ నీటి సరఫరా విభాగం ద్వారా నిర్వహించినట్లు తెలిపారు. మొత్తం వ్యయములో 8, 76,96,176 కోట్ల రూపాయలు కూలీలకు చెల్లించగా 3, 45,76,465 కోట్ల రూపాయలు పరికరాలకు కు చెల్లించినట్లు నివేదికలో తెలిపారు. గ్రామాల వారీగా జరిగిన పనులపై సమీక్షలో నిర్వహించగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత క్షేత్రస్థాయి నాయకులను మార్పిడి చేయడంతో కొంతమేర అస్పష్టత ఏర్పడిందన్నారు . తొలగించిన క్షేత్ర సహాయకులు ప్రజావేదికకు రాకపో వడంతో ఉన్నతాధికారులకు బదులు ఇవ్వడంలోకొత్తగా వచ్చిన క్షేత్ర సహాయకులు కొంత మేర తడబడ్డారు. ప్రతి కూలీకి 290 రూపాయలు తగ్గకుండా చెల్లించాలన్నారు.

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు వచ్చే కూలీలకు ప్రతి ఒక్కరికి రోజుకు 290 రూపాయలు తగ్గకుండా వచ్చే విధంగా పనులు నిర్ధారించాలని డ్రామా పీడీ విజయలక్ష్మి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ తాజా ఉత్తర్వులు ప్రకారం దినసర వేతనం 307 రూపాయలగా నిర్ణయించడం జరిగిందని, కానీ కనీసం 290 రూపాయలకు తగ్గకుండా వారికి కూలి చెల్లించే విధంగా పనులను చేపట్టాలని ఆమె సూచించారు. అదేవిధంగా ఎండలను దృష్టిలో ఉంచుకొని పనుల వద్ద నీడలకు టెంట్ లను ఏర్పాట్లు చేసి వారికీ తాగునీరు, మెడికల్ కిట్ లాంటివి అందుబాటులో ఉంచుకోవాలని ఆమె సూచించారు. కాగా క్షేత్ర సహాయకుల తడబాటు మధ్య సాయంత్రం 7 గంటల వరకు ప్రజావేదిక కొనసాగింది. ఈ ప్రజావేదిక కార్యక్రమంలో పిడి విజయలక్ష్మి తో పాటు జిల్లా విజిలెన్స్ అధికారి శోభన్, ఎంపీడీఓ జ్యోతిర్మయి, ఏ పి డి కోటనాయక్, ఏ పి ఓ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ దుకాణంపై కేసు నమోదు





**చీరాల,పెన్ పవర్,ఏప్రిల్ 02**

చీరాల పట్టణ విటల్ నగర్లలో బుధవారం సివిల్ సప్లై డిటి గీత స్థానిక తాసిల్దార్ గోపికృష్ణ రెవెన్యూ సిబ్బందితో కలిసి పలు రేషన్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. షాప్ నెంబర్ 0882019లో 244 క్వింటాళు పీడీఎస్ బియ్యం, 460ప్యాకెట్ల పంచదార, 418ప్యాకెట్ల కందిపప్పు ఉన్నట్లు గుర్తించారు. దీంతో సదరు రేషన్ డీలర్ పై 6%జు% కేసు నమోదు చేసినట్లు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తెలిపారు. వాటిని స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు.

# అప్పలరాజును వెంటాడుతున్న కేసులు



**శ్రీకాకుళం, ఏప్రిల్ 2, పెన్ పవర్:** శ్రీకాకుళం జిల్లాలో రాజకీయం అంతా ఇప్పుడు సీదిరి అప్పలరాజు చుట్టూనే నడుస్తోంది. ఒకప్పుడు మంత్రిగా ఉన్న ఆయన ఇప్పుడు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగాల్సి వస్తోంది. మాజీ మంత్రి, పలాస నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ సీదిరి అప్పలరాజును పోలీస్ కేసులు వెంటాడుతున్నాయి. తాజాగా ఆయనపై కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. ఢిల్లీరావు అనే వ్యక్తి అనుమానాస్పద మృతి కేసు దర్యాప్తులో జాప్యం జరుగుతుందంటూ శుక్రవారం పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి ధర్నా చేసినందుకుగాను కేసు నమోదు చేశారు పోలీసులు. విధులకు ఆటంకం కలిగించారంటూ అప్పలరాజుతో పాటు మరో 16 మందిపైన కేసు నమోదు చేశారు.రాష్ట్రంలో ఎప్పుడూ పొలిటికల్ హీట్ తో రగిలిపోయే నియోజకవర్గాల్లో పలాస నియోజకవర్గం ఒకటి. ఇక్కడ ఏ పార్టీ అధికారంలో ఉన్నా నిత్యం ఏదో ఒక అంశంపై రచ్చ జరుగుతూ వార్తల్లో ఉంటుంది ఈ నియోజకవర్గం. రాజకీయ ఆరోపణలు, ప్రత్యారోపణలు పక్కన పెడితే ఇక్కడి నేతలను పోలీసు కేసులు వెంటాడుతూ ఉంటాయి. ప్రతిపక్ష వైసీపీకి చెందిన మాజీ మంత్రి సీదిరి అప్పలరాజుపై కూటమి ప్రభుత్వం వచ్చాక మూడు కేసులు నమోదయ్యాయి. వీటికి తోడు ఇప్పుడు తాజాగా మరో కేసు నమోదు కావడంతో కేసుల సంఖ్య నాలుగుకి చేరింది. తాజాగా పోలీసుల విధులకు ఆటంకం కల్పించారంటూ శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు.పలాస మండలం నీలావతికి చెందిన ఢిల్లీరావు అనే పౌర హక్కుల సంఘం నేత అనుమానాస్పద మృతి కేసు విషయమై శుక్రవారం(మార్చి 28) మృతుని భార్య కమల, గ్రామ పెద్దలతో కలిసి మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి ధర్నా చేశారు. ఢిల్లీ రావు మృతికి కారణం ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. 3 నెలలు గడిచినా ఇప్పటికీ పోలీసులు మృతికి కారణం ఏంటనేది చెప్పలేకపోతున్నారని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో పోలీసులకు, మాజీ మంత్రికి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దర్యాప్తు వేగవంతం చేసి నెల రోజుల్లో ఢిల్లీ రావు మృతికి కారణం ఏంటనేది స్పష్టం చేస్తామని చివరకు పలాస డీఎస్పీ వెంకట అప్పారావు హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు అప్పలరాజు.అయితే అదే రోజు అదే పోలీస్ స్టేషన్ లో ఎస్పీ మహేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో గ్రీవెన్స్ జరగాల్సి ఉంది. కాసేపటిలో కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ కి ఎస్పీ చేరుకుంటారనగా మాజీ మంత్రి అప్పలరాజు నిరసనకు దిగారు. దీంతో గంపుగా ధర్నా చేపట్టి పోలీసుల విధులకు ఆటంకం కలిగించారంటూ అప్పలరాజుతో సహా మరో 16 మంది పైన పోలీసులు కేసు నమోదు చేశారు. ఇప్పటికే సీదిరి అప్పలరాజుపై కూటమి ప్రభుత్వం వచ్చాక వివిధ అభియోగాలపై జిల్లాలో మూడు కేసులు నమోదు కాగా తాజాగా ఇవుడు ఆయనపై మరో కేసు నమోదయింది.తనపై పోలీసులు తాజాగా మరో కేసు నమోదు చేయటంపై మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు ఘాటుగానే స్పందించారు. మేము ధర్నా చేసామని మాపై ఈఎఫ్ఐ నమోదు చేస్తే.. ఢిల్లీ రావు మృతి చెంది మూడు నెలలైన కనీస వివరాలు వెల్లడించకుండా విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులను ఏం చెయ్యాలని ప్రశ్నించారు. ఇది మీ రోజు.. తైతక్కలు ఆడండి మేం భరిస్తాం. కానీ మా రోజు వచ్చినపుడు మాత్రం ఇంతకన్నా గట్టిగా మీ చేత తైతక్కలాడిస్తాం అని మంత్రి పోలీసులను హెచ్చరించారు. ఈ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలో తనపై నాలుగు కేసులు పెట్టారని, రానున్న నాలుగేళ్లలో ఇంకా తనపై ఎన్ని ఈఎఫ్ఐ లు వేయాల్సి వస్తాదో అని అన్నారు.తెప్పల ఢిల్లీరావు అనే ఉద్ధానం వాసి మృతి కేసులో నిజనిజాలు వెల్లడించండని అనేకసార్లు డిఎస్పీకి వినతిపత్రాలు ఇచ్చామన్నారు. పోలీసులు రెండు రోజుల్లో, వారం రోజుల్లో చెబుతామని చెప్పి ఎంతకీ తేల్చకపోతే తాము వెళ్లి స్టేషన్ ముందు ధర్నా చేశామని చెప్పారు. ప్రశ్నించే వారిపై ఈఎఫ్ఐ లు వేస్తామంటే అదేం పరిపాలన అని మండిపడ్డారు. ప్రభుత్వ పెద్దలు, ప్రజా ప్రతినిధులు ఖచ్చితంగా గట్టిగా సమాధానం చెప్పే రోజు వస్తాదని అన్నారు. మరోవైపు, మాజీ మంత్రి అప్పలరాజు తోపాటు మరో 16 మందిపైన పోలీసులు కేసు నమోదు చేయటంపై మృతుడు ఢిల్లీరావు భార్య తెప్పల కమల సైతం స్పందించారు. 50 ఏళ్లకే నా భర్తను దారుణంగా చంపేశారని, దానిపై పోలీసుల నుండి సరైన రెస్పాన్స్ లేకపోతే ఎస్పీకి వినతి పత్రం ఇచ్చేందుకు గ్రామ పెద్దలు, మిగతా సర్పంచులతో కలిసి వెళ్ళానని కమల చెప్పారు. తనకు న్యాయం చేయండి అని ఎస్పీ కలిసి అడగడానికే తాము వెళ్ళామని చెప్పారు. తన భర్త చనిపోయాక 3నెలలుగా తాను, తన కొడుకు దిక్కులేని వారీగా ఉంటున్నామనిఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా మాపై కేసులు పెట్టీ ఈరోజో రేపో మమ్మల్ని కూడా చంపేసేటట్టు ఉన్నారంటూ ఆందోళన వ్యక్తం చేశారు.ఇదిలావుంటే, మరో మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి పోలీసులు నోటీసులు పంపారు. క్వార్ట్జ్ అక్రమంగా తరలించారా? లేదా? సోమిరెడ్డి ఆరోపణల్లో నిజమెంత? స్టేషన్‌కు వచ్చి సమాధానం ఇవ్వండి అంటూ మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి నోటీసులు ఇచ్చారు పోలీసులు. నెల్లూరు జిల్లా తాటిపర్తిలో రుస్తుం మైన్స్ కేసులో మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి నోటీసు ఇచ్చిన పోలీసులు.. విచారణకు రావాలంటూ సూచించారు. నోటీసులు ఇచ్చేందుకు పోలీసులు కాకాని ఇంటికి వెళ్లిన సమయంలో ఆయన అందుబాటులో లేకపోవడంతో ఇంటి గేటుకు నోటీసులు అంటించారు.రుస్తుం మైన్స్ కేసులో ఇప్పటికే ఏడుగురిపై ఈఎఫ్ఐ నమోదు చేసిన పోలీసులు ముగ్గురిని అరెస్ట్ చేశారు. ఈ కేసులో కాకాని పేరును ర4గా చేర్చారు. పొదలకూరు మండలం తాటిపర్తి రుస్తుం మైన్స్‌లో అక్రమంగా వైట్ క్వార్ట్జ్ తరలించారంటూ 2024లో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఫిర్యాదు చేయడంతో పాటు క్వారీ వద్ద నిరసన చేపట్టారు. ఆ కేసుకు సంబంధించి ప్రస్తుతం విచారణ చేస్తున్న పోలీసులు.. కాకాని గోవర్ధన్ రెడ్డిని విచారణకు పిలిచారు. ఈ కేసులో కాకాని ఇప్పటికే ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేసినట్లు తెలుస్తోంది. తనపై తప్పుడు కేసు పెట్టారని ఇప్పటికే ఆరోపించిన కాకాని ఎలాంటి విచారణకైనా సిద్ధమని ప్రకటించారు. నోటీసులు ఇచ్చేందుకు వెళ్లిన సమయంలో కాకాని అందుబాటులో లేరు. మరి పోలీసుల నోటీసులపై ఏ విధంగా స్పందిస్తారు? విచారణకు హాజరు అవుతారా లేదా ఉన్న ఉత్కంఠ నెలకొంది.

# జనసేనలో పెరుగుతున్న ఆశవాహులు



**విశాఖపట్టణం, ఏప్రిల్ 2, పెన్ పవర్:** జనసేన కూటమిలో మిత్రపక్షంగా ఉండి అధికారంలోకి వచ్చింది. పవన్ కల్యాణ్ తో పాటు ముగ్గురు మంత్రులు అయ్యారు. ఇద్దరికి ఎమ్మెల్సీ పదవి దక్కింది. అయితే మరో ఇద్దరు కీలక నేతలు వెయిటింగ్ లో ఉన్నారు. జనసేన పార్టీ లో కీలకంగా ఉన్న బొలిశెట్టి సత్యనారాయణతో పాటు శివశంకర్ లు పదవుల కోసం ఎదురు చూస్తున్నారు. గత ఎన్నికలలోనూ వారికి ఎక్కాడ ఎమ్మెల్యే సీట్లు దక్కలేదు. అయితే అధికారంలోకి రావడంతో తమకు కీలకమైన నామినేటెడ్ పదవులు కానీ, ఎమ్మెల్సీ పదవులు కానీ వస్తాయని ఆశించారు. కానీ ఇద్దరు నేతలకు మాత్రం పది నెలల నుంచి పవన్ కల్యాణ్ నిర్ణయాలు నిరాశపరుస్తున్నాయనే చెప్పాలి. ఎందుకంటే వారిద్దరూ ఉత్తరాంధ్రలో పార్టీకి అండగా నిలిచిన వారిలో ముఖ్యులు కానీ ఇప్పటి వరకూ వారికి ఏ పదవి దక్కలేదు. అనేక నెలలుగా ఎదురు చూస్తున్న వారికి ప్రతి సారీ నిరాశ ఎదురవుతుంది. అసలు పవన్ కల్యాణ్ దృష్టిలో వీరున్నారా? లేదా? అన్నది కూడా అనుమానంగానే ఉంది. ఎందుకంటే సామాజికవర్గం తేడా కొడుతుందని చెబుతున్నారు. ఇప్పటికే అన్ని పదవులు ఒకే సామాజికవర్గానికి చెందిన వారికి ఇవ్వడంపై కూడా ఇతర సామాజికవర్గాల వారు కొంత ఇబ్బంది పడే అవకాశముందన్న అంచనాలు వీరి పదవుల ఆశలపై నీళ్లు కుమ్మరిస్తున్నాయి. పవన్ కల్యాణ్ తమకు ప్రాధాన్యత ఇవ్వాలని భావించినా సామాజికవర్గం అడ్డుగా వస్తుందేమోనన్న ఆందోళన వారిలో నెలకొంది. త్వరలో ఏ పోస్టు ఖాళీ అయినా వీరికి అవకాశం వస్తుందా? రాదా? అన్నది అనుమానంగానే ఉంది.శివశంకర్ ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ 2018లో స్వచ్ఛంద పదవి విరమణ చేసి జనసేన పార్టీలో చేరారు. విజయనగరం జిల్లాకు చెందిన ఆయన తొలుత హైడ్రో జియాలజిస్ట్ గా పని చేశారు. 1995లో గ్రూప్ 1కు ఎంపికై వాణిజ్య పన్నుల శాఖలో పలు ముఖ్య బాధ్యతలను నిర్వర్తించారు. అంబేద్కర్, పూలే సిద్ధాంతాలతో ప్రభావితమైన శివశంకర్ శ్రీకాకుళంలో స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తున్నారు. పవన్ కల్యాణ్ ఆలోచన విధానాలకు, పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై 2018లో ఉద్యోగానికి రాజీనామా చేసి జనసేనలో చేరారు. అప్పటి నుంచి పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాలుపంచుకొంటూ, పార్టీ అప్పగించిన బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ప్రస్తుతం పార్టీ ప్రధాన అధికార ప్రతినిధిగా ఉన్నారు. కానీ శివశంకర్ కు ఇంత వరకూ పార్టీ పదవి తప్ప ఎలాంటి పదవి దక్కలేదు.మరో కీలక నేత బొలిశెట్టి సత్యనారాయణ. ఈయన విశాఖపట్నానికి చెందిన నేత. ఆయన ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంనుండి 16వ లోక్‌సభకు పోటీ చేయలేకపోయారు. ఆయన 2014 భారత సార్వత్రిక ఎన్నికల్లో భారత జాతీయ కాంగ్రెస్ అభ్యర్థిగా ఓడిపోయారు. ఆయన వృత్తి రీత్యా వ్యాపారవేత్త. తర్వాత జనసేనలో చేరి కీలకంగా మారారు. పవన్ కల్యాణ్ సిద్ధాంతాలు నచ్చి ఆయనపార్టీలో చేరి ఉత్తరాంధ్రలో పార్టీ బలోపేతం చేసేందుకు తన వంతు కృషి చేశారు. పార్టీ కష్ట సమయంలో ఉన్నప్పుడు జనసేన గొంతుగా మారారు. పవన్ కల్యాణ్ తీసుకునే ప్రతి నిర్ణయాన్ని ఆయన సమర్థించుకుంటూ వస్తున్నారు. కానీ గత పది నెలల నుంచి ఆయన పెద్దగా యాక్టివ్ లేకపోవడం గమనార్హం. ఎందుకంటే.. పదవి వస్తుందని ఆశపెట్టుకున్న బొలిశెట్టి సత్యనారాయణ గత ఎన్నికల్లో టిక్కెట్ దక్కకపోవడంతో పాటు నామినేటెడో పదవి కూడా రాకపోవడంతో ఒకింత అసంతృప్తితో ఉన్నట్లు తెలిసింది. అయినా ఆయన తాను జనసేనలోనే కొనసాగుతానని, పవన్ కల్యాణ్ వెంటే నడుస్తునానని చెబుతున్నారు.

# ఎన్నాళ్లీ ఎదురు చూపులు

**నెల్లూరు, ఏప్రిల్ 2, పెన్ పవర్:** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలలు దాటి పోతుంది. త్వరలో ఏడాది పాలన పూర్తి కావస్తుంది. అయినా ఇప్పటి వరకూ నామినేటెడ్ పోస్టుల భర్తీ కొంత వరకే జరిగింది. రెండు విడతలుగా నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసినా కూటమిలోని జనసేన, బీజేపీతో పాటు తమ పార్టీ నేతలకు పంచాల్సి రావడంతో అందరికీ అవకాశం ఇవ్వలేకపోయారు. ఇప్పుడు మూడో దఫా జాబితాను విడుదల చేస్తామని సిద్ధంగా ఉండాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఉగాది నాటికి మూడో విడత నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తారని అందరూ భావించారు. కానీ ఉగాది వెళ్లి పోయినా నామినేషన్ పోస్టుల ఊసే లేకపోవడంతో తెలుగు తమ్ముళ్లలో నిరాశ కనపడుతుంది.వచ్చే మహానాడుకు నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయాలన్న ఉద్దేశ్యంతో చంద్రబాబు ఉన్నారు. మహానాడుకు ఇంకా రెండు నెలలకు పైగానే సమయం ఉంది. గత ఏడాది సెప్టంబరులో తొలి జాబితాను చంద్రబాబు విడుదల చేశారు. మొత్తం ఇరవై కార్పొరేషన్లను నాడు భర్తీ చేశారు. దాదాపు తొంభయి తొమ్మిది మందికి పదవులు లభించాయి. రెండో విడత నామినేటెడ్ పోస్టులను గత ఏడాది నవంబరులో భర్తీ చేశారు. 59 మందికి నామినేటెడ్ పదవులు ఇచ్చారు. గత ఎన్నికల్లో సీట్లను త్యాగం చేసిన వారితో పాటు పార్టీ కోసం శ్రమించిన వారికి పదవులను ఇస్తామని చంద్రబాబు పదే పదే చెబుతున్నారు. ఇందుకోసం ఎమ్మెల్యేల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటానని, వారి నుంచి పూర్తి స్థాయిలో పేర్లు అందలేదని కూడా చంద్రబాబు చెప్పారు.తాజాగా మూడో విడతగా ఏఎంసీ ఛైర్మన్ లతో పాటు మార్కెట్ కమిటీలతో పాటు దేవాదాయాలకు చెందిన కమిటీలను కూడా భర్తీ చేస్తామని చంద్రబాబు చెప్పారు. దీనిపై తమ్ముళ్లు ఆశలు పెట్టుకున్నారు. ఏడాది చూస్తుండగానే గడచిపోయిందని, ఇప్పటి వరకూ తమకు గుర్తింపు లభించలేదని వారు అంటున్నారు. కొన్ని రోజులుగా చంద్రబాబు నియోజకవర్గాల నుంచి నివేదికలను తెప్పించుకుని ఆయన కసరత్తు చేస్తున్నారు. మూడో విడత కూడా పూర్తిగా భర్తీ చేసే అవకాశం కనిపించడం లేదు. కొన్ని ఖాళీలుగా ఉంచి అసంతృప్త నేతలకు ఇవ్వాలని చంద్రబాబు భావిస్తున్నారు. నామినేటెడ్ పోస్టులకు అరవై వేల పైచిలుకు దరఖాస్తులు రావడంతో వాటిని వడపోత పట్టేందుకు చంద్రబాబు శ్రమిస్తున్నారు.చిన్నదైనా, పెద్దదైనా నామినేటెడ్ పోస్టులకు ఎంపిక చేస్తే దాని బాధ్యతలను చేపట్టాలని చంద్రబాబు ముందుగానే నేతలకు సంకేతాలు పంపారు. టిక్కెట్లు కోల్పోయిన వారితో పాటు పార్టీకి కష్టకాలంలో పనిచేసిన వారికి మాత్రమే నామినేటెడ్ పోస్టులను గుర్తించి భర్తీ చేయాలన్న నిర్ణయంతో పార్టీ అధినేత చంద్రబాబు ఉన్నారు. అయితే ఇందులో కూడా బీజేపీ, జనసేనలకు కొన్ని కేటాయింపులు జరపాల్సి రావడంతో పాటు సామాజికవర్గాల వారీగా నియామకాలు చేపట్ట వలసి ఉండటంతో కసరత్తు సుదీర్ఘంగా సాగుతుంది.

# అమరావతి, విశాఖలపై ఫోకస్



**విజయవాడ, ఏప్రిల్ 2, పెన్ పవర్:** కూటమి సర్కార్ అమరావతితో పాటు విశాఖ అభివృద్ధిపై కూడా ఫోకస్ పెట్టిందా.. విశాఖను ఆర్థిక రాజధానిగా మలిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తుందా.. అమరావతి, విశాఖను కూటమి సర్కార్ రెండు కళ్లుగా భావిస్తుందా. ఈ రెండు నగరాల అభివృద్ధిని బ్యాలెన్సింగ్ చేసేందుకు కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందా.. అమరావతి, వైజాగ్ డెవలెప్‌మెంట్ కోసం ప్రభుత్వం ఏం చేయబోతోంది. ఏపీకి అద్భుతమైన రాజధానిని నిర్మించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల మంత్రం జపించినా కూటమికే జై కట్టారు ప్రజలు. వైసీపీ గెలిస్తే.. విశాఖ రాజధాని అవుతుందని తెలిసినా.. ఆ ప్రాంత ప్రజలు కూటమికే పట్టం కట్టారు. ఐతే విశాఖ ప్రజలు ఎక్కడ నిరుత్సాహ పడిపోకుండా కూటమి సర్కార్ పక్కా ప్రణాళికతో అడుగులు వేస్తుందట.కూటమి సర్కార్ పవర్‌లోకి వచ్చిన డే వన్ నుంచి అమరావతి నిర్మాణపనుల విషయంలో యాక్షన్ ప్లాన్‌ని రెడీ చేసుకొని ముందుకు వెళ్తోంది. అదే సమయంలో రాయలసీమ ఉత్తరాంధ్రాకు కూడా సమన్యాయం చేసేలా ప్రణాళికలను రూపొందించిందట కూటమి సర్కార్. అమరావతితో పాటు విశాఖకు ఎనలేని ప్రాధాన్యత ఇస్తోంది. విశాఖను ఐటీ హబ్‌గానూ పారిశ్రామిక కేంద్రంగానూ తీర్చిదిద్దడానికి ఉన్న అన్ని అవకాశాల్ని వాడుకుంటోంది. అలా విశాఖపట్నం వాసుల కలలను నెరవేర్చే పనిలో సక్సెస్ అవుతోందని లోకల్ టాక్.విశాఖ పర్యటనకు వచ్చిన మంత్రి నారా లోకేశ్.. ఈ ప్రాంతాన్ని ఐటీ హబ్‌గా మార్చుతామని ప్రకటించారు. విశాఖలో రానున్న ఐదేళ్లలో ఏకంగా 5 లక్షల ఐటీ ఉద్యోగాలు వచ్చేలా చూస్తున్నామని అన్నారు. అంతర్జాతీయ నగరంగా, ఆర్థిక రాజధానిగా విశాఖను తీర్చిదిద్దుతామన్నారు. విశాఖ ఏపీకే గొప్ప నగరంగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారువిశాఖ గురించి గొప్పగా చెప్పడమే కాకుండా విశాఖకు కూటమి ప్రభుత్వం ఏమి చేసింది ఏమి చేయబోతోంది క్లారిటీ ఇచ్చేశారు లోకేశ్. ఇలా విశాఖ రాజసం కానీ రాజధాని హోదా కానీ ఎక్కడా తగ్గకుండా ప్రభుత్వం ముందుకు వెళ్లేలా కనిపిస్తోందని లోకల్ పీపుల్స్ చర్చించుకుంటున్నారట.మంత్రి లోకేశ్ మొత్తం విశాఖ అభివృద్ధిపై ఫోకస్ పెడితే.. సీఎం చంద్రబాబు అమరావతి గురించి ఎక్కువగా చెబుతుంటారు. ఏ సభకు వెళ్లినా. ఏ కార్యక్రమానికి వెళ్లినా? అమరావతి అద్భుతంగా తీర్చుదిద్దుతామని చంద్రబాబు ప్రస్తావిస్తారు.ఇలా రెండు నగరాలను డెవలప్‌చేసేలా కూటమి సర్కార్ దూసుకెళ్తోందని అన్నివర్గాలు చర్చించుకుంటున్నాయి. ఈ విషయంలో విశాఖ జనాలు కూడా ఫుల్ ఖుషీ అవుతున్నారట. ఏది ఏమైనా అమరావతి, విశాఖ రెండింటినీ కరెక్ట్‌గా బాలెన్స్ చేసుకుంటూ వెళ్తున్నారని బలమైన టాక్ జనాల్లోకి వెళ్లిపోయిందట.

# స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై రోజుకో ట్విస్ట్

**విశాఖపట్టణం, ఏప్రిల్ 2, పెన్ పవర్:** వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణపై రోజుకో ట్విస్ట్ వెలువడుతూనే ఉంది. ఇటీవలే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ పై తమ స్టాండ్ ఏమీ మారలేదు అంటూ కేంద్రం స్పష్టం చేసిన విషయం తెలిసిందే. దీనిపై అక్కడి కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. అయితే లేటెస్ట్ గా విశాఖ ఉక్కు పరిశ్రమను బలోపేతం చేసే అంశంపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కేంద్ర బృందం భేటీ అయింది. వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతానికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర కార్యాచరణ రూపొందిస్తున్నాయని ఏపీ ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు భారత ప్రభుత్వ ఉక్కు మంత్రిత్వ శాఖ ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ముఖ్యమంత్రి నివాసంలో చర్చలు జరిపింది. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతానికి ప్యాకేజీని మంజూరు చేసిన తర్వాత తదనంతర పరిణామాలపైనా, తీసుకోవాల్సిన చర్యలపైనా ప్రధానంగా చర్చ జరిగింది. సమావేశంలో పాల్గొన్న కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ... రాష్ట్ర ప్రత్యేక రక్షణ దళం(ఎస్పీఎఫ్)తో ప్లాంట్‌కు భద్రత కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చినందుకు ఆయన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

మరోవైపు స్టీల్ ప్లాంట్ పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించడం, ప్రస్తుతం పనిచేస్తున్న 2 బ్లాస్ట్ ఫర్నేసులతో పాటు, 3వ ఫర్నేస్‌ను కూడా తిరిగి ప్రారంభించడం వంటి అంశాలను ప్రతినిధి బృందంతో ముఖ్యమంత్రి చర్చించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ తో తమ రాష్ట్రానికి భావోద్వేగ అనుబంధం ఉందని, దీనిని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. స్టీల్ ప్లాంట్ బలోపేతం చేసేందుకు తమ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని, ఆర్థిక సాయం ప్రకటించినందుకు ప్రధాని నరేంద్రమోదీకి, కేంద్రానికి ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు.వైజాగ్ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ సమన్వయంతో కలిసి పనిచేయాలని, ఉక్కు కర్మాగారానికి తిరిగి పూర్వ వైభవం తీసుకురావాలని చెప్పారు. ఇందుకు అవసరమైన సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తూనే ఉంటుందని హామీ ఇచ్చారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ నిర్వహణ వ్యయం తగ్గించుకోవడంతో సమర్థత, సామర్థ్యం పెంచుకోకపోతే ఆశించిన ఫలితాలు రావని అధికారులతో ముఖ్యమంత్రి అన్నారని ఆయన కార్యాలయం తెలిపింది. ఈ సమావేశంలో ఉక్కు మంత్రిత్వ శాఖ కార్యదర్శి సందీప్ పౌండ్రిక్, జాయింట్ సెక్రటరీ అభిజిత్ నరేంద్ర, ఎన్ఎండీ సీఎండీ అమితవ ముఖర్జీ, ఆర్ఐఎన్ఎల్ ఇన్చార్జ్ సీఎండీ అజిత్ కుమార్ సక్సేనా, మెకాన్ సీఎండీ ఎస్కే వర్మ, ఎంఎస్‌టీసీ లిమిటెడ్ సీఎండీ మనోబేంద్ర ఘోషల్ పాల్గొన్నారు.

**కావలసింది కాప్టివ్ మైన్ : కార్మిక సంఘాలు**

వైజాగ్ స్టీల్ ప్లాంట్ను బలోపేతం చేయడం పై ప్రభుత్వాలు ముందుకు రావడం సంతోషమే అయినా వైజాగ్ స్టీల్ ప్లాంట్ బతకాలంటే దానికంటూ ప్రత్యేకమైన గనుల కేటాయింపు జరగాల్సిందేనని వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఉద్యోగ కార్మిక సంఘాలు అంటున్నాయి. ప్యాకేజీలతో తాత్కాలికంగా అప్పులు తీరినా శాశ్వతం గా స్టీల్ ప్లాంట్ లాభాల్లోకి రావాలంటే ముడి ఖనిజ కేటాయింపు మాత్రమే మార్గమని వారు చెబుతున్నారు. ప్రభుత్వాలు కూడా అదే మాట చెబుతున్నాయి. ప్రభుత్వ కార్యాచరణ కూడా ఆ దిశగానే ఉండాలని ఆంధ్ర ప్రజల కోరిక.

# ఏటీం కార్డుల తరహాలో రేషన్ కార్డులు

**విజయవాడ, ఏప్రిల్ 2,పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లో కొత్త రేషన్ కార్డులు జారీ చేసేందుకు టీడీపీ-జనసేన-బీజేపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. మే నెల నుంచి కొత్త రేషన్ కార్డులు ఇస్తామని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఏటీఎం కార్డు సైజులో ఉండే కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను మంజూరు చేస్తామని వెల్లడించారు. ఈ కొత్త స్మార్ట్ రేషన్‌కార్డులో క్యూఆర్ కోడ్, ఇతర సెక్యూరిటీ ఫీచర్లు ఉంటాయని నాదెండ్ల మనోహర్ తేల్చి చెప్పారు. కొత్త రేషన్ కార్డుల జారీ సహా వివిధ అంశాలపై ఏపీ సచివాలయంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మీడియాకు వివరించారు. ఈ స్మార్ట్ కార్డులో కుటుంబ సభ్యులకు సంబంధించిన అన్ని వివరాలు ఉంటాయని.. అది రేషన్ కార్డుగా కాకుండా ఫ్యామిలీ కార్డుగా ఉంటుందని తెలిపారు.ఇక రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పులకు సంబంధించి కూడా మంత్రి నాదెండ్ల వివరించారు. రేషన్ కార్డుల్లో కుటుంబ సభ్యులను జోడించడం.. ఉన్నవారి పేర్లను తొలగించడం.. స్ప్లిట్ కార్డులు అప్లై చేసుకునేందుకు ఆప్షన్లు ఇస్తామని మంత్రి తెలిపారు. ఈ-కేవైసీ పూర్తైతే ఎంతమందికి రేషన్ కార్డులు జారీ చేయాలో స్పష్టత వస్తుందని మనోహర్ చెప్పారు. ఈ నెలాఖరులోగా ఈ-కేవైసీ పూర్తి చేస్తామని.. ఆ తర్వాత కొత్త రేషన్ కార్డులపై దృష్టి సారిస్తామని వెల్లడించారు. మరోవైపు.. మంగళవారం నుంచే దీపం-2 రెండో విడత గ్యాస్ సిలిండర్ బుకింగ్ ప్రారంభమైనట్లు మంత్రి వివరించారు.రాష్ట్రంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసే ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రైతులు తమకు నచ్చిన మిల్లుకు తీసుకువెళ్లి తమ ధాన్యాన్ని విక్రయించుకోవచ్చని వెల్లడించారు. అదే సమయంలో వాట్సాప్ ద్వారా కూడా రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకునే అవకాశాన్ని కూటమి ప్రభుత్వం కల్పించినట్లు పేర్కొన్నారు. వాట్సాప్ ద్వారా 16 వేల మంది రైతులు ఇప్పటివరకు ధాన్యాన్ని విక్రయించారని తెలిపారు. రైతులకు గన్నీ బ్యాగుల కొరత లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వివరించారు. ఎన్నడూ లేని విధంగా ఈ ఖరీఫ్‌లో ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. రైతుకు భరోసా కల్పించేలా ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల అకౌంట్లలో నగదు జమ చేసినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం కన్నా 20 శాతం అధికంగా తాము ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు.రాష్ట్రంలో బియ్యం అక్రమ రవాణాలో 65 వేల మెట్రిక్ టన్నులను స్వాధీనం చేసుకున్నామని వివరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా బియ్యం అక్రమ రవాణా చేస్తున్న వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. మిల్లర్ అసోసియేషన్‌తో కూడా సమావేశాలు పెట్టినట్లు చెప్పారు. కాకినాడలో 3 చెక్ పోస్టులు ఏర్పాటు చేసి.. ఎప్పటికప్పుడు చెకింగ్ జరుగుతోందని వెల్లడించారు. స్కూళ్లు, హాస్టళ్లలో సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.

# అలా అనకుండా ఉండాల్సింది: పంత్‌ను ఆడేసుకుంటున్న నెటిజన్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 లో లక్నో సూపర్ జయింట్స్ కెప్టెన్ రిషబ్ పంత్ ఘోరంగా విఫలమవుతున్నాడు. ఆడిన మూడు మ్యాచ్ ల్లో ఒక్క మ్యాచ్ లోనూ ప్రభావం చూపలేకపోయాడు. తనపై ఎంతో నమ్మకముంచి మెగా ఆక్షన్ లక్నో రూ.27 కోట్ల రూపాయలకు పంత్ ను దక్కించుకుంది. అయితే పంత్ మాత్రం బ్యాటింగ్ తో కెప్టెన్ గాను విఫలమవుతున్నాడు. ఇప్పటివరకు మూడు మ్యాచ్ ల్లో కేవలం 17 పరుగులు మాత్రమే చేశాడు. తొలి మ్యాచ్ లో డకౌట్ కాగా.. ఆ తర్వాత వరుసగా 17, 2 పరుగులు చేశాడు. మంగళవారం (ఏప్రిల్ 1) పంజాబ్ సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో పంత్ కేవలం రెండు పరుగులు మాత్రమే చేసి ఔట్ కావడంతో అతనిపై ట్రోల్స్ వస్తున్నాయి.

**అసలేం జరిగిందంటే..?**


ఆక్షన్ జరిగే సమయంలో నాకు ఒకే ఒక టెన్షన్ ఉందని.. పంజాబ్ కింగ్స్ తనను కొంటుందని భయపడ్డానని పంత్ చెప్పుకొచ్చాడు. అయితే పంత్ ఈ మాటలను సరదాగా అన్నట్టు అర్థమవుతుంది. నిజానికి మెగా ఆక్షన్ ముందు అందరికంటే ఎక్కువగా పంజాబ్ కింగ్స్ వద్దే ఎక్కువ డబ్బు ఉంది. పంత్ కోసం పంజాబ్ భారీ మొత్తం వెచ్చించడానికి సిద్ధమైంది. అయితే పట్టు వదలకుండా లక్నో ఫ్రాంచైజీ పంత్ ను రూ. 27 కోట్ల రూపాయలకు దక్కించుకుంది. ఐపీఎల్ చరిత్రలోనే ఒక ప్లేయర్ కు ఇది అత్యధిక శాలరీ కావడం విశేషం.

పంత్ సరదాగా అన్న మాటలను నెటిజన్స్ సీరియస్ గా తీసుకున్నారు. అతని ఓవర్ కాన్ఫిడెంట్ ఎక్కువ అని కామెంట్ చేస్తున్నారు. ఇక కొంతమంది పంజాబ్ జట్టును తక్కువగా అంచనా వేసి ఆ జట్టు చేతిలోనే ఘోరంగా ఓడిపోయారు అని చెప్పుకొచ్చాడు. తొలి రెండు మ్యాచ్ ల్లో విఫలమైన పంత్ మీద పెద్దగా విమర్శలు రాలేదు. కానీ పంజాబ్ మీద అతని పేలవ ప్రదర్శన అతన్ని ట్రోలింగ్ కు గురి చేశాయి. ప్రస్తుతం పంత్ సారథ్యంలోని లక్నో సూపర్ జయింట్స్ జట్టు ఆడిన మూడు మ్యాచ్ ల్లో ఒకటి గెలిచి రెండు ఓడిపోయింది.

ఈ మ్యాచ్ విషయానికి వస్తే.. బ్యాటింగ్‌లో దుమ్మురేపిన పంజాబ్ కింగ్స్.. ఐపీఎల్-18లో రెండో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. ఛేజింగ్‌లో ప్రభ్‌సిమ్రన్ సింగ్ (34 బాల్స్‌లో 9 ఫోర్లు, 3 సిక్స్‌లతో 69), కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ (30 బాల్స్‌లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 52 నాటౌట్), నేహల్ వాధెర (25 బాల్స్‌లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లతో 43 నాటౌట్) దంచికొట్టడంతో మంగళవారం (April 1) జరిగిన మ్యాచ్‌లో 8 వికెట్ల తేడాతో లక్నో సూపర్ జెయింట్స్‌పై ఘన విజయం సాధించింది. టాస్ ఓడిన లక్నో 20 ఓవర్లలో 171/7 స్కోరు చేసింది. లక్ష్య ఛేదనలో పంజాబ్ కింగ్స్ 16.2 ఓవర్లలో 177 పరుగులు చేసి గెలిచింది.

# టెస్ట్ కాదు అంతకుమించి: జిడ్డు బ్యాటింగ్‌తో విసిగించిన పాక్ స్టార్ ప్లేయర్స్




**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ ప్రేమికులు అందరూ ప్రస్తుతం ఐపీఎల్ తో బిజీగా ఉంటే.. మరోవైపు పాకిస్థాన్ మాత్రం టెస్ట్ బ్యాటింగ్ తో విసుగు తెప్పించింది. బుధవారం (ఏప్రిల్ 2) న్యూజిలాండ్ తో జరిగిన మ్యాచ్ రెండో వన్డేలో పాక్ టాపార్డర్, మిడిల్ ఆర్డర్ బ్యాటింగ్ చేయడానికి ఇబ్బందిపడ్డారు. 293 పరుగుల లక్ష్యం ఎదురుగా కనిపిస్తున్నా జిడ్డు బ్యాటింగ్ ఆడారు. హామిల్టన్ వేదికగా సెడాన్ పార్క్ లో జరిగిన ఈ మ్యాచ్ లో పాకిస్థాన్ 84 పరుగుల భారీ తేడాతో ఓడిపోయింది. ఈ మ్యాచ్ లో ఛేజింగ్ చేస్తున్నప్పుడు పాక్ స్టార్ బ్యాటర్లు ఘోరంగా విఫలమయ్యారు. భారీ లక్ష్య ఛేదనలో తొలి 10 ఓవర్లలో కేవలం 28 పరుగులు చేసి 3 వికెట్లు కోల్పోయారు. 15 ఓవర్లు ముగిసేసరికి 49 పరుగులకు సగం జట్టు పెవిలియన్ చేరింది. పవర్ ప్లే లో కివీస్ బౌలర్ల దెబ్బకు పాకిస్థాన్ బ్యాటర్ల దగ్గర సమాధానం లేకుండా పోయింది. ముఖ్యంగా పాక్ కెప్టెన్ మహమ్మద్ రిజ్వాన్ టెస్ట్ బ్యాటింగ్ ను గుర్తు చేశాడు. 27 బంతుల్లో కేవలం 5 పరుగులు మాత్రమే చేసి ఔటయ్యాడు. ఇక ఓపెనర్ అబ్దుల్ షఫీక్ 11 బంతుల్లో ఒక పరుగు మాత్రమే చేయగా.. మరో ఓపెనర్ ఇమాముల్ హక్ 12 బంతుల్లో 3 పరుగులు చేసి పెవిలియన్ కు చేరాడు. తొలి మ్యాచ్ లో హాఫ్ సెంచరీ చేసి టచ్ లోకి వచ్చిన బాబర్ అజామ్ ఒక పరుగుకే ఔటయ్యి తీవ్రంగా నిరాశపరిచాడు. సల్మాన్ అఘా 15 బంతుల్లో 9 పరుగులు.. తయ్యబ్ తాహీర్ 29 బంతుల్లో 13 పరుగులే చేయగలిగారు. లోయర్ ఆర్డర్ లో ఫహీమ్ అష్రాఫ్, నజీమ్ షా పోరాడి హాఫ్ సెంచరీలు చేయడంతో పాకిస్థాన్ ఘోర ఓటమి నుంచి బయటపడింది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 292 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో పాకిస్థాన్ 208పరుగులకు ఆలౌట్ అయింది. ఈ విజయంతో న్యూజి లాండ్ మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 3 మ్యాచ్ ల వన్డే సిరీస్ ను 2-0 తేడాతో గెలుచుకుంది.

# రాజస్థాన్ రాయల్స్‌కు తీపి కబురు... సంజూ శాంసన్‌కు లైన్ క్లియర్

- ఐపీఎల్ కు ముందు సంజూ కుడి చేతి చూపుడు వేలికి గాయం
- గత 3 మ్యాచ్‌లలో కేవలం బ్యాటింగ్ మాత్రమే చేసిన వైనం
- తాజాగా ఫిట్‌నెస్ టెస్టుల్ని క్లియర్ చేయడంతో ఎన్‌సీఏ నుంచి గ్రీన్ సిగ్నల్
- వికెట్ కీపింగ్, కెప్టెన్సీ బాధ్యతల్ని చేపట్టేందుకు సంజూకు లైన్ క్లియర్




**హైదరాబాద్ పెన్ పవర్:** సంజూ శాంసన్ తిరిగి రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్) కెప్టెన్‌గా మైదానంలోకి అడుగుపెట్టనున్నాడు. వికెట్ కీపింగ్, కెప్టెన్సీ బాధ్యతల్ని స్వీకరించేందుకు ఆయనకు బీసీసీఐ ఆమోదం తెలిపింది. ఈ ఏడాది ఐపీఎల్ కు ముందు కుడి చేతి చూపుడు వేలికి గాయం కావడంతో గత మూడు మ్యాచ్‌లలో సంజూ కేవలం బ్యాటింగ్‌కు మాత్రమే వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఫిట్‌నెస్ టెస్టుల్ని క్లియర్ చేయడంతో బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ) గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో వికెట్ కీపింగ్, కెప్టెన్సీ బాధ్యతల్ని చేపట్టేందుకు సంజూకు లైన్ క్లియర్ అయింది. కాగా, సంజూ శాంసన్ స్థానంలో గత మూడు మ్యాచ్‌లకు యువ ఆటగాడు రియాన్ పరాగ్ సారథ్య బాధ్యతలు చేపట్టిన విషయం తెలిసిందే. ఇందులో రాజస్థాన్ ఒకటి గెలవగా, మరో రెండింటిలో పరాజయం పాలైంది.

# డ్రాగన్ బ్యూటీ క్రేజ్ తగ్గట్టుగానే..!

**మీనాక్షి చౌదరి పింక్ చీర మరియు అధునాతన ఆభరణాలలో స్టన్స్**



ఎన్ని సినిమాలు చేశామన్నది కాదు ఎప్పుడు పాపులర్ అయ్యామన్నది ముఖ్యం అన్నట్టుగా ఇండస్ట్రీకి వచ్చి ఎన్నాళ్లయ్యింది అన్నది కాదు. ఎప్పుడు క్రేజ్ తెచ్చుకున్నాం అన్నది హీరోయిన్స్ కి లెక్క ఉంటుంది. అలా చేస్తున్న సినిమాలతో సినిమా సినిమాకు తమ రేంజ్ పెంచుకునే వారిలో చాలామంది భామలు ఉండగా వారిలో కొత్తగా డ్రాగన్ బ్యూటీ కయదు లోహర్ చేరింది. ప్రదీప్ రంగనాథన్ తో డ్రాగన్ సినిమాలో అమ్మడు నటించగా ఆ సినిమాతో సూపర్ పాపులారిటీ తెచ్చుకుంది.ఐతే ఈ సినిమాలో ఆమె పర్ఫార్మెన్స్ కి అదిరిపోయే మార్కులు పడ్డాయి. డ్రాగన్ ముందు వరకు కయదు రేంజ్ వేరు. ఆ సినిమా రిలీజ్ అయ్యాక కయదు లెవెల్ మారిపోయింది. డ్రాగన్ హిట్ తో యూత్ లో కయదుకి సూపర్ ఫాలోయింగ్ ఏర్పడింది. ఐతే డ్రాగన్ బ్యూటీ తన పాపులారిటీకి తగినట్టుగానే ప్లానింగ్ చేస్తుంది. ఇప్పటికే తెలుగు, తమిళ్ లో వరుస ఆఫర్లు అందుకుంటుంది కయదు. అనుదీప్ కెవి, విశ్వక్ సేన్ కాంబినేషన్ లో వస్తున్న

**అనన్య నాగల్లా తన అద్భుతమైన హెూలీ లుక్‌ను పంచు కుంది**





సినిమాలో అమ్మడు లక్కీ ఛాన్స్ అందుకుంది. జాతిరత్నాలు సినిమా డైరెక్టర్, మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరో కాబట్టి ఈ సినిమా తప్పనిసరిగా కయదుకి మంచి హిట్ ఇస్తుందని నమ్ముతున్నారు. ఇదిలాఉంటే అమ్మడు సోషల్ మీడియా లో కూడా సందడి చేస్తుంది.ఆడియన్స్ లో తనకు వచ్చిన ఈ ఐడెంటిటీని మరింత పెంచుకునేలా చేస్తుంది కయదు లోహార్. అమ్మడు ఇలా ఫోటో షేర్ చేస్తే చాలు అలా వైరల్ అయిపోతున్నాయి. ముఖ్యంగా తెలుగు ఆడియన్స్ అయితే కయదు అంటే చాలా క్రేజీగా ఉన్నారు. ఆల్రెడీ కయదు టాలెంట్ చూసే శ్రీవిష్ణు అల్లూరి సినిమాకు ఆమెకు తీసుకున్నాడు. కానీ ఆ సినిమా వర్క్ అవుట్ కాకపోవడంతో ఆమెను ఎవరు పట్టించుకోలేదు. డ్రాగన్ సినిమా సక్సెస్ తర్వాత శ్రీవిష్ణు అల్లూరి సినిమా వీడియోస్ ట్రెండ్ అయ్యాయంటే కయదుకి తెలుగులో ఉన్న ఫాలోయింగ్ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. ఐతే పాపులారిటీ అందరికీ వస్తుంది కానీ దాన్ని సక్సెస్ ఫుల్ కెరీర్ గా మలచుకోవడంలోనే కథానాయికల క్లవర్ నెస్ ఆధారపడి ఉంటుంది. అందుకే కయదు కూడా మంచి ప్లానింగ్ తోనే సినిమాలు చేస్తున్నట్టు తెలుస్తుంది. మరి తెలుగులో అమ్మడికి వచ్చిన ఈ క్రేజ్ తో స్టార్ హీరోయిన్ రేంజ్ కి వెళ్లేలా తన సినిమాల సెలక్షన్ ఉంటుందా లేదా అన్నది చూడాలి.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com